శ్రీరస్తు.

శ్రీమద్భాగీరథీతీర నివాసనిపుణుఁడును సకలాయుర్వేద

సంప్రదాయసారసర్వస్వాభిజ్ఞుండునగు

రఘునాథప్రసాదకవివర్యునిచే రచియింపఁబడిన

అనుపానతరంగిణి.

ఆంధ్రతాత్పర్యము.

పువ్వాడ - రామచంద్రరావుచే

ఆంధ్రతాత్పర్యము వ్రాయఁబడియె.

పిడుగు - వెంకటకృష్ణారావుపంతులగారి

హిందూరత్నాకర ముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడియె.

పువ్వాడ - బాలకృష్ణరావుగారిచే

ప్రచురింపఁబడియె.

చెన్నపట్టణము.

1923.

వెల, రూ 1.

శ్రీరస్తు.

అనుపానతరంగిణియొక్క

విషయసూచిక.

ద్వితీయాశ్వాసము.

విషయసూచిక సంపూర్ణము.

అనుపానతరంగిణి.

ఆంధ్రతాత్పర్యసహితము.

ప్రథమాశ్వాసము.

మంగళాచరణము.

శ్లో॥ నమోగజాస్యేశ్వర, దేవదేవత్వత్తోస్య జన్మాదయ ఏవతు
భ్యమ్ । భవన్తితస్యా అతిఈశరక్ష ధన్వంతరిర్యః కృపయా
భవస్త్వమ్॥ 1

తా॥ ఏనుగువంటి ముఖముగల ఓవిఘ్నేశ్వరుడా ? జగంబున కుత్పత్తిస్థితిలయం బులునీచేగలుగుచున్నవి. కృపాతిశయంబుచే నీవుధన్వంతరిస్వరూపుండుగ నవతరించి లోకంబునకుహితమును చేసితివి. అట్టిమహిమాతిశయంబుగల నీకునమస్కారముచేసెద.

శ్లో॥ అథకవిప్రియా॥ ప్రాణేశధాతవస్సప్తతథాసప్తోపధాతవః ।
శోధనంమారణంతేషామనుపానంగుణాగుణామ్॥ 2
తథాన్యేషాంరసానాంవాప్యోషధీనాంచమానద ।
ప్రీతయేమమకంజాక్షవద వైద్యశిరోమణే ॥ 3

తా॥ తామరపువ్వువంటి ముఖముకలవాడుగ వైద్యశ్రేష్ఠుడుగనుండు ఓ ప్రాణనాయకా సప్తధాతువులు, సప్తవుపధాతువులు వీనియొక్కశుద్ధి, మారణము, అనుపానము, గుణము, దోషము, యితరరసములు, ఓషధులు, వీనిగుణదోషానుపాన ములు, వీటినినాకుజెప్పుము. అనియాగ్రంథకర్తను ప్రియురాలడిగెను.

శ్లో॥ అయినితమ్బినికంజవిలోచనేఘనకుచేవనితామదమోచనే ।
శ్రుణువదామిహితాంహిన్నృణామహాంగదవతామనుపానతర
ఙ్గిణీమ్॥ 4

తా॥ తామరపుష్పమువంటికన్నులు గొప్పస్తనములు శ్రేష్ఠమైన పిఱుదులుఁగలిగి స్త్రీలయొక్క సౌందర్యగర్వమును బోగొట్టునట్టి స్త్రీరత్నమా? రోగపీడితులగుమానవులకు హితకరంబుగనుండు "అనుపానతరంగిణి" అనుగ్రంథమునువచించెద.

సప్తధాతువులు.

శ్లో॥ స్వర్ణంతారంప్రియేతామ్రంనాగంవంగంమనోహరే।
స్వర్ణాంగిజసదంలోహంసప్తైతేధాతవఃస్మృతాః॥ 5

తా॥ స్వర్ణమువంటి శరీరకాంతిగల ఓప్రియురాలా? స్వర్ణము వెండి తామ్రము నాగము వంగము జసదము లోహము అనిధాతువులు 7 విధంబులు.

ఇత్తడికంచు వీటియుత్పత్తిక్రమము.

శ్లో॥ జసదాదిత్యజంవిద్ధిపిత్తలంప్రియవల్లభే।
రవిరఙ్గభవంకాంస్యంకశ్యపాన్వయరఞ్జే॥ 6

తా॥ శ్రేష్ఠమగుకాశ్యపవంశంబున జననమునొందిన ఓప్రియురాలా? జసదము తామ్రము యివిరెండునుజేరుటవలన యిత్తడికలుగును. సీసము తామ్రము వీటిచేరికచే కంచుజనించును.

సప్తధాతువులశుద్ధి.

శ్లో॥ అథశుద్ధింప్రవక్ష్యామిధాతుదోషాపనుత్తయే।
తైలేతక్రేచగోమూత్రేకాఞ్జికేకేకుళుత్థజే॥ 7
సూక్ష్మపత్రాణిసంతాప్యనాగవఙ్గేసుగాలితే।
జసదంగాలితంచైవసప్తవారంవినిక్షిపేత్॥ 8
శుద్ధిమాయాన్తిసంశుద్ధకులోద్భూతవరాఙ్గనే।
నాగవఙ్గేలువార్కస్యదుగ్ధేవారత్రయంక్షిపేత్॥ 9
ద్రవీభూతేవిశుద్ధేతేఅమీషాంమారణంశ్రుణు।
మృతాహేమాదికాస్సర్వేధాతవోగదఘాతకాః 10

తా॥ స్వర్ణాదిసప్తధాతువుల దోషంబులబోగొట్టునట్టి శుద్ధిక్రమంబులను వచించెద.—స్వర్ణము రజతము తామ్రము లోహము యిత్తడి కాంస్యము వీటిని సన్నపు రేకులుగాజేసి అగ్నిలోకాచి వాటిని నువ్వులనూనె, మజ్జిగ ఆవుపంచితము గంజి

ఉలవకట్టు వీనిలో ప్రతిదానియందును 7 పర్యాయములుముంచిరయేని శుద్ధియగును. నాగము సీసము జసదము వీటిని అగ్నిలోకరిగించి పైనుచెప్పిననూనె మొదలగువానిలో పోయవలెయును. ఇటుల 7 పర్యాయములు చేసిన శుద్ధంబగును. లేక నాగము వంగము వీటిని నిప్పులోకరిగించి జిల్లేడుపాలలో పోయవలయును ఇటుల 3 పర్యాయములు చేసిన శుద్ధియగును. స్వర్ణాదిధాతువుల మారణక్రమమునువచించెద.—స్వర్ణాధాతువులయొక్క భస్మము అన్నిరోగములను బోగొట్టును.

స్వర్ణపరీక్షా.

శ్లో॥ వహ్నౌతప్తంహియచ్ఛ్వేతరక్తత్వంభజతేచతత్ ।
శుద్ధంశ్వేతత్వమపియత్ భజతేఽశుద్ధమీరితమ్॥ 11

తా॥ బంగారును నిప్పులోకాచిన పదిశీతలముగను యెఱుపువర్ణముతో గూడినదిగను నుండిన అది శ్రేష్ఠమైనదియు తెలుపువర్ణముతోగూడినదిగనుండిన అదినికృష్టమైనదనియు తెలుసుకొనవలయును.

స్వర్ణమారణము.

శ్లో॥ శుద్ధసూతసమంఖల్వేస్వర్ణంగోళంవిధాయచ ।
ద్వయోస్తుల్యంబలింశుద్ధందత్వాధకోర్ధ్వమేవచ॥ 12
శరావసంపుటేదత్వాపుటంత్రింశద్వనోపలైః ।
చతుర్దశపుటైరేవంనిరుత్థంభస్మజాయతే॥ 13

తా॥ బంగారును రాపాడిచేసి ఖల్వములోనునిచి దానికిసమముగ శుద్ధిచేసిన పాదరసమునుచేర్చినూరి వుంటచేసి ఈరెంటికిసమముగ శుద్ధిచేసినగంధకమును వుంటయొక్క పైక్రిందిభాగములయందుపూసి శరావమునందునిచి పైననొకశరావమునుమూసి చీలమన్నుచేసి 30 ఏరుపిడకలతో పుటంబిడవలయు. ఇటుల 14 మారులుచేసిన నిర్దోషముగా స్వర్ణముభస్మంబగును.

మరియొకవిధమైన స్వర్ణమారణము.

శ్లో॥ గాలితేహాటకేనాగంషోడశాంశంవినిఃక్షిపేత్ ।
శీతేతస్మిన్సుసంమర్ద్యనింబనీరేణగోళకమ్॥ 14
తత్సమంగంధకంశుద్ధంప్రక్షిప్యేదద్యాదుపర్యధః ।
శరావసంపుటేదత్వాపుటంత్రింశద్వనోపలైః॥ 15

ఏవంసప్తపుటైర్భస్మనిరుత్థంస్వర్ణజంభవేత్ ।
నవయౌవనసౌందర్యశాలినిస్వర్ణభూషణే॥ 16

తా॥ నూతనయౌవనము సౌందర్యముకలిగి స్వర్ణభూషణాలంకృతయైన ఓప్రియురాలా? స్వర్ణమును మూసలోనుంచి అదికరుగుచుండునపుడు దానిలో 16 వ భాగము సీసమునుకలిపి బాగుగకరిగినతర్వాత దానికి తీసి చల్లార్చిపిదప ఖల్వమునందువైచి నిమ్మపండ్లరసముతో చక్కగనూరి పుంటజేసి దానికి సమముగ శుద్ధచేసినగంధకమునుగ్రహించి దానిలో ½ భాగమును [illegible]రాములోవైచి అందులో పైపుంటనుపెట్టి అపుంటపైని శేషించినగంధకమునువైచి పైనమూకశిలావమునుమూసి చీలమన్ను చేసి 30 ఏరుపిడకలతో పుటంబిడవలయు. ఇటుల 7 పుటంబులిడిన స్వర్ణమునిర్దోషముగభస్మంబగును.

ఇంకొకవిధమైన స్వర్ణమారణము.

శ్లో॥ సౌవీరమంజనంపిష్ట్వామార్కనస్వర్ణస్యైగ్నిహేత్ ।
జాతరూపస్యపత్రాణిశరావేసంపుటేపుటేత్॥ 17
గజాఖ్యేనపుటేనైకేనాంగనేగజగామిని ।
హేమభూతిర్భవేచ్ఛుద్ధారత్నభూషణభూషితే॥ 18

తా॥ రత్నభూషణములనుధరియించి మదించినఏనుగవంటి గమనముగల ఓప్రియురాలా? శుద్ధచేసినస్వర్ణమును సన్నపురేకులుగజేసి గుంటగలగరాకుగసముచే సౌవీరాంజనమునునూరి ఆరేకులపైపట్టించి శరావసంపుటమునందునిచి 1 గజపుటము వేసిన స్వర్ణము నిర్దోషముగభస్మమగును.

స్వర్ణభస్మ గుణము.

శ్లో॥ తపనీయంమృతంకాంతింకందర్పంతనుతేతథా ।
వాతంపిత్తంప్రమేహంచకాసంశ్వాసంక్షతంక్షయమ్॥ 19
గ్రహణీమతిసారంచజ్వరంకుష్ఠంవిషంహరేత్ ।
వయసఃస్థాపనంస్వర్యంబల్యంవృష్యంరుచిప్రదమ్॥ 20

తా॥ స్వర్ణభస్మము కాంతి కామోద్దీపనము వీటినికలుగజేసును. వాతము పిత్తము ప్రమేహము కాసము శ్వాసము క్షతము క్షయము గ్రహణి అతిసారము జ్వరము కుష్ఠు విషము ఈ రోగములను హరింపజేసును. యౌవనమునునిలుపును. స్వరము బలము శుక్రము వీటినివృద్ధిజేసును. రుచినిపుట్టించును.

అపక్వదోష స్వర్ణభస్మము.

శ్లో॥ స్వర్ణమపక్వంహరతేబలంచవీర్యంకరోతిరోగచయమ్ ।
సుఖస్యనాశంమరణంతిస్మాచ్ఛుద్ధంచసేవేత॥ 21

తా॥ అపక్వమైన స్వర్ణభస్మము బలవీర్యములనుబోగొట్టును రోగవృద్ధి అసౌఖ్యము మరణము వీటినిగలుగజేసును. కావునశుద్ధమైన స్వర్ణభస్మమును సేవించవలయును.

అపక్వస్వర్ణభస్మ దోషశాంతి.

శ్లో॥ అభయాపితయాభుక్త్వాత్రిదినంశృభిరంగనే ।
హేమదోషహారీఖ్యాతాసత్యంప్రాణకుమారికే॥ 22

తా॥ ప్రాణనాయకీ ? కరక్కాయలచూర్ణము ఖండశర్కర వీటినిసమభాగములుగచేర్చి 3 దినములు సేవించిన అపక్వస్వర్ణభస్మమును భుజించుటవలన జనించిన దోషములు నిస్సంశయముగహరించును.

స్వర్ణభస్మానుపానము.

శ్లో॥ వాజీకరం భృంగరసేనచూర్ణందుగ్ధేంశక్తింప్రదదాతినిత్యమ్ ।
పునర్నవాయుజ్ఞయనామయఘ్నంజరాహరంచాజ్యయుతం
నరాణామ్॥ 23
బుద్ధిదంతువచాయుక్తందాహఘ్నంకటుకాయుతమ్ ।
కాంతిదంకుంకుమేనేదంకాంతిజిహ్నవనీరజే॥ 24
సద్యోదుగ్ధయుతంహంతియక్ష్మాణమతిదారుణమ్ ।
లవంగశుంఠీమరిచైరున్మాదంచత్రిదోషకమ్॥ 25
మధ్వామలకసంయుక్తంగ్రహణీంప్రబలాంహరేత్ ।
మధునావరఖంహైమంవిషదోషనివారణమ్॥ 26
శంఖపుష్పీరసైరాయుఃప్రదంచందనచర్చితే ।
విదారీకందసంయుక్తంపుత్రదంపుత్రవత్సలే॥ 27

తా॥ స్వర్ణభస్మమును గుంటగలగరాకురసముతో సేవించిన వాజీకరణము, (అనగా స్త్రీసంభోగమునందువిశేషశక్తి) పాలతో సేవించిన బలముకలుగును. గలిజేరాకురసముతో సేవించిన నేత్రరోగము. నెయ్యితో సేవించిన ముదిమితనము హరించును. వసతో సేవించిన బుద్ధికివృద్ధికలుగును. కటుకరోహిణితో సేవించిన తాపములుపోగొట్టును

కుంకుమపుష్పముతో సేవించిన శరీరకాంతికలుగును. అపుడు పితికినపాలతో సేవించిన మిగులదారుణమైన క్షయరోగముహరించును. లవంగము శుంఠి మిరియాలు వీనితో సేవించిన ఉన్మాదరోగము త్రిదోషప్రకోపము పీడినిపోగొట్టును. తేనె ఉసిరిక వీనితో సేవించిన దారుణమైనగ్రహణీరోగముహరించును. తేనెతో సేవించిన విషోపద్రవములు నివర్తించును. శంఖపుష్పి (అనగా పద్మపుతీగె) రసముతో సేవించిన ఆయుర్వృద్ధికలుగును. నేలగుమ్మడుగడ్డతో సేవించిన పుత్రోత్పత్తికలుగును

రజతభేదములు.

శ్లో॥ శృణుప్రియా ప్రవక్ష్యామి త్రిప్రమదోత్తమేవదభిషగ్వరరూపగుణాకర ।
త్రివిధమాహురయేరజతంప్రియే ఖనిజవేధజవంగజమార్యకాః॥

తా॥ ఓప్రియురాలా ? ఖనిజము, వేధజము, వంగజము అని రజతము 3 విధంబులుగనుండును.

రజతపరీక్షా.

శ్లో॥ ఉత్తమంవంగజంవేధజంస్త్రియాన్మృదుత్వం హిశౌక్ల్యంభ
జేదంగనే । శుభ్రవర్ణం మృదుత్వేనహీనంయతోగ్రాహ్యమి
త్యాహురార్యాఃఖనిస్తంతతః॥ 29

తా॥ పైచెప్పిన 3 విధములగు రజతములలో వంగజము వేధజము అను 2 ను మృదువుగ తెల్లనివర్ణముగనుండుటవలన నవియుత్తమంబులు. కాబట్టి వీనిని భస్మాదుల యందుపయోగింపవలయును. ఖనిజము అనునవి తెల్లగనుండినను మృదుత్వములేకుండుట వలన శ్రేష్ఠమైనదికాదు. కనుక దానిని ఔషధములయందుపయోగించకూడదు. అని పెద్దలువచింపుచున్నారు.

రజతమారణ క్రమము.

శ్లో॥ తారపత్రాణిసూక్ష్మాణికృత్వాసంశోధ్యపూర్వవత్ ।
తత్సమాసూతగంధాచకాంజికేనవిలేపయేత్॥ 30
స్థాల్యాంపచేద్దినంరుధ్వాభస్మస్యాత్తీక్ష్ణవహ్నినా ।
బాలకైణాక్షిబింబోష్ఠిస్వర్ణకుంభకుచేప్రియే॥ 31

తా॥ స్వర్ణకలశములవంటి మనోహరకుచములు జింకవంటినేత్రములు దొండపండువంటిపెదవులుకల ఓప్రియురాలా ! రజతమును పూర్వోక్తప్రకారము శుద్ధిచేసి

సన్నపురేకులుగజేయించి దానికి సమముగశుద్ధిచేసిన పాదరసము గంధకము వీటిని కాంజికములో చక్కగానూరి ఆరేకులపైపూసియెండించి కుండలోనుంచి పైనమూసి 1 దినము తీక్ష్ణాగ్నిచేపాకముజేసిన శుద్ధభస్మంబగును.

వేరువిధమైన రజతమారణము.

శ్లో॥ తారపత్రిచతుర్థాంశంశుద్ధతాళంవిమర్దయేత్ ।
జంబీరస్యద్రవైస్తేనతత్పత్రాణివిలేపయేత్ ॥ 32
సంపుటేపాచయేద్బుద్ధ్వాత్రిభిర్వపుటైర్భవేత్ ।
త్రింశద్వనోపలైర్యాతిఃశిలరూపగుణాన్వితే ॥ 33

తా॥ మంచిస్వభావము సౌందర్యముగల ఓప్రియురాలా! శుద్ధిచేసినరజతముసు సన్నపురేకులుగజేసి దానికి 4 వ భాగము శుద్ధచేసిన హరిదళము నిమ్మపండ్లరసముతో చక్కగనూరి పైరేకులకుపూసియెండించి శరావసంపుటమునందునిచి చీలమన్నుచేసి 30 యేరుపిడకలతో పుటంబిడవలయు. ఇటుల 3 పర్యాయములు పుటము వేసిన శుద్ధముగ రజతము భస్మంబగును.

మరియొకవిధమైన రజతమారణము.

శ్లో॥ రజతేనసమంసూతంపేషయిత్వాప్రమేయయేత్ ।
తత్సమంతాళకంగంధంనిమ్బుసారైర్విమర్దయేత్ ॥ 34
సంపుటేరోధయిత్వాతుపాచ్యంత్రింశద్వనోపలైః ।
ఏవంరామపుటైస్తారంనిరుత్థంభసితంభవేత్ ॥ 35

తా॥ శుద్ధచేసినరజతమును రాపొడిచేసి దానికిసమముగ శుద్ధిచేసినపాదరసమును చేర్చి ఈ 2 కి సమము శుద్ధచేసిన హరిదళము గంధకము వీనినిచేర్చి నిమ్మపండ్లరసముతో చక్కగనూరి పుంటజేసి శరావసంపుటమునందునిచి చీలమన్నుచేసి 30 యేరుపిడకలతో పుటంబిడవలయు. ఇటుల 3 పర్యాయములుచేసిన రజతము శుద్ధభస్మంబగును.

ఇంకొకవిధమైన రజతమారణము.

శ్లో॥ శుక్రప్రియాపీతకపత్రకల్కే చతుర్గుణేతారకమేవరుద్ధ్వా।
శరావకేసంపుటకేపుటేచ్చత్రిభిఃపుటైర్దేవవరాహసంజ్ఞైః॥ 36

తా॥ శుద్ధచేసిన వెండిని సన్నని రేకులుగజేసి దానికి 4 గింతలు దానిమ్మపండు పిన్నముల్లంగియాకు వీటికల్కములో ఆరేకులనువేసి నానబెచ్చి వానినిశరావసంపు

టముపందునిచి చీలమన్ను చేసి వరాహపుటంబిడవలయును. ఇటుల 3 పర్యాయములు పుటంబిడిన రజతము శుద్ధభస్మంబగును.

రజతభస్మ సామాన్యగుణము.

శ్లో॥ తారంకరోత్యామయసింధుపారంపిత్తాపహంవాతకఫౌని
హంతి । గుల్మంప్రమేహంశ్వసనంచకాసంప్లీహాక్షయక్షీణయ
కృద్విహార్తిమ్॥ 37
వలీపలితనాశనంత్సుధాకాంతిపుష్టిదం ।
పాండుశోఫహందదాతిచాయుష్యంనృణామిదం ॥ 38

తా॥ రజతభస్మము తెలుచుగ అన్నిరోగములను పోగొట్టును. మఱియుపిత్తము వాతము కఫము గుల్మము ప్రమేహము శ్వాసము కాసము ప్లీహము క్షయము క్షీణత్వము యకృత్తు విషము వళులు (అనగా దేహమునందలిముడతలు) పలితము (అనగా వెంట్రుకలు నరయుట) శోఫ వీటినిపోగొట్టును. శరీరకాంతి పుష్టి ఆయుస్సు వీటిని వృద్ధిజేయును. అగ్నిదీపనమును కలుగజేయును.

అపక్వరజతభస్మ దోషము.

శ్లో॥ దేహేహితాపంప్రకరోత్యపక్వంతారంవిబంధంకిలశుక్రనాశమ్।
అపాటవంచైవబలప్రహానింమహాగదాన్పాలయతీతిసత్యమ్ ॥

తా॥ అపక్వమైన స్వర్ణభస్మమును సేవించిన శరీరమునందు తాపము మలబంధము శుక్రనాశము ఆలసట బలహాని గొప్పవ్యాధులు ఇనికలుగును.

రజతభస్మ దోషశాంతి.

శ్లో॥ శర్కరాంమధుసంయుక్తాంసేవయేద్యోదినత్రయమ్ ।
అపక్వరౌప్యదోషేణవిముక్తస్సుఖమశ్నుతే ॥ 40

తా॥ శర్కర తేనె వీటిని కలిపి 3 దినములు సేవించిన అపక్వరజతభస్మభక్షణముచే జనించు రోగములన్నియు నివర్తించును.

రజతభస్మానుపానము.

శ్లో॥ దాహేశర్కరయాయుక్తంవాతేపిత్తేనరాయుతమ్ ।
త్రిసుగంధయుతంమేహేగుల్మేతారసమన్వితమ్ ॥ 41

శ్లో॥ కాసేకఫేటరూమన్వరసేత్రికకాటున్వితే ।
భార్గీవిశ్వయుతంశ్వాసేక్షయజిత్వశిలాజతు 42
క్షీణేమాంసరసేదేయందుగ్ధేవాలలవోత్తమే ।
యకృత్ప్లీహహారంకాంతెవరాపిప్పలినంయుతమ్॥ 43
పునర్నవాయుతంశోఫేపాండౌమండూరసంయుతమ్ ।
వలీపలితహంకాంతిక్షుత్కరంఘృతసంయుతమ్॥ 44

తా॥ రజతభస్మమును తాపమునందు పంచదారతోడను వాతము పిత్తము వీనియందు త్రిఫలచూర్ణముతోడను ప్రమేహమునందు త్రిసుగంధచూర్ణముతోడను గుల్మమునందు సర్జక్షారముతోడను కాసము కఫము వీనియందు త్రికటుకచూర్ణసహిత అర్ద్రకరసముతోడను శ్వాసమునందు గంటుభారంగి శొంఠి వీనితోడను క్షయమునందు శిలాజతుసహితముగను క్షీణతయందు మాంసరసముతోడ లేక ఆవుపాలతోడను యకృత్తు ప్లీహము వీనియందు త్రిఫలములు పిప్పళ్లు వీనిచూర్ణముతోడను శోఫయందు గలిజేరురసముతోడను పాండురోగమునందు మండూరముతోడను యిప్పించిన పైరోగములుహరించును. ఓలలనోత్తమా ? పైరజతభస్మమును నేతితోనిప్పించిన వళులుపలితము (అనగాతలనెఱయుట) ఇవిహరించును. ఆకలి కాంతి ఇవికలుగును.

తామ్రభేదము.

శ్లో॥ ద్వివిధంతామ్రంవైదైర్యగదితంమ్లేచ్ఛంతథైవనైపాళమ్ ।
తూళనతోయచాభ్యమంతన్మ్లేచ్ఛంరక్తమేవనైపాళమ్॥ 45

తా॥ మ్లేచ్ఛము నేపాళజము అనితామ్రము ద్వివిధంబుగనుండును. వానిలో మ్లేచ్ఛముకడిగినను నల్లగయుండును. నేపాళజమునుకడిగినను ఎఱ్ఱబడుగుటవలన రక్తవర్ణముగనుండును. అనివైద్యశ్రేష్ఠులచే చెప్పబడినది.

శ్రేష్ఠతామ్రము.

శ్లో॥ త్యాజ్యంబాలేమ్లేచ్ఛంగ్రాహ్యంనైపాళకంహిశుద్ధతరమ్ ।
శ్రుణుతద్దోషాన్‌శుద్ధిశోధనమపిసుప్రయత్నేన॥ 46

తా॥ పైనుదహరించిన రెండువిధములయిన తామ్రములలో మ్లేచ్ఛమునునది వర్జింపదగినది. నైపాళజమునునది మిగులశ్రేష్ఠంబగుటవలనదానినిగ్రహింపవలయును. ఓప్రియురాలా ? తామ్రమునందలి దోషంబులను వానిశుద్ధిక్రమంబులను వచించెదవినుము.

తామ్రదోషము.

శ్లో॥ వాంతిర్భ్రాంతిర్విరేకశ్చక్లమస్తాపస్తథైవచ ।
వీర్యహానిశ్చకండూశ్చశూలందోషాష్టకంరవౌ॥ 47

తా॥ వమనము భ్రాంతి విరేచనము బడలిక తాపము వీర్యనాశము దురద శూల అనునీ 8 దోషములు తామ్రమునకు కలిగియుండును.

తామ్రశుద్ధి.

శ్లో॥ వక్ష్యమాణేషుద్రవ్యేషుతప్తంవినిఃక్షిపేత్ ।
సప్తకృత్వఃసుశుద్ధస్యాద్రవిరేవంనసంశయః ॥ 48
తైలంతక్రంచగోమూత్రంవాంతింహన్యాద్విచక్షణే ।
కాంజికంచకుళుత్థాంభోభ్రాంతిహన్యాత్సుదారుణామ్॥ 49
వజ్రీదుగ్ధంచగోదుగ్ధంక్లమంహంతివిశేషతః ।
చించాంభోనిమ్బనీరంచతాపంపాపంయథాహరిః ॥ 50
శిగ్రిణోంభస్తథాకన్యారసశ్శూలంనివారయేత్ ।
కండూంచగోఘృతందుగ్ధంహన్తివృద్ధాయథాబలమ్॥ 51
హన్యాద్దైన్యవీర్యనాశంచద్రాక్షాక్షౌద్రంనితమ్బిని ।
రేచతాంసారణంనీరంహన్తిమస్తుతథైవహి॥ 52

తా॥ నువ్వులనూనె మజ్జిగ గోమూత్రము యివివాంతిని పుల్లనికడుగు ఉలవ కట్టుయివి దారుణమైనభ్రాంతిని జెముడుపాలు ఆవుపాలు యివిబడలికను చింతపండు పులుసు నిమ్మపులుసు యివితాపమును దిరిసెనపుపట్ట కలుబంద వీటిరసము శూలలను ఆవునెయ్యి ఆవుపాలు యివిదురదను ద్రాక్షపండురసము తేనె యివివీర్యహాని దోషమును పెరుగుమీదమీగడ అడవికందరసము యివి విరేచనమును పోగొట్టును. కాబట్టి సన్నముగనుండుతామ్రరేకులను నిప్పులోచక్కగకాచి పైజెప్పినసువ్వులనూనె మజ్జిగ గోమూత్రము పుల్లనికడుగు యీ మొదలగువానిలో ప్రతిదానియందును ప్రత్యేకముగ 7 పర్యాయములుముంచిన తామ్రమునిస్సంశయముగ శుద్ధియగును.

తామ్రమారణము.

శ్లో॥ రవిపత్రాణితదర్ధంసూతంఖల్వేవిమర్దయేద్గాఢమ్ ।
నిమ్బుజనీరైస్తావద్యావచ్ఛుభ్రాణితానిస్యుః ॥ 53

తద్విగుణంశుచిగన్ధంధాన్యామ్లేనవిమర్ద్య సంలింపేత్ ।
పత్రాణిహిదృఢభాండేక్షిప్త్వాసంపూరయేత్సికతయాభూత్వా ॥
రుద్ధ్వాశరావపుటకేపశ్చాద్భాండేవినిఃక్షిపేల్లలనే ।
మందాగ్నినాద్ధియామైర్మ్రియతేశుల్బంనితమ్బవిస్తారే ॥ 56
పశ్చాత్తదర్ధగన్ధంతద్భస్మనావిమర్దయేత్ఖల్వే ।
సూరణతోయైర్దేయంపుటంగజాఖ్యంతతశ్చవై పాచ్యమ్ ॥
చతుర్థాంశేనగన్ధేనపంచగవ్యైః పృథక్ పృథక్ ।
పంచకృత్వఃపుటేత్తామ్రంమధునాసితయాపునః ॥ 57
సేవితంచేద్యదావాంతింవిధత్తేభావయేత్పుటేత్ ।
గోక్షీరేణతతశ్శుద్ధంశిఖిగ్రీవనిభంభవేత్ ॥ 58

తా॥ శుద్ధిజేసినతామరరేకులను ఖల్వములోనునిచి దానికి $\frac{1}{2}$ భాగము శుద్ధిజేసిన పాదరసమును పైఖల్వములోవైచి పైతామ్రరేకులు తెల్లనగువరకు నిమ్మపండ్లరసముతో మర్దింపవలయును. పిదప ఆరేకులకు రెండింతలు శుద్ధిజేసినగంధకమును ధాన్యామ్లముతో చక్కగనూరి ఆతామ్రరేకులకు పైనబూసి వాటినియెండబెట్టి శరావసంపుటమునందునిచి చీలమన్నుజేసి దానిని యిసుకబూడిదవేసి దృఢముగనుండు పెద్దకుండ మధ్యంబునందునిచిమందాగ్నిచే 4 ఝాములుపాకముజేసిన తామ్రభస్మమగును. పిదప ఆభస్మమునుదానికి $\frac{1}{2}$ భాగము శుద్ధిజేసినగంధకమును ఖల్వములోనునిచి అడవికందరసముతో చక్కగమర్దించి శరావసంపుటమునందునిచి గజపుటముచే పాకముచేయవలయును పిదప నాతామ్రభస్మము దానికి 4 వ భాగము శుద్ధిజేసినగంధకము వీటినినొకటిగాజేర్చి ఆవుపాలలోను ఆవుపెరుగులోను ఆవునెయ్యిలోను గోమూత్రము గోమయరసము వీనిలోను ప్రత్యేకప్రత్యేకముగా భావనజేసి వేఱువేఱుగా పుటమిడవలయును. పిదప శర్కరతోడను తేనెతోడను పైజెప్పినప్రకారము పుటము వేయవలయును. శుద్ధమైనతామ్రభస్మము నెమలికంఠవర్ణముతో సమానమైనవర్ణముకలదిగనుండును. అట్టితామ్రభస్మమును సేవించుటచే వాంతిఆయినయెడల దానిని ఆవుపాలతో శుద్ధిచేయవలయును.

మరియొకవిధమైన తామ్రమారణము.

శ్లో॥ తామ్రపత్రసమంసూతంగన్ధమమ్లేనమర్దయేత్ ।
తేనసంలిప్యపత్రాణిశరావపుటకేదహేత్ ॥ 59

గజాహ్వేస్మిన్పుటైరేవం పంచతాం జాయతే ధ్రువమ్ ।
చలత్కుండలశోభాఢ్యే పీనోత్తుంగపయోధరే ॥ 60

తా॥ చలింపుచుండు కుండలకాంతి ఉన్నతస్తనమండలముగల ఓప్రియురాలా శుద్ధిజేసిన తామ్రరేకులకు సమభాగము శుద్ధిజేసిన పాదరసము శుద్ధిచేసినగంధకము వీటిని ఖల్వములోనునిచి చింతపండురసముచేచక్కగామర్దించి దానిని పైతామ్రరేకులకు లేపనముజేసి ప్రమిదలోనుంచి దానిపైమరియొకప్రమిదనుమూసి చీలమన్నుచేసి 3 పర్యాయములు గజపుటములిడిన తామ్రమునిర్దోషముగభస్మమగును.

ఇంకొకవిధమయిన తామ్రమారణము.

శ్లో॥ తుర్యాంశేనశివేనైవ తామ్రపత్రాణిలేపయేత్ ।
ఆమ్లపిష్టబలిందద్యాదూర్ధ్వాధోద్విగుణంతతః ॥ 61
చాంగేరీకల్కగర్భేతద్యామంస్థాల్యాంవిపాచయేత్ ।
పంచత్వంజాయతేశుల్బంసర్వరోగహరంభవేత్ ॥ 62

తా॥ శుద్ధిజేసినతామ్రరేకులకు 4 వ భాగము శుద్ధజేసినపాదరసముబూసి మరల చింతపండుచే శుద్ధిజేసినగంధకమునునూరి పైరేకులకు దళముగపూసి యెండబెట్టి 1 కుండలో, పులిచింతకల్కమునుబోసి దానికినడుమ పైతామ్రరేకులనువైచి 1 ఝామపాకముజేసిన తామ్రముభస్మమగును. ఈభస్మముసమస్తరోగములనుపోగొట్టును.

తామ్రభస్మ సామాన్యగుణము.

శ్లో॥ కాసంశ్వాసంకఫంవాంతింప్లీహానముదరంక్రిమీన్ ।
కుష్ఠంశూలంజ్వరంతన్ద్రాంవమింశోథంచపాండుతామ్ ॥ 63
మేహామర్శోతిసారంచక్షయంగుల్మంశిరోవ్యథాం ।
హిక్కాంమేహంభ్రమంహన్తిరవిర్వహ్నింవిబోధయేత్ ॥ 64

తా॥ తామ్రభస్మము సేవించుటవలన కాసము శ్వాసము కఫము వాతరోగము ప్లీహము ఉదరరోగము క్రిమిరోగము కుష్ఠములు శూలలు జ్వరములు తంద్ర వాంతి వాపు పాండురోగము మూర్ఛ అర్శోరోగము అతిసారము క్షయము గుల్మము తలనొప్పి ఎక్కిళ్లు ప్రమేహము భ్రమము యివిహరించును. జాఠరాగ్నిదీపనముకలుగును.

అపక్వతామ్రభస్మ దోషములు.

శ్లో॥ తామ్రమపక్వంవమనంవిరేకతాపాదికంభ్రమంమూర్ఛామ్।
మేహంబలస్యనాశంకరోతిశుక్రస్యచాయుషశ్చాపి॥ 65

తా॥ అపక్వమైన తామ్రభస్మము వమనము విరేచనము తాపము భ్రమము మూర్ఛ ప్రమేహము జలనాశము వీర్యక్షయము ఆయుక్షయము వీటినికలుగజేయును.

అపక్వతామ్రభస్మ దోషశాంతి.

శ్లో॥ మునిప్రీహిసితాపానంవాధాన్యాకంసితాంచకైః ।
తామ్రదోషమశేషంవై పిబన్స్నాత్యద్దినత్రయాత్ ॥ 66

తా॥ ఖండశర్కర ఆడవిధాన్యపుబియ్యము లేక ధనియాలు వీటినిసమభాగముగ్రహించి ఉదకముతోనూరి 3 దినములు పానముజేసిన అపక్వతామ్రభస్మము సేవించుటచేజనించిన రోగములు నివర్తించును.

తామ్రభస్మానుపానము.

శ్లో॥ పిప్పలీమధుసంయుక్తంసర్వరోగేషుయోజయేత్ ।
స్వబుద్ధ్యాపిప్రయుంజీతరోగనాశనవస్తుభిః ॥ 67

తా॥ తామ్రభస్మమును పిప్పళ్లు తేనె వీటిఅనుపానముతోడ సర్వరోగములయందిప్పించవలయును. మఱియు బుద్ధిమంతుడగు వైద్యుడు ఆయారోగానుగుణముగ స్వబుద్ధిచేయోచించి రోగహరద్రవ్యానుపానములతో తామ్రభస్మమునిప్పించవలయును.

నాగశుద్ధి.

శ్లో॥ కుమారీస్వరసేవాపివరాక్వాథేసుగాలయేత్ ।
తప్తంతప్తంసప్తకృత్వోనాగశ్శుద్ధతరోభవేత్ ॥ 68

తా॥ నాగమునునిప్పులోకరిగించి కలబందరసమునందుగాని త్రిఫలాకషాయమునందుగాని ముంచవలయును. ఇటుల 7 పర్యాయములు కాచిముంచిన నాగము శుద్ధియగును.

మరియొకవిధమైన నాగశుద్ధి.

శ్లో॥ తాళకస్వరసేవార్ణచత్వారింశద్విగాలయేత్ ।
తప్తంతప్తంవిశుద్ధ్యేతనాగోనాగేన్ద్రగామినీ ॥ 69

తా॥ మదించినయేనుగువంటి మందగమనముగల ఓ ప్రియురాలా ? నాగమును నిప్పులోకరిగించి తాళకస్వరసములో ముంచవలయును. ఇటుల 40 పర్యాయములు జేసిన నాగముశుద్ధియగును.

నాగమారణము.

శ్లో॥ ఖర్పరేనిహితంనాగంరవిమూలేనఘట్టయేత్ ।
యామత్రితైర్భవేద్భస్మహారిగ్ర్వ్లామదూషణమ్ ॥ 70

తా॥ నాగమును మట్టికుండలోవైచి పొయిమీదబెట్టి గట్టిగనుండుజిల్లేడువేళ్లచే (3)ఝాములుమర్దించిన భస్మమగును.

మరియొకవిధమైన నాగమారణము.

శ్లో॥ మర్దితోవృషతోయేనసనాగఃకుంభపుటైస్త్రిభిః ।
సశిలోమ్రియతేసత్యంసర్వరోగహరోభవేత్ ॥ 71

తా॥ నాగమును దానికి సమభాగము శుద్ధిజేసినమణిశిల వీటినిఖల్వములోవైచి అడ్డసరపాకురసముతో చక్కగమర్దించి దానిని 3 కుంభపుటములువేసిన చక్కగ భస్మమగును. ఇది సర్వరోగములను బోకడచును.

ఇంకొకవిధమైన నాగమారణము.

శ్లో॥ భూలతాగస్తిపత్రాణిపిష్ట్వాపాత్రంవిలేపయేత్ ।
వాసాపామార్గజక్షారంతత్రనాగేద్రుతేక్షిపేత్ ॥ 72
గురూక్తితశ్చతుర్థాంశంవాసాదర్వ్యావిఘట్టయేత్ ।
యామైకేనభవేద్భస్మతతోవాసారసాన్వితమ్॥ 73
మర్దయేత్సంపుటేత్స్వాదైవనాగసిన్దూరకంశుభమ్।

తా॥ ఎఱ్ఱ అనుమత్స్యము అవిసిఆకు వీటినిచక్కగనూరి దానినికుండకులోపల బూసి ఎండించి పిదప దానినిపొయిమీదబెట్టి దానిలోనాగమునువేసి అదికరుగు నపుడు దానికి 4 వ భాగము అడ్డసరక్షారము ఉత్తరేణుక్షారము వీటినివేసి దృఢముగ నుండు అడ్డసరపుకఱ్ఱచే కలియబెట్టుచుండిన 1 ఝాములోపల భస్మమగును. మఱియు ఆనాగభస్మమును అడ్డసరపురసముచే మర్దించి గజపుటమువేసిననాగముసిందూరమగును.

ఇంకొకవిధమైన నాగమారణము.

శ్లో॥ శుద్ధంనాగంసమాదాయద్విగుణాంచమనశ్శిలాం॥ 74
పలాశదారుణాసమ్యక్ఘర్షయేత్ఖర్పరేశుభే ।
తీక్ష్ణాగ్నినామృతంనాగంతుర్యాంశంచమనశ్శిలామ్॥ 75

తాంబూలస్వరసైర్మర్ద్య శరావేపుటకేపుటేత్ ।
ద్వాత్రింశతిపుటైరేవంనాగభూతిర్భవేద్ధ్రువమ్॥ 76

తా॥ శుద్ధిజేసిననాగము దానికి 2 లు శుద్ధిజేసినమణిశిల వీటిని ఘట్టిగనుండు మట్టికుండలోవేసి పొయిమీదబెట్టి తీక్ష్ణాగ్నిచేపక్వముజేయుచు దృఢమైనతెడ్డుగఱ్ఱ చేమర్దించిన భస్మమగును. పిదప ఆభస్మములో 4 వ భాగము శుద్ధిజేసిన మణిశిలను జేర్చి తమలపాకురసముతో మర్దించి బిళ్లజేసి యెండించి ప్రమిదెలోనునిచి దానిపై మరియొక ప్రమిదెనుమూసి చీలమన్నుజేసి పుటము పెట్టవలయును. ఇటుల 32 పుటములువేసిన నాగముశుద్ధముగ భస్మమగును.

ఇంకొకవిధమైన నాగమారణము.

శ్లో॥ భాగైకమహిఫేనస్యనాగభాగచతుష్టయమ్ ।
ఘర్షణాన్నింబకాష్ఠేనమన్దవహ్నిప్రదానతః।
నాగభూతిర్భవేచ్ఛ్వేతావీర్యదార్ఢ్యకరీమతా॥ 77

తా॥ శుద్ధిజేసిననాగము దానికి 4 వ భాగము నల్లమందు వీటిని 1 మట్టికుండలోవేసి పొయిమీదబెట్టి నిమ్మకొయ్యచేకలియబెట్టుచు నిప్పునకొంచముగ మంటవేయుచుండిన నాగభస్మము తెల్లగనుండును. ఇది మిక్కుటముగవీర్యమును వృద్ధిజేయును.

నాగేశ్వరవిధి.

శ్లో॥ పలద్వయంమృతంనాగంహింగులంచపలద్వయమ్ ।
శిలాకర్షమితాగ్రాహ్యసర్వతుల్యంహిగన్ధకమ్॥ 78
నిమ్బునీరేణసమ్మర్ద్య తతోగజపుటేపుటేత్ ।
తదానాగేశ్వరోయంస్యాన్నగరాజసుతోపమే॥ 79

తా॥ హిమవంతుని పుత్రికారత్నమగు పార్వతితోసమానమగు రూపముగల ఓప్రియురాలా? నాగభస్మము 8 తులములు శుద్ధిజేసినయింగిలీకము 8 తులములు శుద్ధిజేసినమణిశిల 1 కర్షము వీటినిఒకటిగాజేర్చి వీటికన్నిటికిసమముగ శుద్ధిజేసినగంధకమును కలిపి నిమ్మపండ్లరసముచే చక్కగమర్దించి బిళ్లజేసియెండించి ప్రమిదెలోబెట్టి చీలమన్నుజేసి దానిని గజపుటమువేసినవది నాగేశ్వరముని చెప్పబడును.

నాగభస్మగుణము.

శ్లో॥ వాతరోగంక్షయంగుల్మంపాండుశూలభ్రమంకఫమ్ ।
వహ్నిమాంద్యంశుక్రదోషంకాసార్శోగ్రహణీక్రిమీన్॥ 80

అపమృత్యుంనిహంత్యాశుశతనాగసమంబలమ్ ।
దదాతిచాయుషోవృద్ధించేత్కృతంవిధినాప్రియే॥ 81

తా॥ ప్రియురాలా! శాస్త్రప్రకారము క్రమముగాచేయబడిన నాగభస్మము వాతరోగము క్షయము గుల్మము పాండువు శూల భ్రమము కఫము అగ్నిమాంద్యము శుక్రదోషము కాసము అర్శస్సు గ్రహణి క్రిమిరోగము అపమృత్యువు వీటిని నివర్తింపంజేసును. 100 యేనుగలతోసమమైనబలము ఆయువృద్ధివీటినికలుగజేయును.

అపక్వనాగభస్మదోషము.

శ్లో॥ రక్తదోషంకఫంపాణ్డుంకుష్ఠగుల్మారుచిక్షయాన్ ।
జ్వరాశ్మర్యాకరోత్యేవకృచ్ఛ్రశూలభగందరాన్॥ 82

తా॥ పక్వముగానినాగభస్మము రక్తదోషము కఫము పాండువు కుష్ఠము గుల్మము అరుచి క్షయము జ్వరము అశ్మరీరోగము మూత్రకృచ్ఛ్రము దారుణమైన శూలలు భగందరము యీ రోగములను కలుగజేయును.

నాగభస్మ దోషశాంతి.

శ్లో॥ హేమాంహరితకీంసేవేత్ సితాయుక్తాందినత్రయం ।
అపక్వనాగదోషేణవిముక్తస్సుఖమశ్నుతే॥ 83

తా॥ అపక్వనాగభస్మసేవనచే జనించినరోగములు పసకరకాయ వీటిచూర్ణమును శర్కరతోకలిపి 3 దినములుభుజించిన నివారణమగు.

అనుపానవిశేషమువలన నాగభస్మగుణము.

శ్లో॥ మృతంనాగంసితాసార్ధంమాయుంవాయుంశిరోవ్యథామ్।
నేత్రరోగంశుక్రదోషంప్రలాపందాహకంజయేత్॥ 84
ప్రదదాతిరుచింకామంవర్ధయేత్పథ్యసేవినః ।
స్వబుద్ధ్యాచాన్యరోగేషుప్రదద్యాద్రోగశాన్తికృత్॥ 85

తా॥ నాగభస్మమును ఖండశర్కరానుపానములో సేవించిన పిత్తము వాతము తలనొప్పి నేత్రరోగము శుక్రదోషము పలవరింత తాపము యివిహరించును. రుచి కలుగును. కామమువృద్ధియగును. ఇటులనే బుద్ధిమంతుడగువైద్యుడు యితరరోగములయందును తనబుద్ధిచే ఆయారోగములకు తగినటుల అనుపానములతో నిప్పించవలెను.

నాగేశ్వరామపానము.

శ్లో॥ నిశాంతేనాగరాజంయస్సేవయేల్లలసేవుమా ।
నాగవల్లీదళేనాహంయథానీరుక్ప్రికామవా ॥ 86
భవేన్నారీశతంభుక్త్వాతథావ్యంబుజలోచనే ।
తృప్తింనయాతికామస్యనిత్యవృద్ధిమవాప్నుయాత్॥ 87

తా॥ సూర్యోదయాత్పూర్వకాలమునందు మనుజుడు నాగేశ్వర భస్మమును తమలపాకుతో భక్షించిన నూరుస్త్రీల యనుభవించినను తృప్తిగలుగక విశేషముగ కామవృద్ధినిజెందును.

వంగపరీక్ష.

శ్లో॥ శుభ్రంసుకఠినంవగంగ్రాహ్యంవైద్యవైస్సదా ।
అన్యధాతువిమిశ్రంచేత్త్యాజ్యమేవమనర్థకమ్॥ 88

తా॥ వైద్యశ్రేష్ఠులు తెల్లగ కఠినముగనుండు వంగమును ఎల్లపుడు గ్రహింపవలయును. ఇతరధాతువులతో మిశ్రముగనుండు వంగమును గ్రహింపంజనదు.

వంగమారణము.

శ్లో॥ వంగతుల్యంవరాచూర్ణంనింబకాష్ఠేనఘర్షయేత్ ।
ఖర్పరేయాతంభస్మతాంసర్వకార్యేషుయోదయేత్॥ 89

తా॥ శుద్ధిజేసినవంగమును మట్టికుండలోవైచి దానికి సమముగ త్రిఫలచూర్ణము చేర్చి పొయిమీదనునిచి వేపకఱ్ఱచేతచక్కగనూరిన భస్మంబగును. దీనిని సర్వరోగములయందుపయోగింపవచ్చును.

మరియొకవిధమైన వంగమారణము.

శ్లో॥ వంగపాదాంశతో గ్రాహ్యమపామార్గభవంరజః ।
స్థూలాగ్రయాలోహదర్వ్యాఖర్పరేతంవిఘట్టయేత్ ॥ 90
శనైర్భస్మత్వమాయాతితావన్మర్ద్యంపునశ్శనైః ।
ఏకత్రచతతఃకృత్వాయావదంగారవర్ణతామ్ ॥ 91
భజేత్పశ్చాచ్ఛరావేణస్థూలనేనవిరోధయేత్ ।
తతస్తీవ్రాగ్నిసంపక్వంవంగంభూతిత్వమాప్నుయాత్ ॥ 92

తా॥ శుద్ధిచేసినవంగము దానికి నాల్గవభాగము ఉత్తరేణుక్షారము వీటిని మట్టిఖండలోవైచి పొయిమీదపెట్టి పెద్దయినుపగరిటతో యెఱ్ఱవర్ణముగువరకు మెల్లిగా మర్దించి దానినియొత్తి శరావసంపుటమువందునిచి చీలమన్ను చేసి తీక్ష్ణాగ్ని చేగజపుటం బిడిన తెల్లనిభస్మమగును.

వంగేశ్వరవిధి.

శ్లో॥ భాగచతుష్కంవంగంమృతంహిశంఖంరసంవిభాగైకమ్।
పృథక్ద్వికంహరితాళంకాంజికపిష్టంశరావసంపుటకే ॥ 93
పుటేద్గజాఖ్యేయంత్రేఘనకుచయుగ్మేనిశేశముఖిబాలే ।
వంగేశ్వరోయమబలేబలదోన్యాణాంహిరసికానామ్ ॥ 94

తా॥ కఠినమైన కుచములు చంద్రబింబమువంటి ముఖముగలఓబాలా! వంగభస్మము 4 తులములు శంఖభస్మము 1 తులము రసభస్మము 1 తులము హరితాళభస్మము 2 తులములు వీటినిఖల్వములోవైచి పుల్లనికలితో చక్కగనూరి బిళ్లచేసి యెండించి శరావసంపుటమునందునిచి గజపుటంబిడిన నది వంగేశ్వరమగును.

వంగభస్మసామాన్యగుణము.

శ్లో॥ శ్వాసనమేహసమీరణనాశనఃప్రదరశూలయకృత్కఫపాండుహృత్।
భ్రమవమిక్షయజిద్బలవీర్యకృత్సకలరోగహరశ్చవంగకః॥

తా॥ వంగభస్మము శ్వాసము ప్రమేహము వాతము ప్రదరము శూల యకృత్తు కఫము పాండువు భ్రమము వాంతి క్షయము మొదలగు సకలరోగములను హరించును. బలవీర్యములనుగలుగజేసును.

వంగేశ్వరగుణము.

శ్లో॥ భ్రమతిమిరకఫప్రమేహకాసాన్ శ్వసనపవనపిత్తరక్తదోషాన్।
గ్రహణిగదసశూలకుష్ఠపాండుజ్వరగదమపిహంతివంగరాజః ॥

తా॥ వంగేశ్వరరసము భ్రమము తిమిరరోగము కఫము ప్రమేహము కాసము శ్వాసము వాతము పిత్తము రక్తదోషము గ్రహణీరోగము శూల కుష్ఠువు పాండువు జ్వరమువీటిని పోగొట్టును.

అపక్వవంగదోషము.

శ్లో॥ యద్యపక్వంభవేద్వంగంగుల్మకుష్ఠప్రమేహకృత్ ।
వాతశోణితమందాగ్నిపాండుదౌర్బల్యరుక్ప్రదమ్॥ 97

తా॥ అపక్వవంగభస్మమును సేవించుటవలన గుల్మము కుష్ఠువు ప్రమేహము వాతము రక్తదోషము అగ్నిమాంద్యము పాండువు బలహానిరోగములు కలుగును.

అపక్వవంగదోషశాంతి.

శ్లో॥ మేషశృంగీంసితాయుక్తాంసేవతేయోదినత్రయమ్ ।
వంగదోషవిముక్తోసౌసుఖంజీవతిమానవః ॥ 98

తా॥ ఖండశర్కర వడ్డివేరుపట్ట వీటినిసమభాగములుగ గ్రహించి చూర్ణముజేసి 3 దినములుభక్షించిన వంగభస్మదోషమువలన జనించిన రోగములన్నియునివారించును.

వంగభస్మానుపానములు.

శ్లో॥ కర్పూరేణయుతంవంగంహరత్యాస్యవిగంధతామ్ ।
పౌష్టికేక్షీరసంయుక్తంజాతీఫలయుతంతువా ॥ 99
ప్రమేహేతులసీపత్రైఃఖాదేద్వంగంప్రసన్నధీః ।
గుల్మేటంకణసంయుక్తంపాండురోగేఘృతేనచ ॥ 100
ఊర్ధ్వశ్వాసేరక్తపిత్తేనిశయాభక్షయేత్సుధీః ।
పిత్తేశర్కరయాఖాదేన్మధునాబలవృద్ధయే ॥ 101
వీర్యస్తంభాయకస్తూర్యానాగవల్లీదళేనవా ।
మందాగ్నౌమగధాచూర్ణకస్తూరీసంయుతంభజేత్ ॥ 102
కంకోలస్యరజోయుక్తంమందాగ్నౌవాభజేన్నరః ।
ఖదిరక్వాథసంయుక్తంవత్మ్రరోగేప్రశస్యతే ॥ 103
ధాత్రీఫలయుతంవాపిపూగచూర్ణసమన్వితమ్ ।
సేవితంహరతేజీర్ణంరసోనేనాస్థిగంజ్వరమ్ ॥ 104
కుష్ఠేసింధుఫలైస్సారంసిగ్గుండీస్వరసేనవా ।
కాజ్జేపామార్గమూలేనప్లీహ్నిటంకణసంయుతమ్ ॥ 105
దివ్యసముద్రఫలాభ్యాంవంగంసమ్మర్ద్యనాగవల్లిజలైః ।
ప్రాంణప్రియేవిలింపతినాయదిలింగభవేద్ధీర్ఘతరమ్ ॥ 106
లవంగరోచనాయుక్తంతిలకంజనవశ్యకృత్ ।
లవంగైరండమూలాభ్యాంలేపశ్చార్ధావభేదకే॥ 107

అహిఫేనాదికాయుక్తం వా తేజాజిగంధాయుతంతు వా ।
జలోదరేపి వ్యజాతీ రసంయుతంగుణకృద్భవేత్ ॥ 108
పుత్రార్థైస్త్రీరాసభీక్షీరైః త్ర్యక్రాఢ్యం వాతగుల్మనుత్ ।
కర్కటీస్వరసైః షండః పురుషత్వమవాప్నుయాత్ ॥ 109
అపామార్గరసైర్వంగం శిరోరోగనివారణమ్ ।
శాలూకమాలతీపత్రీలవంగైర్ధాతుదోషనుత్ ॥ 110
జాతీఫలాశ్వగంధాభ్యాం కటిపీడానివారణమ్ ।
రసోనతైలయుఙ్నస్యమపస్మారనిషూదనమ్ ॥ 111
జాతీఫలలవంగాఢ్యం మధునాశనసంజయేత్ ।
సురసాస్వరసైర్వంగం బలదం హిన్నృణామిదమ్ ॥ 112

తా॥ వంగభస్మమును పచ్చకర్పూరానుపానముతో సేవించిన నోటిదుర్గంధము హరించును. మఱియు వాతంగభస్మమును ఆవుపాలతో గాని జాజికాయతో గాని సేవించినతృప్తికలుగును. ప్రమేహరోగమునందు తులసియాకుతోడను గుల్మమునందుటంకణక్షారము (అనగావెలిగారక్షారము) తోడను పాండురోగమునందు ఆవునెయ్యితోడను ఊర్ధ్వశ్వాసము రక్తపిత్తము వీనియందు పసుపుచూర్ణముతోడను పిత్తమునందు శర్కరతోడను వంగభస్మమును సేవించినప్రమేహాదిరోగములునివర్తించును. మఱియు వంగభస్మమును తేనెతోడ సేవించిన బలవృద్ధియు కస్తూరితో గాని తమలపాకుతో గాని సేవించిన వీర్యస్తంభనముకలుగును. పిప్పలిచూర్ణము కస్తూరి వీనితో గాని కంకోలచూర్ణముతో గాని సేవించిన అగ్నిమాంద్యము చంద్రికపాయముతో సేవించిన వర్త్మమునేత్రరోగము ఉసిరికవరుగు చూర్ణముతో గాని త్రికటుచూర్ణముతో గాని సేవించిన అజీర్ణము బిల్లుల్లిరసముతో సేవించిన అస్థిగతజ్వరము సింధుఫలముతో గాని వావిలిస్వరముతో గాని సేవించిన కుష్ఠరోగము ఉత్తరేణుపట్టచూర్ణముతో సేవించిన కుబ్జరోగము టంకణక్షారముతో సేవించినప్లీహరోగమునివర్తించును. మఱియువంగభస్మమును లవంగము పిండిఫలము వీనితో తమలపాకురసములోనూరి మేఢ్రమునకు లేపనము చేసిన మిగులవిడివిగ వగును. మఱియు వంగభస్మమును లవంగము గోరోచనము వీనితోనూరి తిలకము పెట్టుకొనిన జనవశ్యముకలుగును లవంగము ఆముదపువేరు వీనితోనూరి శరీరమునకు లేపనము చేసిన అర్ధావభేదకమును వాతరోగమునివర్తించును. మఱియు వంగభస్మమును అతిమాదముతో గాని పెన్నేరుగడ్డచూర్ణముతో గాని సేవించిన వాతరోగము మేకపాలతో సేవించిన జలోదరరోగము పరిహరించును. మఱియు వంగభస్మమును గాడిదపాలతో సేవించిన సంతానముకలుగును. ముజ్జిగతో సేవించిన వాతగుల్మరోగము హరించును. ములు

దోషరసముతో సేవించిన సర్పములకును శ్రమనత్వము కలుగును. మఱియు వంగభస్మమును త్రికటుకరసముతో సేవించిన శిరోరోగము నాశమగును. వాయువిడంగములచూర్ణముతో సేవించిన ధాతుదోషము నాశమగును. పెన్నేరుగడ్డ దీనిచూర్ణముతో సేవించిన నడుమునొప్పి వెల్లుల్లితైలముతో చేర్చి నస్యము చేయించిన అపస్మారరోగము నాశమగును. లవంగము దీనిచూర్ణము తేనెతో సేవించిన కాసరోగము యుపమారించును. వంగభస్మమును తులసిరసముతో సేవించిన మనుజులకు విశేషముగ బలము వృద్ధియగును.

జసద భస్మవిధి.

శ్లో॥ జసద * స్యతుపత్రాణికృత్వాసూక్ష్మతరాణిచ ।
తత్పాదాంశౌశిలాగంధావర్కదుగ్ధవిమర్దితే ॥ 113
లేపయెత్తేనపత్రాణిశరావాభ్యాంనిరోధయేత్ ।
గజాహ్వేసమ్పుటేదేవంద్వాదశైర్మ్రియతేపుటైః॥ 114

తా॥ జసదమును(అనగాసత్తును) వంగమునకు జెప్పియుండు శుద్ధిప్రకారము శుద్ధి జేసి సన్నరేకులుగాజేసి ఆరేకులకు 4 వభాగము శుద్ధిజేసినమణిశిల శుద్ధిజేసినగంధకము వీటినిజిల్లేడుపాలతో చక్కగనూరి పైరేకులకుబూసి ఎండబెండించి శరావసంపుటము నందునిచి చీలమన్నుజేసి గజపుటము వేయవలయును. ఇటుల 12 పుటంబులిడిన శుద్ధముగ భస్మమగును.

మఱియొకవిధ సత్తుమారణము.

శ్లో॥ జసదస్యచతుర్థాంశంపారదంగన్ధకంప్రియే ।
మర్దయేత్ ఖల్వకేసమ్యక్కన్యానిమ్బురసైః పృథక్ ॥
లేపయేత్తేనపత్రాణిగజాహ్వేపాచయేత్పుటే ।
ఏవమేకపుటేనైవభస్మసాజ్జసదంభవేత్ ॥ 115

తా॥ ఓ ప్రియురాలా ? శుద్ధిజేసినసత్తుసన్నపురేకులుజేసి దానికి 4 వభాగము శుద్ధిజేసిన పాదరసము గంధకము వీటిని గ్రహించి ఖల్వములోనుంచి కలుబందరసముచే చక్కగామర్దించి దానిని నిమ్మపండురసముచే మరల మర్దించి పైరేకులకుబూసి యెండబెట్టి శరావసంపుటమునందునిచి చీలమన్నుజేసి 1 గజపుటము వేసిన భస్మమగును.

శ్లో॥ మారయేద్వంగవద్వాపినాగవద్వావిచక్షణే ।
తేనభస్మత్వమాయాతిసర్వకార్యకరంభవేత్ ॥ 116

* జసదమనగా - సత్తు

తా॥ వంగమారణమునకు జెప్పియుండు ప్రకారముగాని నాగమారణమునకు జెప్పియుండు ప్రకారముగాని సత్తును పుటంబడిన భస్మమగును. ఈభస్మము సర్వక్రియలయందు నుపయోగింపవచ్చును.

సత్తుభస్మసామాన్యగుణము.

శ్లో॥ త్రిదోషప్రమేహాగ్నిమాన్ద్యాక్షిరోగానతీసార పిత్తజ్వరాజీర్ణ కాసాన్ । విబన్ధామవాతంహరేద్రీతిహేతుఃవమింశూలశీతజ్వరాసృస్రుతీశ్చ॥ 117

తా॥ సత్తుభస్మము త్రిదోషము ప్రమేహము అగ్నిమాంద్యము నేత్రరోగము అతిసారము పిత్తజ్వరము అజీర్ణము కాసము మలబంధము ఆమవాతము వాంతి శూల శీతజ్వరము రక్తాతిసారము వీటినిబోగొట్టును.

అపక్వసత్తుభస్మదోషము.

శ్లో॥ అపక్వంజనయంరోగాన్ప్రమేహాజీర్ణమారుతాన్ ।
వమింభ్రమంకరోత్యేనంశోధయేన్నాగవత్తతః ॥ 118

తా॥ అపక్వమైన సత్తుభస్మమును సేవించిన ప్రమేహము అజీర్ణము వాతరోగములు వాంతి భ్రమము ఇవికలుగును. కావునదానిని నాగమునకు చెప్పియుండు శుద్ధిప్రకారము శుద్ధిచేసి సేవింపవలయును.

అపక్వసత్తుభస్మదోషశాంతి.

శ్లో॥ బాలాభయాంసితాయుక్తాంసేవయేద్యోదినత్రయమ్ ।
జసదస్యవికారోస్యనాశమాయాతిసత్వరమ్ ॥ 119

తా॥ కరక్కాయపిందెలను చూర్ణముచేసి శర్కరతో 3 దినములు భక్షించిన అపక్వమైన సత్తుభస్మమును సేవించుటవలన జనించినరోగములు నివర్తించును.

సత్తుభస్మానుపానములు.

శ్లో॥ యసదంభిషజాం వసుదంలలనేప్రవదామ్యనుపానమహంసుఖదమ్ । త్రిసుగంధయుతం భసితంహ్యాశితంత్రిమలోద్భవమాశునిహంతిగదమ్ ॥ 120

అగ్నిమంథరసైశ్శాంతివహ్నిమాంద్యందురాసదమ్ ।
నేత్రరోగంగవాక్షేవవజీర్ణైవాంజనేకృతే ॥ 121

అథవాలాలయాప్రాతర్నేత్రరోగంహివృష్టయా ।
అహివల్లీనిళోత్పన్నపీటకేఃప్రమేహానుత్ ॥ 122
సతంములహిమైర్ద్వాంతిఖర్జూరైర్వాయుజజ్వరమ్ ।
యవానికాలవంగాభ్యాంయుతంశీతజ్వరంజ యేత్ ॥ 123
ఖర్జూరతంములహిమైఃరక్తాతీసారనాశకృత్ ।
శర్కరాజాజిసంయుక్తమతీసారంసమింజయేత్ ॥ 124
యవానికాలవంగజీరకైస్సశర్కరైశ్శివా యుధాఖ్యమామ
యంనిహంతివామలోచనేప్రియే । యవానికాకవోష్ణనీరసం
యుతం విబంధనుత్తథామవాతనుద్యవానికాలవంగసంయుతమ్॥
మహిషీనవనీతేనప్రమేహంజయతిధ్రువమ్ ।
వల్లంపథ్యేచగోధూమకర్పటీఘృతసంయుతా ॥ 126
యవానికాలవంగాభ్యామజీర్ణంకోష్ణనీరయుక్ ।
మధుపిప్పలిసంయుక్తంకాసంపయతిసత్వరమ్ ॥ 127

తా॥ ఓప్రియురాలా! సత్తుభస్మానుపానముల వచించెదవినుము. సత్తుభస్మము త్రిసుగంధం (అనగాలవంగపట్ట ఏలకులు జాపత్రి) చూర్ణముతో సేవించుటవలన వాతాది త్రిదోషవికారములు కూరనెల్లిరసముతో సేవించుటవలన దారుణమైన అగ్నిమాంద్యము ప్రాతదియగు ఆవునేతితో కలిపి అంజనమువేసుకొనుటవలన నేత్రరోగము తమలపాకురసముతో సేవించుటవలన ప్రమేహరోగము ఖర్జూరము బియ్యపుకడుగునీళ్లు వీనితో సేవించుటవలన పిత్తజ్వరము ఓమము లవంగమువీనితో సేవించుటవలన శీతజ్వరము ఖర్జూరము బియ్యపుకడుగునీళ్లువీనితో సేవించుటవలన రక్తాతీసారము పంచదార జీలకఱ్ఱ వీనితో సేవించుటవలన అతిసారము శాంతివీనినిపోగొట్టును. మఱియు ఓసుందరమైన నేత్రములగలప్రియురాలా? సత్తుభస్మమును ఓమము లవంగము జీలకఱ్ఱ శర్కర వీనితోడ సేవించిన శూలదోషము ఓమము కొంచెముష్ణముగనుండు ఉదకము వీనితోడసేవించిన మలబంధము ఓమము లవంగము వీనితోడసేవించిన ఆమవాతము రెనుమువెన్నతో సేవించిన ప్రమేహము ఓమము లవంగము కొంచెముష్ణముగనుండు ఉదకము వీనితో సేవించిన అజీర్ణము తేనె పిప్పలిచూర్ణము వీనితో సేవించిన కాసరోగము నివర్తించును. గోధుమరొట్టెను నేతితో పథ్యముగ భక్షింపవలయును.

లోహభేదములు.

శ్లో॥ వామోరుత్రివిధంలోహంప్రవదంతిభిషగ్వరాః ।
కాంతంతీక్ష్ణంతథాముండందివ్యమథ్యాధమంక్రమాత్ ॥ 128

తా॥ ఓ ప్రియురాలా! కాంతము తీక్ష్ణము ముండము అని లోహము త్రివిధంబుగనుండును వానిలో కాంతము శ్రేష్ఠము తీక్ష్ణము మధ్యమము. ముండము నికృష్టము అని వైద్యశ్రేష్ఠులు వచించుచున్నారు.

గ్రహింపదగిన లోహము.

శ్లో॥ కాంతం శ్రేష్ఠతమం గ్రాహ్యం కాంతాభావేతు తీక్ష్ణకమ్ ।
ముండకం సర్వథా త్యాజ్యం యతో దోషా హి ముండకే॥ 129

తా॥ త్రివిధములయిన లోహములలో కాంతము మిగుల శ్రేష్ఠమైనది అగుటవలన నది గ్రహింపదగినది. కాంతము దొరకని యెడల తీక్ష్ణకమును దానిని గ్రహింపవలయును. ముండకమను లోహములో అనేక దోషములుండుటవలన దానిని యెల్లప్పుడును త్యజింపవలయును.

కాంతభేదము.

శ్లో॥ చతుర్ధా కాంతమప్యాహూ రోమకం భ్రాజకం ప్రియే ।
చుంబకం ద్రావకం తేషాం గుణాఢ్యేయా యథోత్తరమ్ ॥ 130

తా॥ రోమకము భ్రాజకము చుంబకము ద్రావకము యిటుల కాంతలోహము 4 విధములుగనుండును. వానిలో యథాక్రమముగ ఒకదానికంటె నొకటి మిగుల శ్రేష్ఠమయినదని తెలుసుకొనవలయును.

లోహశుద్ధి.

శ్లో॥ తామ్రవచ్ఛోధయేల్లోహం విశేషాత్త్రిఫలేజలే ।
త్రయోదశపలాన్నోర్ధ్వం తథా పంచపలాదధః ॥ 131

తా॥ లోహమును తామ్రమునకు చెప్పియుండు ప్రకారము శుద్ధి చేయవలయును. అయితే త్రిఫలోదకంబులో విశేషముగా శుద్ధి చేయవలయును. శుద్ధి చేయునప్పుడు లోహమును 18 పలములకధికముగ 5 పలములకు తక్కువగ గ్రహింపకూడదు.

లోహపాకభేదము.

శ్లో॥ మృదుమధ్యఖరైర్భేదైర్లోహపాకస్త్రిధా మతః ।
శుష్కపంకసమా పూర్వో సికతాసదృశః ఖరః ॥ 132

తా॥ మృదువు మధ్యము ఖరము అని లోహపాకము 3 విధంబులు అందులో స్వల్పమైన తడితో గూడియుండునది మృదుపాకమనియు శుష్కించియుండునది మధ్యపాకమనియు ఇసుకవలెనుండునది ఖరపాకమనియు తెలియవలయును.

లోహమారణము.

శ్లో॥ గంధలిప్తమయఃపత్రంవహ్నౌతప్తంపునఃపునః ।
మీనాక్షీస్వరసేక్షిప్త్వాయావత్తన్నోవిశీర్యతే ॥ 133
తతఃపారదగంధేనతుల్యాంశంమర్దయేద్ధితత్ ।
మీనాక్షీవృషనిర్గుండీరసైర్గజపుటాన్మృతిః ॥ 134

తా॥ లోహమును సన్నపురేకులుగజేసి శుద్ధిజేసినగంధకమును ఉదకముతోనూరి పైరేకులకుబూసి నిప్పులోకాచి పొన్నగంటిఆకురసములో ముంచవలయును. పైరేకులు పొడిఅగువరకు పలుమారునిప్పులోకాచి పొన్నగంటిఆకురసములో ముంచుచుండవలయును. పిదప ఆరేకులకు సమభాగము శుద్ధిజేసినపాదరసము శుద్ధిజేసినగంధకము వీటిని జేర్చి పొన్నగంటిఆకు అడ్డసరపాకు వావిలిఆకు వీటిరసములలో ప్రత్యేకప్రత్యేకముగ మర్దించి వేర్వేరుగాగజపుటము వేసిన లోహముభస్మమగును.

మరియొకవిధమైన లోహమారణము.

శ్లో॥ అయశ్చూర్ణంవరాక్వాథేకృత్వాగోళంపునఃపునః ।
గర్తేనిర్వాతకేదేశేషోడశాంగులసమ్మితే ॥ 135
పుటంగత్వాప్రయత్నేనచతుష్షష్టిపుటైరయః ।
భస్మీభూతంవిశాలాక్షిపద్మరాగనిభంభవేత్ ॥ 136

తా॥ విశాలమైననేత్రములుగల ప్రియురాలా ? శుద్ధిజేసిన లోహచూర్ణమును త్రిఫలాకషాయములోనూరి వుంటజేసి యెండబెట్టి శరావసంపుటములోనునిచి చీలమన్నుజేసి గాలిలేనిస్థలంబున 16 అంగుళములలోతుగల పల్లము త్రవ్విఅందులో పుటము వేయవలయు. ఇటుల 64 పుటంబులిడిన పద్మరాగముతో తుల్యమైన రంగుగల లోహభస్మమగును. దీనిసేవనచే నెల్లరోగములు హరించును.

ఇంకొకవిధమైనలోహమారణము.

శ్లో॥ భాగైకంపారదంకాంతేద్విభాగంగంధకంశుచిమ్ ।
తయోస్తుల్యమయశ్చూర్ణంమర్దయేత్కన్యకాద్రవైః ॥ 137
యామద్వయమితంపశ్చాత్ స్థాపయేత్తామ్రభాజనే ।
వ్యాఘ్రీపత్రైస్సమాచ్ఛాద్యయదోష్ణంప్రహరద్వయాత్ ॥
స్థాపయేచ్చతతఃపశ్చాత్ ధాన్యరాశౌదినత్రయమ్ ।
తతస్సమ్మర్దయేద్గాఢమేవంవారితరంభవేత్ ॥ 139

తా॥ ఓకాంతామణీ? శుద్ధిజేసినపాదరసము 1 భాగము శుద్ధిజేసినగంధకము 2 భాగములు లోహచూర్ణము 3 భాగములు వీటిని ఖల్వములోవైచి కలబందరసముచే చక్కగనూరి దానినొకతామ్రపాత్రలోనుంచి ఆపాత్రముఖమును ఆముదపాకులతోగట్టిగమూసి రెండుఝాములవరకు తీక్ష్ణమైనయెండలోబెట్టి పైపాత్రమునకు వేడిమి కలిగినతోడనే దానినెత్తిధాన్యరాశిలో 3 దినములవరకు పూడ్చిపెట్టవలయును. పిమ్మటదానినిగ్రహించి చక్కగమర్దించిన నదిభస్మమగును.

లోహభస్మసామాన్యగుణము.

శ్లో॥ మృగవిలోచనికుంజరగామినిశ్శృణువదామ్య యిలోహగుణానహామ్ । సువిధిమారితమేవ హరత్యయఃక్రిమిసమీరణపాండువిషజ్వరాన్॥ 140 ॥ భ్రమివమిశ్వసనగ్రహణీగదాన్కఫజరాకసనక్షయకామలాః । అరుచిపీనసపిత్తప్రమేహకాన్గుదజగుల్మరుగామసమీరణాన్ ॥ 141 ॥ ప్లీహస్థౌల్యవినాశనంబలకరం కాంతాజనానందదంత్క్షీణత్వం విధునోతిగృష్టిజనకంశోషాపహంకుష్ఠనుత్ । భుక్తంశుద్ధరసేంద్రసంయుతమిదంసర్వామయధ్వంసనంకాంతాచ్ఛ్రేష్ఠరసాయనం నహిపరంకాంతేస్తిబింబాధరే॥ 142

తా॥ జింకనేత్రములతో సమానమైననేత్రములు మదించినయేనుగ గమనమువంటి గమనముగలప్రియురాలా? లోహభస్మగుణమును వచించెదవినుము. శాస్త్రప్రకారము చక్కగపక్వముచేయబడిన లోహభస్మమును సేవించినక్రిమురోగము వాతరోగము పాండువు విషము జ్వరము భ్రమము వాంతి శ్వాసము గ్రహణీరోగము కఫము ముసలితనము కాసము క్షయము కామిల అరుచి పీనసము పిత్తము ప్రమేహము అర్శస్సు గుల్మము ఆమవాతము ప్లీహము స్థౌల్యము ఈ రోగములు తొలగిపోవును. సురతమునందు స్త్రీలకానందమును కలుగజేయునట్టి సామర్థ్యముకలుగును. కంటికినైర్మల్యమునుకలుగజేయును. కృశత్వము శోఫ కుష్ఠువు వీటినిపోగొట్టును. దొండపండువంటి అధరముగలకాంతామణీ? శుద్ధిజేసినపాదరసముతో లోహభస్మమును సేవించిన సర్వరోగములుహరించును. ఈలోహభస్మమునకంటె శ్రేష్ఠమయినరసాయనమెద్దియు లేదు.

అపక్వలోహభస్మదోషములు.

శ్లో॥ విషంక్లేదంకరోత్యేవవీర్యంకాంతింనిహంతిచ ।
అపక్వంహియతోలోహంతస్మాత్సమ్యక్విపాచయేత్ ॥ 143

తా॥ పాకముచెందని లోహభస్మము విషము క్లేదము వీటినికలుగజేయును వీర్యము కాంతి వీటినినశింపజేయును. కావునలోహమును చక్కగపాకముజేసి శుద్ధముగనుండు లోహభస్మమును సేవింపవలయును.

అపక్వలోహభస్మరోగశాంతి.

శ్లో॥ ఖండమాక్షికసంయుక్తమేలాచూర్ణందినత్రయమ్ ।
వికారోలోహజస్తస్యభుక్త్వానాశంసమాప్నుయాత్ ॥ 144

తా॥ కలకండ మాక్షికమను తేనె వీనిలో ఏలకులచూర్ణమునుకలిపి 3 దినములు సేవించిన అపక్వలోహభస్మసేవనచేజనించిన రోగములన్నియు నివర్తియగును.

మఱియొకవిధమైనలోహభస్మదోషశాంతి.

శ్లో॥ సింధూత్థంత్రివృతాచూర్ణంసేవితంకోష్ణవారిణా ।
లోహజావికృతిస్తస్యవినశ్యతినసంశయః ॥ 145

తా॥ సైంధవలవణము తెల్లతెగడచూర్ణము వీటినికొంచెముష్ణముగనుండు ఉదకములోకలిపి సేవించిన అపక్వలోహభస్మసేవనచే జనించిన రోగములునశించును.

ఇంకొకవిధమైన లోహభస్మదోషశాంతి.

శ్లో॥ సితయామధునావాపి శ్వేతదూర్వారసంపిబేత్ ।
వికారంలోహజంత్యక్త్వాసుఖమేవహిజీవతి ॥ 146

తా॥ తేనెతోగాని శర్కరతోగాని తెల్లగెరికరసమును పానముచేసిన అపక్వలోహభస్మసేవనచే జనించినరోగములు నివర్తించి సుఖముగాజీవించును.

లోహయోని రక్షామంత్రము.

“ఓంఅమృతోద్భవాయఫట్”

ఈ మంత్రమునుజపించుతూ పుటంబిడవలయు.

లోహమర్దన మంత్రము.

“ఓంఅమృతోద్భవాయస్వాహా”

ఈ మంత్రమునుజపించుతూ మర్దించవలయు.

బలిదాన మంత్రము.

“ఓంనమశ్చండవజ్రపాణయేమహాయక్షసేనాధిపతయే
కురుకురుమహావిద్యావిలాయస్వాహా”

ఈ మంత్రమునుజపించుతూ బలినివ్వవలయు.

భక్షణమంత్రము.

"ఓంఅమృతంభక్షయామిస్వాహా"

ఈ మంత్రమునుజపించుతూ లోహభస్మమును భక్షింపవలయును.

లోహభస్మానుపానము.

శ్లో॥ రసరాజయుతంలోహంసర్వరోగేషుయోజనేత్ ।
బార్గీత్రికటుకక్షౌద్రయుతంధాతువికారనుత్ ॥ 148
రసగంధయుతంలోహంమాక్షికేణకఫఘ్నకృత్ ।
చాతుర్జాతసితాసార్ధంగకృపిత్తంజయేత్తున్నసః ॥ 149
పునర్నారజసాయుక్తంగోదుగ్ధేనబలప్రదమ్ ।
క్వాథేనపౌనర్నవేపాండుంఖండయేల్లోహమేవహి ॥ 150
నిశామధుయుతంవాపిప్పలీమాక్షికాన్వితమ్ ।
ప్రమేహాన్వివిధాన్హంతిశిలాజతుకృచ్ఛ్రకాన్ ॥ 151
వృషాయఃపిప్పలీదాక్షామాక్షికైర్వటికాకృతా ।
జయేత్పంచవిధంకాసమాయాసమిపచక్రధృత్ ॥ 152
ధాతుకాంతిప్రదంశ్రేష్ఠంతాంబూలేనాగ్నిపకమ్ ।
దేహంలోహసమంకుర్యాత్సేవనాద్విధిపూర్వకమ్ ॥ 153

తా॥ లోహభస్మమును శుద్ధిచేసినపాదరసముతో సేవించిన సమస్తరోగములు నివర్తించును. మఱియు నాలోహభస్మము నంగటుభారంగి త్రికటుకములు తేనెవీనితో సేవించిన ధాతువికారములు శుద్ధిచేసినపాదరసము శుద్ధిచేసినగంధకము తేనె వీనితో సేవించిన కఫరోగము లవంగములు ఆకుపత్రి ఏలకులు నాగకేసరములు వీనిచూర్ణము శర్కర అనుపానితో సేవించిన పిత్తరోగమునివర్తించును. గలిజేరుచూర్ణము ఆవుపాలువీనితో లోహభస్మమునుసేవించిన విశేషబలము కలుగును. గలిజేరుకషాయముతో సేవించిన పాండురోగముహరించును. పసుపుచూర్ణము తేనెవీనితోగాని పిప్పలిచూర్ణము తేనె వీనితోగాని సేవించిన అనేకవిధములగు ప్రమేహరోగములు శిలాజిత్తుతో సేవించిన మూత్రకృచ్ఛ్రములునివర్తించును. అడ్డసరము లోహభస్మము పిప్పలిచూర్ణము ద్రాక్ష తేనె వీనినొకటిగాచేర్చిపిసికి వుంటచేసియిప్పించిన "విష్ణువుపాచమును పోగొట్టుభంగి" అయిదు విధములైనకాసములును పోగొట్టును. మఱియు లోహభస్మ

ముఱు తేమలపాకుతో సేవించిన ధాతుపుష్టి శరీరకాంతి జాఠరాగ్ని దీపనము కలుగును. లోహభస్మమును విధిప్రకారము సేవించిన శరీరము ఇనుమువలె దృఢము గానగును.

మండూరము.

శ్లో॥ ఏగుణాలోహకే ప్రోక్తా స్తేగుణాలోహకిట్టకే ।
అక్షకాష్ఠైస్సంతప్తం గోమూత్రే వారసప్తకమ్ ॥ 154
నిర్వాప్య చూర్ణయే త్పశ్చా న్మర్దయే త్సురభీజలైః ।
ఏకం గజపుటం దత్వా మండూరం సర్వకార్యకృత్ ॥ 155
లోహవత్సర్వమాఖ్యాతం సేవనాదిక మస్యవై ।
తామ్రవత్పిత్తళం కాంస్యం జానీయా న్మారణాదిషు ॥ 156

తా॥ లోహమునకు చెప్పియుండు గుణములన్నియు ఇనుపచిట్టమునకు కలిగియుండును. లోహచిట్టమును తానికట్టెల నిప్పులో కాచి గోమూత్రములో ముంచవలయును. ఇటుల 7 పర్యాయములు కాల్చిచల్లార్చి చూర్ణముజేసి గోమూత్రముతో నూరి బిళ్లచేసి యెండించి శరావసంపుటమునందిడి చీలమన్నుచేసి 1 గజపుటము వేసిన శుద్ధమండూరంబగును. అది సర్వకృత్యములయందు మిగులనుపయోగంబుగనుండును. లోహభస్మమునకు చెప్పియుండునటులనే మండూరమునకును అనుపానపథ్యాదులను చేయవలయును. మఱియు తామ్రమునకు చెప్పియుండునటులనే యిత్తడి కంచు వీనియొక్క మారణాది క్రమంబుల దెలుసుకొనవలయును.

స్వర్ణాదిధాతువులను సేవించువారికి వర్జనీయములు.

శ్లో॥ రాజికామత్స్యమాషాన్నం తైలమమ్లరసం తథా ।
పత్రశాకం న సేవేత లోహభక్షీ కదాచన ॥ 157
కూశ్మాండం కదళీకందం కరమర్దం చ కాంజికమ్ ।
కారవేల్లం కరీరం చ పట్కాకారాదికం త్యజేత్ ॥ 158

తా॥ లోహభస్మము సేవించువారు ఆవాలు మద్యము ఉద్దిపప్పుచే చేయబడిన పదార్థములు పులుసు నువ్వులనూనె ఆకుకూరలు కూశ్మాండము అరటిగెడ్డ కరమర్దము (అనగావాకుడు) పులికడుగు కాకర వెదురుమొలక లేక వెణుతురు వీటిని వర్జింపవలయు.

ప్రథమాశ్వాసము ముగిసెను.

శ్రీ ర స్తు.

అనుపానతరంగణి.

ఆంధ్రతాత్పర్యసహితము.

ద్వితీయాశ్వాసము.

ఉ ప ధా తు వు లు.

శ్లో॥ మాక్షికంతుత్థకంతాళ నీలాంజనమథాభ్రకమ్ ।
మణిశ్శిలాచరసకం ప్రాహుస్సప్తోపధాతవః ॥ 1

తా॥ స్వర్ణమాక్షికము తుత్థకము (అనగా మైలుతుత్తము) తాళకము నీలాంజనము అభ్రకము మణిశిల రసకము (అనగా కపరి) అని ఉపధాతువులు 7 విధములుగ నుండును.

స్వర్ణమాక్షికశోధనము.

శ్లో॥ భాగత్రయంకాంచనమాక్షికస్యసిన్ధూత్థభాగైకమయఃకటాహే ।
జంబీరనీరైః ఫలపూరజైర్వాసీరైర్ద్విపాచ్యంలలనేగ్నినా వై ॥2
యావత్కటాహంభజతే సుణత్వంతావద్విఘట్టేనైలోహదర్వ్యా । పశ్చాత్స్వయంశీతలతాముపేతముత్తార్యశుద్ధంసురి సేషు యోజ్యమ్ ॥ 3

తా॥ కాంతాతిలకమా ? స్వర్ణమాక్షికము 3 భాగములు సైంధవలవణము 1 భాగము వీటినినిమ్మపండ్లరసము దానిమ్మపండ్లరసము వీటితో భావనజేసి ఇనుపబాణలియందువైచి నిప్పుమీదబెట్టి ఆబాణలియెఱ్ఱనగువరకుఇనుపగరిటెతో మెల్లగకలియబెట్టుచుపాకముచేయవలయును. పిదపదానిని పొయిమీదనుండి క్రిందికిదింపి చల్లారినతర్వాత ఆశుద్ధస్వర్ణమాక్షిక భస్మమునురసక్రియాలయందు ఉపయోగించవలయును.

హేమమాక్షికమారణము.

శ్లో॥ కుళుత్థస్యకషాయేణవాజమూత్రేణమర్దయేత్ ।
తైలేనవారవిందాక్షితక్రైర్వాస్వర్ణమాక్షికమ్ ॥ 4
పశ్చాత్సంపుటకేరుధ్వాపుటేహితత్ ।
రక్తవర్ణంమృతంసమ్యక్సర్వకార్యేషుయోజయేత్ ॥ 5

తా॥ తామరపువ్వువంటి నేత్రముగలప్రియురాలా! శుద్ధిజేసిన స్వర్ణమాక్షికమును ఉలవకషాయముతోగాని మేకమూత్రముతోగాని నువ్వులనూనెతోగాని మజ్జిగతోగాని చక్కగనూరి పుటజేసి శరావసంపుటమునందునిచి చీలమన్నుజేసిన ఒక పర్యాయము గజపుటమువేసిన సిందూరపువర్ణముగ భస్మమగును. దీనిని సర్వౌషధములయందు నుపయోగింపవచ్చును.

మఱియొకవిధ హేమమాక్షికమారణము.

శ్లో॥ భాగైకంగంధకంశుద్ధంచతుర్భాగంసుమాక్షికమ్ ।
సమ్మర్ద్యైరండతైలేనతతోనాగిపుటేపుటేత్ ॥ 6
సిన్దూరాభంమాక్షికస్యభసితంభవతిధ్రువమ్ ।
అనేకైర్వైద్యశాస్త్రిజ్ఞైఃకథితంప్రియవల్లభే ॥ 7

తా॥ ప్రియురాలా! శుద్ధిజేసినగంధకము 1 భాగము శుద్ధిజేసిన స్వర్ణమాక్షికము 4 భాగములు వీటినిఖల్వములోవైచి ఆముదముతో చక్కగనూరి పుటజేసి శరావసంపుటమునందునిచి చీలమన్నుజేసి 1 గజపుటమువేసిన నామాక్షికము సిన్దూరవర్ణముగ భస్మమగునని అనేకవైద్యశాస్త్రవేత్తలు వచింపుచున్నారు.

స్వర్ణమాక్షికగుణము.

శ్లో॥ వృష్యంస్వర్ణంహిచక్షుష్యంవ్యవాయ్యపిరసాయనమ్ ।
హన్తినస్త్వర్తిశోషార్శోమేహకుష్ఠోదరక్షయాన్ ॥ 8
పాండురోగంవిషంపిత్తంకామలాంచహలీమకం ।
వాతంవాతాత్మజఃపుత్రంరావణస్యయథాహనత్ ॥ 9

తా॥ స్వర్ణమాక్షికభస్మము శుక్రమునువృద్ధిజేసును కంఠస్వరమునుశుద్ధిజేసును నేత్రరోగములను పోగొట్టును స్త్రీసంభోగమునందు విశేషశక్తినికలుగజేయును మరియు స్వర్ణమాక్షికభస్మము „హనుమంతుడు రావణకుమారుడైన అక్షయకుమారుని సంహారించినచాడ్పున" పార్తికడుపునొప్పి వాపు అర్శోరోగము ప్రమేహము కుష్ఠువు ఉదరరోగము క్షయము పాండువు విషము పిత్తము కామిలా హాలీమకము వాతరోగము వీటినిపోగొట్టును.

అపక్వస్వర్ణమాక్షికభస్మదోషము-తచ్ఛాంతి

శ్లో॥ అపక్వాద్ద్వివిధారోగాభవన్తిస్వర్ణమాక్షికాత్ ।
కుళుత్థస్యకషాయంవాతచ్ఛాంత్యైదాడిమత్వచమ్ ॥ 10

తా॥ అపక్వమైన స్వర్ణమాక్షికభస్మమును సేవించిన అనేకవిధరోగములుజనించును. ఆరోగములు ఉలవలకషాయమును త్రాగినను లేక దానిమ్మపెరడును భక్షించినను నివర్తియగును.

సువర్ణమాక్షిక భస్మానుపానము.

శ్లో॥ మధుపిప్పలిసంయుక్తంక్షయశ్వాసభ్రమాదికాన్ ।
హన్తిరోగచయంవిష్ణుర్యద్వచ్చక్రధరోసురాన్ ॥ 11

తా॥ తేనె పిప్పలిచూర్ణము వీనితోడసువర్ణమాక్షికభస్మమును సేవించిన నది చక్రధరుండగు విష్ణువు అసురులను భంజించుభంగి క్షయము కాసము భ్రమము మొదలగు రోగంబులను పోగొట్టును.

రౌప్యమాక్షికవిధి.

శ్లో॥ కర్కోటీస్వరసైర్వాపిమేషశృంగీరసేనవా ।
జంబీరస్వరసైర్వాపిభావయేన్నాగ్నిసేవితే ॥ 12
విమలాశుద్ధిమాయాతిశుద్ధిర్వాస్యసంశయః ।
స్వర్ణమాక్షికవత్సర్వంమారణాదికమస్యవై ॥ 13

తా॥ నిర్మలమైనమనస్సుగల ఓప్రియురాలా ! మారేడురసము వద్దిరసము నిమ్మపండ్లరసము వీనిలో రౌప్యమాక్షికమును భావనజేసి తీవ్రమైనయెండలో నెండించిన శుద్ధియగును. దీనినేతారమాక్షికమనియు చెప్పుదురు. దీనిమారణాదిక్రియలను స్వర్ణమాక్షికమునకు చెప్పియుండునటులనే చేయవలయును.

తుత్థకశుద్ధి.

శ్లో॥ తుత్థంకపోతస్యపురీషసార్ధంపత్వాశతప్తాంకణకంటకాంశమ్।
పాచ్యంతతఃకౌక్కుటకేపుటేతద్ధ్మాపుటైస్స్యాన్మధునామృతంస్యాత్ ॥

తా॥ మైలుతుత్తము పావురపిట్టమలము ఇవిసమభాగములు దీనికి 10 వ భాగము వెలిగారము వీటినొక్కటిగాకలిపి చక్కగామర్దించి వుంటజేసి యెండనెండించి శరావసంపుటములోనునిచి చీలమన్నుజేసి నిప్పుమీదక్షణకాలము పెట్టి పాకముజేయవలయు. చల్లారినపిదప దానినెత్తి పెరుగుతోమర్దించి పైజెప్పినప్రకారము పుటము వేయవలయు. మరలదానినిగ్రహించి చల్లారినతరువాత తేనెతోమర్దించి పైజెప్పినప్రకారము పుటమువేయవలయును. ఇటులజేసిన మైలుతుత్తము శుద్ధియగును.

మరియొకవిధమైన తుత్థకశుద్ధి.

శ్లో॥ ఓషోద్వ్రిష్ఠాసమంతుత్థంసటూ౹గంటంకణాంఘ్రియుక్ ।
త్రిదైవంపుటితంశుద్ధంవాంతిభ్రాంతివివర్జితమ్ ॥ 15

తా॥ మైలుతుత్తము దీనికిసమభాగము మార్జాలమలము యీ రెంటికి 3 వభాగము తేనె ¼ భాగము వెలిగారము వీటినిపొక్కుటిగాజేర్చి ఖల్వములోనైచినూరి బిళ్లజేసి శరావసంపుటమునందునిచి చీలమన్నుజేసి 3 పుటంబులిడిన వాంతి భ్రాంతి దోషంబులులేక శుద్ధియగును.

తుత్థగుణదోషములు.

శ్లో॥ తుత్థంభస్మకఫంహన్తిపామాంకుష్ఠంవిషంక్రిమీన్ ।
చక్షుష్యంలేఖనంభేదిశుద్ధిహీనంత్రిదోషకృత్ ॥ 16

తా॥ శుద్ధిజేసినమైలుతుత్తభస్మము కఫము దురద కుష్టువు విషము క్రిమిరోగము వీటినిపోగొట్టును. నేత్రములకు హితమునుకలుగజేసును. వాతాదిత్రిదోషములను హరింపజేసును. మలమునువెడలింపజేసును. శుద్ధిజేయకుండునది త్రిదోషప్రకోపమును కలుగజేసును.

తుత్థవికారశాంతి.

శ్లో॥ జంబీరస్వరసంవాపిలాజావారిసమన్వితాః ।
లామజ్జకజలంవాపిపిబేత్తుత్థకశాన్తయే ॥ 17

తా॥ నిమ్మపండ్లరసమునుగాని పేలాలనునానవేసిన నీళ్లనుగాని వట్టివేరునానిన వుదకమునుగాని 3 దినములు పానముజేసిన శుద్ధిజేయకుండు మైలుతుత్తసేవనచేజనించిన రోగములు హరించును.

తుత్థానుపానములు.

శ్లో॥ నవనీతయుతంకండూవిషకుష్ఠనివారణమ్ ।
కృమిరోగంవిడంగేనతాంబూలేనకఫంజయేత్ ॥ 18
మాక్షికేణాంజితంహంతిచక్షూరోగంసుదారుణమ్ ।
ఏరండతైలసంయుక్తంభేదయేదిదమేవహి ॥ 19

తా॥ తుత్థభస్మమును వెన్నతో సేవించిన దురద విషము కుష్టువు వాయువిడంగములతో సేవించిన కృమిరోగము తమలపాకుతో సేవించిన కఫరోగము ఇవిహరిం

చును. మఱియు తుత్థభస్మమును మాక్షికమును తేనెలోఁ గలిపి అంజనము చేసికొనిన దారుణమైన నేత్రరోగము నివర్తించును. ఆముదములోఁ గలిపి సేవించిన విరేచనంబగును.

హరితాళకశుద్ధి.

శ్లో॥ తాళకంత్రిఫలాక్వాథే స్వేదయే త్తండుజీకే తథా।
కూశ్మాండస్వరసే తైలే యామంపృథక్త్వవా ॥ 20
డోలాయంత్రేసుధాసీ రేశుద్ధంస్యాత్సర్వకార్యకృత్ ॥ 20½

తా॥ హరితాళమును త్రిఫలకషాయము పులికడుగు గుమ్మడురసము నువ్వులనూనె సున్నపునీళ్లు వీనియందు ప్రత్యేకప్రత్యేకముగా ఒక్కొకఝాము డోలాయంత్రమునందు వండిన శుద్ధియగును. ఇది సర్వకార్యములయం దుపయోగార్హము.

హరితాళమారణము.

శ్లో॥ అశ్వత్థస్వరసై స్తాలంమర్దయే ద్దివసింశకమ్ ।
గోళకంతు తతఃకృత్వాశోషయే దాతపేన్యహమ్ ॥ 21
పశ్చాద్భాండేఽశ్వత్థభూతి పూరయేదర్ధకేర్యథామ్ ।
తస్మై ర్గోళంనిధాయాథతతో భూతి ప్రపూరయేత్ ॥ 22
సంయుక్తస్త్రిముద్రయేత్పశ్చాచ్చుల్ల్యాంసంస్థాప్యదీపయేత్ ।
చతుర్యామావధింవహ్నింస్వాంగశీతంసముద్ధరేత్ ॥ 23

తా॥ శుద్ధిచేసినహరితాళమును రావిచెట్టురసములో 20 దినములు నానబెట్టి ఖల్వములోవైచి చక్కగమర్దించి బిళ్లజేసి యెండనెండింపవలయును. మట్టికుండలోరావిచెక్కబూడిదను సగమువరకుబోసి అందులోపైహరితాళపు బిళ్లనుంచి అందుకుపైన మరలరావిచెట్టుబూడిదనుబోసి కుండమూతిని మూకుడుతోమూసి చీలమన్నుచేసి యెండించి ఆకుండను పొయిమీదబెట్టి 4 ఝాములు వండి స్వాంగశీతలముగ దించుకొనిన శుద్ధముగభస్మమగును.

మరియొకవిధమైన హరితాళకమారణము.

శ్లో॥ తాళంపునర్నవానీరైః పుటేదేకదినంప్రియే ।
కృత్వాతద్గోళకంపశ్చాచ్ఛోషయే దాతపేసుధీః ॥ 24
తదర్ధాత్వార్ధభృతేభాండే గోళికంన్యస్యపూరయేత్ ।
పశ్చాద్భస్మనాముద్రాంవిదధ్యాచ్చాపిశోషయేత్ ॥ 25

చుల్యాంఖవేదయామాంతమగ్నిదానాత్సునిశ్చితమ్ ।
భవేద్భూతిస్తుగుంజైకాభక్షితారుగ్వినాశినీ ॥ 26

తా॥ శుద్ధిజేసిన హరితాళకమును గలిజేరాకురసములో 1 దినముభావనజేసి ఖల్వములోమర్దించి బిళ్లజేసియెండనెండించి 1 మట్టికుండలో సగమువరకుగలిజేరుబూడిదనుబోసి దానిపై నాబిళ్లనునిచి అంగుకుపైన మరలగలిజేరుబూడిదనుబోసి మూకుడుతోమూసి చీలమన్నుజేసి యెండనెండించి పొయిమీదబెట్టి 40 ఝాములుఖండిన శుద్ధభస్మమగును. దీనిని 1 గురిగింజప్రమాణము భక్షించిన సర్వరోగములు హరించును.

ఇంకొకవిధమైన హరితాళభస్మము.

శ్లో॥ ద్రోణపుష్పీరసైర్భావ్యంతాళకంన్యస్యయంత్రకే ।
ఊర్ధ్వపాతనకేదత్వావహ్నింయామచతుష్టయమ్ ॥ 27
స్వాంగశీతంసముద్ఘాట్య చోర్ధ్వలగ్నంహితాళకమ్ ।
సృహీత్వాభావయేత్పశ్చాత్ పూర్వవత్పాచయేత్తతః ॥ 28
త్రిస్సప్తపుటకైరేవంతాళభూతిర్భవేద్ధ్రువమ్ ।
ఏవంహికన్యకాద్రావైః శతకృత్వోవిపాచయేత్ ॥ 29

తా॥ శుద్ధిజేసిన హరితాళమును తుమ్మిఆకురసములో 1 దినముభావనజేసి ఖల్వములోచక్కగమర్దించి బిళ్లజేసియెండించి ఊర్ధ్వపాతనయంత్రములో (అనగా డమరుయంత్రములో) 4 ఝాములుపాకముజేసి స్వాంగశీతలముగదించుకొని ఆయంత్రముయొక్క పైభాగమునందంటుకొనియుండు హరితాళమును మరల తుమ్మిఆకురసములో భావనజేసి మర్దించిబిళ్లజేసియెండించి డమరుయంత్రములోపాకము చేయువలయును. ఇటుల యిరువదియొక్క పర్యాయము పాకముజేసిన హరితాళకము శుద్ధముగభస్మమగును. ఇటులనే కలబందరసములో మర్దించి 100 పర్యాయములు పుటము వేసిన శుద్ధభస్మమగును.

తాళకభస్మగుణములు.

శ్లో॥ హంతివాతామయాన్సర్వాన్కఫపిత్తగుదామయాన్ ।
హరితాళంమృతంకుష్ఠంప్రమేహంచైజ్వరాదికాన్ ॥ 30

తా॥ హరితాళభస్మము 80 విధములగు వాతరోగములు పిత్తరోగములు కఫరోగములు గుదరోగము కుష్ఠువు ప్రమేహము జ్వరాదిరోగములు వీనినిపోగొట్టును.

అశుద్ధహరితాళభస్మదోషములు.

శ్లో॥ అశుద్ధంపీతవర్ణంయున్మ్రృతంతాలంసధూమకమ్ ।
వాతపిత్తామయాన్కుష్ఠందేహనాశంకరోతిచ ॥ 31

తా॥ అశుద్ధమైన హరితాళభస్మము పీతవర్ణముగలదిగ అగ్నిపైవేసిన పొగలేచు నదిగనుండును. అట్టిహరితాళభస్మమును సేవించిన వాతరోగములు పిత్తరోగములు కుష్ఠువు మరణము ఇవికలుగును.

హరితాళభస్మదోషశాంతి.

శ్లో॥ కూశ్మాండస్వరసంవాపియవాసాంచనిషేవయేత్ ।
నాకులీస్వరసంవాపిసితాయుక్తంవరాంగనే ॥ 32
ససితంజీరకంబాలేయఃఖాదేద్దినసప్తకమ్ ।
హరితాళవికారేణముక్తస్స్యాత్సుఖసంయుతః ॥ 33

తా॥ బూడిదగుమ్మడు స్వరసమునుగాని దూలగొండిస్వరసమునుగాని సర్పాక్షిస్వరసమునుగాని పంచదారతో సేవించినను లేక జీలకఱ్ఱ పంచదార వీనిని సమభాగములుగ కలిపి 7 దినములు సేవించినను అపక్వహరితాళభస్మ సేవనవలన జనించిన రోగములన్నియు నివర్తించుటయేగాక సుఖము కూడా కలుగును.

హరితాళభస్మానుపానములు.

శ్లో॥ తాళంఛిన్నారజోయుక్తంతత్క్వాథేనయుతంతువా ।
వాతాస్రంకుష్ఠకంహంతిచక్రపాణిర్యథాసురాన్ ॥ 34
రక్తదోషంనిశాయుక్తంతాంబూలేనక్షయంవ్రజేత్ ।
తద్వజ్జలోదరాతంకంహంతిసింధుఫలాన్వితమ్ ॥ 35
కుశ్మాండస్వరసైఃకండూముపదంశంభగంధరమ్ ।
విసర్పంమండలంవాతరక్తంవిస్ఫోటకంజయేత్ ॥ 36
పాండుజ్వరక్షయాన్హంతిహరితాళంసితాయుతమ్ ।
భుక్త్వైవపథ్యమశ్నీతగోదుగ్ధాంధస్సితాయుతమ్ ॥ 37
అల్పాహారంప్రకుర్వీతనీరమల్పంప్రియేపిబేత్ ।
సదుగ్ధాలఘ్నికాంపీత్వాభక్షయేచ్చసితోపలామ్ ॥ 38
సాయంతనాశనేఖాదేత్కృసరంలవణంవినా ।
వర్జయేత్ప్రమదాసంగంస్వపేద్ధన్వంతరింస్మరన్ ॥ 39
శృంగబేరాంబునావాతంశూలంహంతిగదంజయేత్ ।
కృసరాంసఘృతాంఖాదేత్పథ్యేదుగ్ధౌదనంతువా ॥ 40
శేషజాదనమారభ్యముహూర్తద్వితయావధి ।
పానీయంనపిబేద్బాలేపిపాసురపిరోగవాన్ ॥ 41

శృతశీతాంబునాతాలమశక్తః పురుషః పిబేత్ ।
సన్నిపాతంవాతగుల్మంవాయుమర్ధాంగకంజయేత్ ॥ 42
నిర్బలోబలసంప్రాప్త్యై జాతీఫలసమన్వితమ్ ।
రక్తపిత్తేనిశాసార్ధంవీర్యస్తంభాయపర్ణయుక్ ॥ 43
ఊర్ధ్వశ్వాసంశివాయుక్తంశంఖాలస్యంజయేత్సుధీః ।
త్రిసుగంధాన్వితంతాలమాస్యదౌర్గంధ్యనాశనమ్ ॥ 44
జలోదరమజామూత్రైః ప్రమేహంసురసారసైః ।
జాతిపత్రీకుంకుమాభ్యాంప్రతిశ్యాయంనివారయేత్ ॥ 45
అగ్నిమాంద్యంజయేత్కాంతేపిప్పలీమధుసంయుతమ్ ।
కాసంక్షయంసితాయుక్తంనాశయేద్విషమజ్వరాన్ ॥ 46
లవంగతిజకర్పూరైర్వీర్యస్తంభాయతాలకమ్ ।
గోక్షీరేణయుతంసేవేత్ వీర్యవృద్ధ్యైఘటస్తనీ ॥ 47

తా॥ హరితాళభస్మమును తిప్పతీగచూర్ణముతోగాని తిప్పతీగ కషాయముతోగానిసేవించిన "చక్రపాణియగువిష్ణువు అసురులనశింపజేయు భంగి" వాతరక్తము కుష్ఠువు ఈరోగములను నశింపజేసును. మఱియు తాళకభస్మమును పసుపుచూర్ణముతో సేవించినరక్తదోషము తాంబూలముతో సేవించిన క్షయరోగము సింధుఫలముతో సేవించినజలోదరరోగము గుమ్మడిస్వరసముతో సేవించిన దురద ఉపదంశము భగందరము విసర్పము మండలకుష్టువు వాతరక్తము విస్ఫోటకము ఈరోగములుహరించును. మఱియుహరితాళభస్మమును పంచదారతో సేవించిన పాండువు క్షయము జ్వరము ఈరోగములుహరించును. అయితే దీనియందు ఆవుపాలు పంచదార వీనితో అన్నమును పథ్యముగభుజింపవలయును. అధికముగ ఆహారమును భుజింపగూడదు. ఉదకమును స్వల్పముగా పానముచేయవలయును. ఆవుపాలతో లప్సికయనుదానిని పానముచేసి కలకండనుభక్షింపవలయును. సాయంకాలమునందు లవణములేకుండుకృసరమును భక్షింపవలయును. స్త్రీసంభోగమును వర్జింపవలయు. రాత్రియందు ధన్వంతరినిస్మరింపుచునిద్రించవలయును. ఈతాళకభస్మమును వాతరోగము శూల నూతికారోగము వీనియందు అల్లపురసముతో భక్షించి నేతితోడ కృసరమునుగాని ఆవుపాలతో అన్నమునుగాని పథ్యముగభుజించవలయును. ఈఔషధమును భుజించినపిదప రోగికి విశేషదప్పికలిగియుండినను 2 ముహూర్తములవరకు జలపానముచేయంజనదు. ఈభస్మమునుకాచి చల్లార్చిన ఆవుపాలతోడసేవించిన శక్తిలేకుండుపురుషునికి పగాశక్తికలుగును. సన్నిపాతము వాత

గుల్మము అర్ధాంగవాతము ఇవిహరించును. దుర్బలుడుగనుండువాడు బలముకలుగుటకై, జాజికాయతో ఈభస్మమును సేవింపవలయును. వసుపుచూర్ణముతో సేవించిన రక్తపిత్త రోగమునశించును. తమలపాకుతో సేవించిన వీర్య స్తంభముకలుగును. కరక్కాయతో సేవించినఊర్ధ్వశ్వాసము శొంఠితో సేవించిన ఆలస్యము త్రిసుగంధములతో సేవించిన నోటిదుర్గంధము బస్తిమూత్రముతో సేవించిన జలోదరరోగము తులసిరసముతో సేవించినప్రమేహము జాపత్రి కుంకుమపుష్పవీనితో సేవించిన పీనసరోగము పిప్పలిచూర్ణము తేనె వీనితో సేవించిన అగ్నిమాంద్యము ఖండశర్కరతో సేవించిన కాసము క్షయము విషమజ్వరములు ఇవిహరించును. ఈభస్మమును వీర్య స్తంభముకొఱకు లవంగము లజ కర్పూరమువీనితోడను వీర్యవృద్ధికొఱకు ఆవుపాలతోడను సేవింపవలయు.

నీలాంజనవిధి.

శ్లో॥ జంబీరస్యాంబునాభావ్యంనీలాంజనమథాతపే ।
శోషయేచ్ఛదినైకేనశుద్ధిమాయాతినిశ్చితమ్ ॥ 48

తా॥ నీలాంజనమును చూర్ణముచేసి దానిని నిమ్మపండ్లరసములోభావనచేసి 1 దినము ఎండలో నెండించిన శుద్ధియగును.

మఱియొకవిధమైననీలాంజనశుద్ధి.

శ్లో॥ సౌవీరంకాంజికేస్విన్నంయామైకేనవిశుధ్యతి॥ 48½

తా॥ నీలాంజనమును కాంజికములో 1 యామము డోలాయంత్రమునందు పాకము చేసిన శుద్ధంబగును.

నీలాంజనగుణానుపానములు.

శ్లో॥ సౌవీరంశీతలంగ్రాహిచక్షుష్యంమధురంస్మృతమ్ ॥ 49
సిధ్మానంక్షయపిత్తాస్రకఫంహంతివిశేషతః ।
నీలాంజనమతీసారంగ్రహణీమపినాశయేత్ ॥ 50
కాశ్మీరనాగఫేనాభ్యామరవిందవిలోచనే ।
సమంస్యాత్పారదంనాగంద్వయోస్తుల్యమథాంజనమ్ ।
శుద్ధకర్పూరకంబాలేపారదాత్పంచమాంశకమ్ ॥ 51
విమర్ద్యఖల్వకేసమ్యగుంజయేన్నేత్రయుగ్మకే ।
నేత్రదోషవిముక్తస్సన్సుఖంసౌందర్యమాప్నుయాత్ ॥ 52

సౌవీరంసైంధవంకుష్ఠంబీజాన్యేడగజస్యచ ।
విడంగంసర్షపాన్పిష్ట్వాకాంజికేనప్రలేపయేత్ ॥ 53
సిధ్మానంమండలంకుష్ఠందద్రుమేవజగేత్క్షణాత్ ।
శర్కరాజ్యయుతంపిత్తంకఫంశుంఠ్యభయాగుడైః ॥ 54
నీలాంజనంకనకజం వరఖంవిశుద్ధంహాయ్యంగవేనసితామధు
నైకగుంజమ్ । ఖాదేన్నరఃక్షయసపీడితఆశుకాంతేకాంతింల
భేతవిపులంబలమంబుజాక్షీ ॥ 55

తా॥ సౌవీరాంజనము శీతలముగ మలమును బంధించునదిగ కంటికి మేలుచేయు నదిగ మధురముగనుండును సిధ్మరోగము క్షయము పిత్తము రక్తము కఫము ఈరోగములను నిశ్శేషముగపోగొట్టును. తామరపువ్వువంటి నేత్రములుగల ఓప్రియురాలా! నాగకేసరములు అభిని వీనితోడ నీలాంజనమును సేవించిన అతిసారము గ్రహణియీ రోగములనుహరింపజేసును. శుద్ధిచేసిన పాదరసము సీసము ఇవిసమభాగములు. ఈ రెంటికిసమము సౌవీరాంజనము పాదరసములో 5 వ భాగము శుద్ధకర్పూరము వీని నన్నిటిని ఖల్వములోవైచి చక్కగమర్దించి నేత్రములకంజనము వేసికొనిన నేత్రరోగము లన్నియునివర్తించుటయేగాక ముఖమునకు మంచికాంతికలుగును. నీలాంజనము సైంధవలవణము చెంగల్వకోష్టు తగరిశెవిత్తులు వాయువిడంగములు ఆవాలు వీటినికాంజికముతోనూరి లేపనముచేసిన సిధ్మము మండలకుష్ఠము దద్రురోగము ఇవి శీఘ్రము గహరించును. శర్కర నెయ్యి వీనితో నీలాంజనము సేవించిన పిత్తరోగమునివర్తించును. శొంటి కరక్కాయ బెల్లము వీనితోడసేవించిన కఫరోగముహరించును. నీలాంజనముశుద్ధస్వర్ణభస్మము వీనినిఒకటిగాచేర్చివెన్న శర్కర తేనె వీనితోడగురిగింజప్రమాణముభక్షించిన క్షయరోగముగలవానికి రోగమునివర్తించి శరీరమునకువిశేషబలము కాంతి కలుగు.

అభ్రకవిధి.

శ్లో॥ శ్వేతంకృష్ణంతథాపీతంధూమ్రవర్ణంక్రమాత్త్రిధా ।
బ్రాహ్మణంక్షత్రియంవైశ్యంశూద్రంప్రాహుర్భిషగ్వరాః॥ 56
కృష్ణేహేమగుణాన్ప్రాహుః శ్వేతేరౌప్యగుణానపి ।
పీతేతామ్రారవంగాదిగుణాన్ధూమ్రంనిరర్థకమ్ ॥ 57

తా॥ శ్వేతము కృష్ణము పీతము ధూమ్రము అని అభ్రకము 4 విధములుగనుండును. మఱియు పైశ్వేతాద్యభ్రకములు యథాక్రమముగ బ్రాహ్మణ క్షత్రియ వైశ్యశూద్రవర్ణములుగలవిగనుండును. కృష్ణాభ్రకమునందు స్వర్ణములు శ్వేతాభ్రక

మునందు రజతగుణములు పీతాభ్రకమునందు తామ్రవంగాది గుణంబులుకలిగియుండును. ధూమ్రాభ్రకము ప్రయోజనరహితమైనదని వైద్యశ్రేష్ఠులు వచింపుచున్నారు.

మఱియొకవిధమైన అభ్రకభేదములు.

శ్లో॥ నాగంభేకంపినాకాఖ్యంవజ్రమభ్రంచతుర్విధమ్ ।
నాగమగ్నౌసుసంతప్తంఫూత్కారంకురుతేభృశమ్ ॥ 58
భేకాహ్వందార్దురంశబ్దంపినాకంవళవిస్ఫృతిమ్ ।
వజ్రమేవవరంతేషాంవికారంనయతోవ్రజేత్ ॥ 59
గృహ్ణీయాచ్ఛతశోవజ్రంజరావ్యాధివినాశనమ్ ॥ 59½

తా॥ నాగము భేకము పినాకము వజ్రము అనిఅభ్రకము 4 విధంబులుగనుండును. నాగమను అభ్రకమును నిప్పులోకాచిన (ఫూ)అనుశబ్దము జనించును. భేకమను అభ్రకమునుకాచిన కప్పవలెకూయును. పినాకమను అభ్రకమును కాచినవదివిశాలంబుగనగును. వజ్రాభ్రకమును నిప్పులోకాచినవికారమేమియు లేకుండును. కావునవజ్రమను అభ్రకమునువైద్యులుగ్రహింపవలయును. ఇది మునలితనము వ్యాధులువీనిని పోగొట్టును.

అభ్రకదోషతచ్ఛుద్ధి.

శ్లో॥ కఫవాతకరంచాభ్రమశుద్ధంమృత్యుగంస్మృతమ్ ॥ 60
తస్మాద్విశోధనంవక్ష్యేవిశేషామయనాశనమ్ ।
గగనంవహ్నిసంతప్తంగవాంక్షీరేవినిఃక్షిపేత్ ॥ 61
భిన్నపత్రంతతఃకుర్యాత్తండులీయామ్లయోర్ద్రవైః ।
భావయేదష్టయామాంతమేవమభ్రంవిశుధ్యతి॥ 62

తా॥ శుద్ధిచేయబడని అభ్రకము కపవాతరోగములను మరణమునుకలుగజేసును. కావున అభ్రకములోనుండు దోషమును పోగొట్టునట్టి శుద్ధిక్రమంబునువచించెద:— అభ్రకమును నిప్పులోచక్కగాకాల్చి ఆవుపాలలోముంచి రేకులురేకులుగాచేసి ఆరేకులను పులికడుగు చింతపండుగుజ్జు వీనిలోప్రత్యేకప్రత్యేకము 8 ఝాములువరకునానబెట్టిన శుద్ధంబగును.

ధాన్యాభ్రకము.

శ్లో॥ పశ్చాత్కాంజికసంపిష్టంకంబళేవ్రీహిసంయుతమ్ ।
బధ్వాసమ్మర్దయేద్గాఢంమృద్భాండేకాంజికాన్వితే ॥ 63

మర్దనాద్వ్యగ్గళీత్వాత్తేధాన్యాభ్రంతంవిదుర్బుధాః ।
అథవాబదరక్వాథేనిక్షిప్తంవహ్నితాపితమ్ ॥ 64
మర్దితంసుదృఢంశుష్కంధాన్యాభ్రాదతిరిచ్యతే ॥ 64½

తా॥ శుద్ధిజేసిన అభ్రకమును పులికడుగులోచక్కగనూరి దానికి 4 వ భాగ మువడ్లనుచేర్చి కంబళిలోమూటగట్టి మట్టికుండలోపులికడుగును నిండించిదానిలో నా మూటనునిచి చేతితోచక్కగామర్దింపవలయును. పిదపఆకుండలోనుండు పులికడుగును క్రిందబోసి కుండలోఅడుగున చేరియుండు అభ్రకమును యెత్తుకొనవలయును. దానిని ధాన్యాభ్రకమనివైద్యశ్రేష్ఠులు వచింపుచున్నారు. మఱియు శుద్ధమైనఅభ్రకమునునిప్పులో కాల్చి రేగుపండ్లకషాయములోనుంచి చక్కగామర్దించి బిళ్లచేసియెండనెండించిన నది ధాన్యాభ్రకమునకంటె మిగులశ్రేష్ఠంబుగనుండును.

అభ్రకమారణము.

శ్లో॥ అర్కక్షీరేణసంపిష్టమభ్రకంగోళకీకృతమ్ ॥ 65
సంవేష్ట్యార్కదళైఃపశ్చాత్సంపుటస్సన్నిరోధితమ్ ।
పుటేద్గజపుటేనైవంసప్తవారాన్ప్రయత్నతః ॥ 66
కపర్దినోజటాక్వాథైరేవంకృత్వాపుటత్రయమ్ ।
రక్తవర్ణంభవేదభ్రంసర్వకార్యేషుయోజయేత్ ॥ 67

తా॥ శుద్ధిజేసినఅభ్రకమును జిల్లేడుపాలతోనూరి బిళ్లచేసి ఆబిళ్లకు జిల్లేడాకులు చుట్టి చీలమన్నుచేసి గజపుటంబిడవలయును. ఇటుల 7 పర్యాయములుచేసి పిదపమఱ్ఱి యూడలకషాయముతోనూరి గజపుటంబిడవలయు. ఇటుల 3 పర్యాయములు గజ పుటంబిడిన ఆ అభ్రకము రక్తవర్ణముగలదిగనగును. దీనిని సర్వకార్యములయం దుపయోగించవచ్చును.

మఱియొకవిధమైన అభ్రకమారణము.

శ్లో॥ ముస్తాశుంఠ్యోఃపృథగ్భాగంషడ్భాగంశుద్ధమభ్రకమ్।
కాంజికాగ్నిరసైర్ఘస్రంమర్దితంపుటితంపునః ॥ 68
మర్దయేత్త్రిఫలాక్వాథైనైవందత్వాపుటత్రయమ్ ।
బలానీరైశ్చగోమూత్రైర్ముసలీసూరణద్రవైః ॥ 69
సురసాస్వరసైరమ్యైపృథగ్దత్వాపుటత్రయమ్ ।
గగనంసుమృతంరక్తంశుభ్రంరమ్యమిదంభవేత్ ॥ 70

తా॥ టంకణము స్తులు 1 భాగము శొంఠి 1 భాగము శుద్ధిచేసినఅభ్రకము 8 భాగములు వీటిని కాంజికము చిత్రమూలరసము వీనియందు 1 దినము చక్కగామర్దించి బిళ్లచేసి ప్రమిదెలోనునిచి పైన ప్రమిదమూసిచీలమన్నుచేసి పుటమువే యవలయును. దానినియెత్తి మరల త్రిఫలకషాయములోమర్దించి చీలమన్నుజేసి ప్రత్యేక ప్రత్యేకముగా 3 గజపుటములు వేయవలయును. మరల దానిని యెత్తి ముత్తవపులగ కషాయము గోమూత్రము నేలతాడిగడ్డరసము కందగడ్డరసము తులసిరసము వీనిలో ప్రత్యేక ప్రత్యేకముగమర్దించి ప్రత్యేక ప్రత్యేకముగా 3 పుటములువేయవలయును. ఇటులచేసిన అభ్రకముచక్కగ భస్మంబై రక్తవర్ణముగనగును.

ఇంకొకవిధమైన అభ్రకమారణము.

శ్లో॥ వజ్రీక్షీరై రర్కదుగ్ధై ర్ధేనుమూత్రై ర్బలాజలైః ।
బ్రాహ్మీమ్రరుదంతీస్వరసై ర్వాసాగ్నిశాల్మలీద్రవైః ॥ 71
కూశ్మాండస్వరసై రేనందాడిమీసలిలై స్తథా । *
వరాకాష్ఠేనగోజిహ్వాసలిలై రమృతాద్రవైః ॥ 72
జాతీగోక్షురమేఘనాంకషాయైర్బర్బరీద్రవైః ।
శంఖపుష్పీస్వరసై ర్ద్రాక్షారసై ర్యామలకై రసైః ॥ 73
రాక్షసీతులసీముండివిశాలాసలిలై రపి ।
విదారీలతికాభృంగీమదాకాష్ఠైః పృథక్పృథక్ ॥ 74
సేతికాతపనకాష్ఠై ర్గుగ్రగింధాశ్శృతై రపి ।
సప్తకృత్వోవిశాలాక్షి పాచయేదభ్రకంతతః ॥ 75
వటారోహాకషాయేణకుద్రుమస్వరసై స్తథా ।
కపిత్థస్యాబ్లికాయాశ్చఫలోద్భవరసేనచ ॥ 76
పృథగ్వింశపుటై రేవంపాచయేద్గగనంతతః ।
నింబూకస్వరసైఃపంచదశకృత్వోవిపాచయేత్ ॥ 77
తత్సంఖ్యాకైః పుటై రేవంగుడదుగ్ధవిమిశ్రితమ్ ।
గవాందధియుతంతద్వద్ఘృతఖండవిమిశ్రితమ్॥ 78
పాచయేదభ్రకంశుద్ధంరమ్యంరక్తతరంభవేత్ ।
చంద్రికారహితంశుద్ధమశుద్ధంస్యాత్తదన్వితమ్ ॥ 79

పుటాన్యేవం సహస్రాణి భిషగ్బుధ్యా ప్రదాపయేత్ ।
అథవా కన్యకా ద్రావైః పుటేద్వా రసహస్రకమ్ ॥ 80

తా॥ జెముడుపాలు జిల్లేడుపాలు గోమూత్రము ముత్తవపులగపు కషాయము మండూకబ్రహ్మిరసము రుదంతిరసము అడ్డసరరసము చిత్రమూలరసము బూరుగరసము ఉమ్మెత్తరసము దానిమ్మరసము త్రిఫలాకషాయము బరికెంకరసము తిప్పతీగెరసము జాజికషాయము పల్లేరుకషాయము తుంగముస్తలకషాయము భార్జిరసము పద్మపుతీగెరసము ద్రాక్షరసము ముల్లంగిరసము బలురక్కసిరసము తులసిరసము బోడతరరసము పాపరిరసము నేలగుమ్మడుగడ్డ కషాయము గుంటగలగరరసము మదాకషాయము జీడిగింజలకషాయము వెల్లుల్లికషాయము వీనిలో ఒక్కొక మూలికా రసమునందు నూరి పుటము వేయవలయును. ఇటుల 7 మార్లు నూరి పుటంబిడవలయును. ఈ ప్రకారము పైచెప్పిన ఓషధులలో ప్రత్యేకము ఏడేసి మార్లు నూరి ఏడేసిమార్లు పుటము వేయవలయును. పిదప మఱ్ఱియూడలకషాయములో నూరి పుటము వేయవలయు. ఇటుల 20 పర్యాయములు పుటము వేయవలయును. ఈప్రకారము తెల్లలొద్దుగురసము వెలగపండురసము చింతపండురసము వీనిలో ప్రత్యేక ప్రత్యేకము 20 మార్లు పుటంబిడవలయును. పిదప నిమ్మపండ్లరసములో నూరి పుటము వేయవలయు. ఇటుల 15 పుటములు వేయవలయు. ఈప్రకారముగానే బెల్లము పాలు వీనిలోను ఆవుపెరుగులోను నెయ్యి ఖండశర్కర వీనిలోను 15 పుటంబులిడవలయును. ఇటుల 1000 పుటములు వేశిన అభ్రకము చంద్రికలేనిదిగ శుద్ధముగ మిగులరక్తవర్ణముతోగూడి వదిగనుండు భస్మంబగును. చంద్రికతో (అనగా తళుకులతో)గూడియుండిన వదిశుద్ధముకాదు. మఱియు నీయభ్రకమును కలుబంద రసములో నూరి 1000 పుటంబులిడిన శుద్ధభస్మంబగును.

అభ్రక భస్మగుణము.

శ్లో॥ వాతపిత్తకఫాన్మేహాకుష్ఠశ్వాసవిషభ్రమాన్ ।
గుల్మకాసక్షతక్షీణగ్రహణీపాండుకామలాః ॥ 81
భగందరాదికాన్ హన్యాద్గర్భం కామబలప్రదమ్ ॥ 81½

తా॥ అభ్రకభస్మము వాతము పిత్తము కఫము ప్రమేహము కుష్ఠువు శ్వాసము విషము భ్రమము గుల్మము కాసము క్షతక్షయము గ్రహణి పాండు కామిలా భగందరము మొదలగు రోగములను పోగొట్టును వీర్యవృద్ధి బలము వీటిని కలుగజేయును.

అపక్వఅభ్రికభస్మదోషములు.

శ్లో॥ అపక్వమభ్రికంయత్స్యాత్తథాచంద్రికయాన్వితమ్ ॥ 82
కరోతివివిధాన్ రోగాన్ ప్రాణానపిచనాశయేత్ ॥ 82½

తా॥ అపక్వమైన అభ్రకభస్మము చంద్రికతోగూడియుండును. దీనిని సేవించిన నానావిధరోగములు కలుగుటయేగాక ప్రాణహాని సయితముకలుగును.

అపక్వఅభ్రికదోషశాంతి.

శ్లో॥ పిష్ట్వాంబునాపిబేత్కాంతేధాత్రీఫలమతంద్రితః ॥ 83
అపక్వాభ్రవికారేణముక్తస్స్యాద్దివసత్రయైః ॥ 83½

తా॥ ఉసిరికెపండును ఉదకములోనూరి 3 దినములుసేవించిన అపక్వభస్మ సేవనవలనజనించిన రోగములన్నియు నివర్తించి సుఖముకలుగును.

అభ్రికభస్మప్రమాణము.

శ్లో॥ గుంజైకంవాద్విగుంజంవాత్రిగుంజంగగనంనరః ॥ 84
గుంజాచతుష్టయంవాపిభక్షయేద్రోగశాంతయే ॥ 84½

తా॥ శుద్ధమైన అభ్రకభస్మమును 1 లేక 2 లేక 3 లేక 4 గురిగింజలంత ప్రమాణము రోగబలానగుణముగా అనుపానములతోడ సేవింపవలయు.

అభ్రిక భస్మానుపానములు.

శ్లో॥ మధుపిప్పలిసంయుక్తంకాసంశ్వాసంవిషంభ్రిమమ్ ॥ 85
నాశయేత్క్రమలాంగుల్మంపాంశుసంగ్రహణీమపి ।
కఫంక్షయంప్రమేహంచలలనోత్తమభూషణే ॥ 86
వాతపిత్తకఫాన్కుష్ఠంజీర్ణజ్వరమరోచకమ్ ।
విడంగత్ర్యూషణైర్యుక్తంవల్లమభ్రింనిషేవితమ్ ॥ 87
పాండుసంగ్రహణీశూలక్షయశ్వాసారుచిప్రణుత్ ।
తథామకుష్ఠమందాగ్నికోష్ఠరుక్కాసమేహనుత్ ॥ 88
నవకంజవిశాలాక్షిశుక్రబుద్ధివివర్ధనమ్ ।
శిలాజతుకణాచూర్ణమాక్షికైస్సర్వమేహనుత్ ॥ 89
క్షయంస్వర్ణాన్వితంహంతిధాతువృద్ధింకరోతిచ ।
కాయస్థాగుడసంయుక్తంవాతలోహితకంజయేత్ ॥ 90

రక్తపిత్తంనిహంత్యభ్రింద్రావిడీసితయాన్వితమ్ ।
త్రికటుత్రిఫలాత్రిసుగంధసితాగజకేసరమాక్షికసంయుతఖం ।
ద్యుతిపాండుగదంక్షయముత్పలలోచనిసత్పథగాగ్రసరేలలనే ॥
భూధాత్రీశర్కరావ్యాళదంష్ట్రైలాక్షీరసంయుతమ్ ।
మూత్రకృచ్ఛ్రింప్రమేహంచహంత్యభ్రింనవయువ్వనే ॥ 92
సితోపలామృతాసత్వయుక్తంమేహగణంజయేత్ ।
మధ్వాజ్యవ్యాఘ్రరజోయుక్తంవీర్యకృన్నేత్రరోగహృత్ ॥ 93
అరుష్కరయుతంహన్యాదర్శాంసివివిధానిచ ।
ధాతుస్తంభకరంభంగాసంయుతంమధురస్వరే ॥ 94
భార్గీపౌష్కరవిశ్వాశ్వగంధామధ్వన్వితంజయేత్ ।
వాతంకట్ఫలపాంచాలీమధుయుక్తంకఫామయమ్॥ 95
సర్వక్షారయుతంవహ్నిందీపయే దళికుంతలే ।
మూత్రకృచ్ఛ్రంతథామూత్రాఘాతకంఘాతయేద్ధ్రువమ్ ॥
లవంగమధుసంయుక్తంశుక్రవృద్ధిప్రదంప్రియే।
గోదుగ్ధశర్కరాయుక్తంపిత్తాతంకప్రణాశనమ్ ॥ 97
అన్యాన్రోగాన్జయేద్యుక్త్యాగగనేనభిషగ్వరః ।
నిశ్చయంమృగశాబాక్షిప్రియే ప్రాణకుమారికే॥ 98

తా॥ కాంతోత్తమురాలైన ఓప్రియురాలా! అభ్రకభస్మమును పిప్పలి చూర్ణము తేనె వీనితోడసేవించిన కాసము శ్వాసము విషము భ్రమము కామిలా గుల్మము పాండువు గ్రహణీరోగము కఫము క్షయము ప్రమేహము వాతము పిత్తము కఫము కుష్ఠువు జీర్ణజ్వరము అరోచకము ఈ రోగములు హరించును. సద్యోవికసితతామరరసపుష్పమువంటి నేత్రములుగల ఓప్రియురాలా! వాయువిడంగములు శొంఠి పిప్పళ్లు మిరియాలు వీనిచూర్ణముతోడ శుద్ధాభ్రకభస్మంబును వల్లప్రమాణము సేవించిన పాండువు గ్రహణి శూల క్షయము శ్వాసము అరుచి అజీర్ణము కుష్ఠువు అగ్నిమాంద్యము కోష్ఠరోగము కాసము ప్రమేహము ఈరోగములుహరించును. శుక్రవృద్ధి బుద్ధివృద్ధి కలుగును. శిలాజిత్తు పిప్పలిచూర్ణము తేనెవీటితోడఅభ్రకభస్మమునుసేవించిన ప్రమేహరోగములన్నియునివర్తించును. స్వర్ణభస్మముతో సేవించినక్షయరోగములు నివర్తించును. ధాతుపుష్టికలుగును. అభ్రకభస్మమును బెల్లము కరక్కాయచూర్ణము వీనితో నిప్పిం

చిన వాతరక్తము ఏలకులు శర్కరవీనితోనిప్పించిన రక్తపిత్తము ఇవి హరించును. త్రికటుకములు త్రిఫలములు త్రిసుగంధములు నాగకేసరములు వీటిచూర్ణము తేనె వీనితోడఅభ్రకభస్మమునిప్పించిన పాండురోగము క్షయరోగముహరించును. నేలయుసి రిక శర్కర పల్లేరు ఏలకులు వీటిచూర్ణము ఆవుపాలు వీనితో అభ్రకభస్మము నిప్పించిన మూత్రకృచ్ఛ్రము ప్రమేహము హరించును తిప్పసత్తుఖండశర్కర వీటిచూర్ణముతో అభ్రకభస్మమునిప్పించిన ప్రమేహములన్నియు నివర్తించును. త్రిఫలచూర్ణము తేనె ఆవునెయ్యి వీనితో సేవించిన వీర్యవృద్ధికలుగును. నేత్రరోగములుహరించును. జీడిగింజల తోనిప్పించిన అనేకవిధములగు అర్శోరోగములుహరించును. గంజాయిఆకుతోనిప్పించిన వీర్యస్తంభనముకలుగును. గంటుభారంగి పుష్కరమూలము శొంఠి పెన్నేరుగడ్డ వీని చూర్ణము తేనె వీనితో నభ్రకభస్మమునిప్పించిన వాతరోగమునివర్తించును. శేకుచూర్ణ ముపిప్పళ్లచూర్ణము తేనె వీటితోనిప్పించిన కఫరోగములన్నియు నివర్తించును. యవక్షార ముమొదలగు క్షారములతోనిప్పించిన మూత్రకృచ్ఛ్రము అగ్నిమాంద్యము మూత్రాఘా తము ఇవినిస్సంశయముగహరించును. మఱియు నభ్రకభస్మమును లవంగము తేనె వీని తోనిప్పించిన శుక్రవృద్ధికలుగును. ఆవుపాలు శర్కరవీనితోనిప్పించిన పిత్తరోగము నిన్నియు హరించును. లేడినేత్రములవంటి నేత్రములుగల ప్రాణసఖీ! ఇతరరోగముల యందును బుద్ధిమంతుడగువైద్యశ్రేష్ఠుడు అభ్రకభస్మమును ఆయారోగములకు తగిన యనుపానములతో యుక్తిచే నిప్పించవలయును.

మనశ్శిలాశుద్ధి.

శ్లో॥ అజామూత్రేశిలాపాచ్యాదోళకేదివసత్రయమ్ ।
తప్తపాత్రేతతఃపాచ్యాషష్ణైకంచవిశుద్ధ్యతి ॥ 99

తా॥ మనోశిలను గొఱ్ఱెమూత్రములో డోలాయంత్రమునందు 3 దినములు వండి దానినెత్తి కాచబడిన మట్టిచిప్పలో క్షణకాలము వేసిన శుద్ధియగును.

మఱియొకవిధమైన మనశ్శిలాశుద్ధి.

శ్లో॥ శృంగబేరస్యతోయేనాగస్తిపత్రాంబునాథవా,
సప్తకృత్వఃపృథగ్భావ్యామనోహ్వాశుద్ధిమృచ్ఛతి ॥ 100

తా॥ అల్లపురసములోగాని అవిశియాకు రసములోగాని 7 పర్యాయములు ద్భిభావనజేసిన మనశ్శిలశుద్ధియగును.

ఇంకొకవిధమైన మనశ్శిలాశుద్ధి.

శ్లో॥ గవాంతక్రేణయామైకంమర్దనాచ్ఛుభఖల్వకే ।
నాగమాతావిశుద్ధాస్యాత్ శుద్ధచిత్తేవరాంగనే ॥ 101

తా॥ కపటరహితమైన అంతరంగము గల ఓప్రియురాలా! మనోశిలను శుద్ధమైన ఖల్వములోవైచి ఆవుమజ్జిగతో 1 ఝామును మర్దించిన మనశ్శిలశుద్ధియగును.

మనశ్శిలాగుణము.

శ్లో॥ జ్వరంనేత్రామయంశ్వాసంకాసంభూతభయంకఫమ్।
కృచ్ఛ్రవిషంమనోగుప్తాహంతికుష్ఠాదికామయాన్ ॥ 102

తా॥ శుద్ధిజేసినమణిశిల జ్వరము నేత్రరోగము శ్వాసము కాసము భూతపీడ కఫరోగము మూత్రకృచ్ఛ్రము విషము కుష్ఠము మొదలగు రోగములను పోగొట్టును.

మనశ్శిలానుపానములు.

శ్లో॥ పిప్పలీనిమ్బఫలాభ్యాంశిలావిమర్ద్యాసుకేరివాల్లరసైః ।
గుటికాజ్వరామయఘ్నీత్రిదోషభూతజ్వరంనిహంత్యేవ॥ 103
శిలాయాద్విగుణంశంఖమర్ధంమారీచకంరజః ।
సైంధవంస్యాచ్ఛతుర్థాంశఃచూర్ణంనేత్రగదావహామ్ ॥ 104
శుక్రంతిమిరకంహంతిమాక్షికేనచపిచ్చటం ।
అర్బుదందధితోయేనకంజాక్షిప్రమదోత్తమే ॥ 105
కణామరిచసంయుక్తాశిలాపిష్టాంబునాంజితా।
భూతావేశహరానేత్రేసన్నిపాతజ్వరాపహా ॥ 106
భార్గీవిశ్వాన్వితంశ్వాసంవిషంస్వర్ణసమన్వితమ్ ।
వాసకిస్వరసవ్యోక్తైఃకఫంకాసంజయేచ్ఛిలా ॥ 107
శిలైలాగుడకాసీసగృహధూమాబ్దసర్జకైః ।
సర్వోషధిరోచనైస్తైలపఃసక్షపస్నేహసంయుతః ॥ 108
కలాసంకటభంగద్రుమంకుష్ఠంపామాంభగందరమ్ ।
ఇంద్రలుప్తమధార్శాంసిహన్యాదేవపృణామియమ్ ॥ 109

తా॥ పిప్పళ్లు నిమ్మపండు వీనితోడ శుద్ధిజేసినమనశ్శిలను సుకేరివాలరసములో మర్దించి సెనగగింజప్రమాణము గుటికలుజేసి దానిని సేవించిన జ్వరములు సన్నిపాతజ్వర

ములు భూతజ్వరము హరించును. శుద్ధిజేసిన మనశ్శిల 1 భాగము శంఖభస్మము 2 భాగములు మనశ్శిలకర్ధభాగము మిరియాలచూర్ణము మిరియాలచూర్ణమున కర్ధభాగము సైంధవలవణము యిటులవీనినన్నిటిని సన్నగచూర్ణముజేసి దానిని తేనెలోకలిపి అంజనము వేసిన శుక్రరోగము తిమిరరోగము పిచ్చటము ఈనేత్రరోగములు నశించును పెరుగుమీది నీళ్లతో పైచూర్ణమును కలిపి అంజనము వేసిన అర్బుదరోగము హరించును. పిప్పళ్లు మిరియాలు శుద్ధిజేసినమణిశిల వీటిని సమభాగముగా గ్రహించి వుదకములో నూరిదానిని కంటికంజనము వేసిన భూతపీడ సన్నిపాతజ్వరము నివర్తించును. గంటుభారంగి శొంఠివీటిచూర్ణముతో నిప్పించిన శ్వాసరోగము స్వర్ణభస్మముతో నిప్పించిన విషపీడ అడ్డసరపురసము త్రికటుకచూర్ణము వీటితో నిప్పించిన కఫము కాసము ఈరోగములు హరించును. మనోశిల ఏలకులు మద్దిచెక్క కాసీసము కరుధూపము తుంగముస్తెలు వేగిసపట్ట లొద్దుగుచెక్క గోరోచనము వీటినిచూర్ణముజేసి ఆవనూనెలో కలిపి లేపనముజేసిన కిలాసము కిటభము దద్రుకుష్ఠము దురద భగందరము ఇంద్రలుప్తము అర్శోరోగములు యివి నివర్తించును.

అశుద్ధమనశ్శిలా దోషము తచ్ఛాంతి.

శ్లో॥ అశుద్ధాకునటీకుర్యాద్వాంతిభ్రాంత్యాదికాన్గదాన్ ।
తచ్ఛాంత్యై త్రిదినంపీత్వామధుక్షీరంవిశుద్ధ్యతి॥ 110

తా॥ శుద్ధిజేయబడని మనోశిల వాంతి భ్రాంతిమొదలగు అనేకరోగములను కలుగజేసును. తద్దోషశమనార్థంబై తేనె ఆవుపాలు వీటిని కలిపి 3 దినములు పానము చేయవలయును. యిటులజేసిన ఆరోగములన్నియు నివర్తించును.

కఫరిశుద్ధి.

శ్లో॥ రసకంనరమూత్రేణపాచయేద్దినసప్తకమ్ ।
డోళకేవాథగోమూత్రేశుద్ధిమాయాతిఖర్పరః ॥ 111

తా॥ కఫరిని మనుష్యమూత్రముతోగాని గోమూత్రముతోగాని డోలాయంత్రములో 7 దినములువండిన శుద్ధంబగును.

కఫరిగుణము.

శ్లో॥ రసగోహరతేరోగాన్రక్తదోషంగుదామయమ్ ।
జీర్ణజ్వరమతీసారంప్రదరాదిగదానపి ॥ 112

తా॥ శుద్ధిచేసిన కఫరి రక్తదోషము గుదరోగము జీర్ణజ్వరము అతిసారము ప్రదరరోగము మొదలగు యనేకరోగములను పోగొట్టును.

అశుద్ధకఫరిదోషము తచ్ఛాంతి.

శ్లో॥ అశుద్ధాద్రసకాదో్రగాజాయంతేచేత్కథంచన ।
గోమూత్రేణశమంయాంతిప్రకాశేనయథాతమః ॥ 113

తా॥ శుద్ధిచేయకుండు కఫరిని సేవించుటవలన అనేకరోగములు జనించును. గోమూత్రమును పానముచేసిన "సూర్యప్రకాశముచే నంధకారము నివర్తించు చందంబున" ఆరోగములు నివర్తించును.

కఫరి అనుపానములు.

శ్లో॥ ఏకాంశంమారిచంచూర్ణంద్వావంశౌరసకస్యచ ।
తద్వయోరష్టమాంశేననవనీతేనమర్దయేత్ ॥ 114
పశ్చాన్నింబుకనీరేణఘృతంయావన్నిగచ్ఛతి ।
మర్దయేచ్చతతఃకృత్వావటీంవల్లమితామియం ॥ 115
కణామాక్షికసంలీఢానాశయేద్విషమజ్వరాన్ ।
జ్వరంధాతుస్థితంఘోరమర్శాంసిప్రదరంతథా ॥ 116
జీర్ణజ్వరంనేత్రరోగంపిత్తార్తింరక్తవైకృతిమ్ ।
రక్తాతిసారకంహన్యాత్పథ్యేక్షీరోదనంహితమ్ ॥ 117

తా॥ మిరియాలచూర్ణము 1 భాగము శుద్ధిజేసిన కఫరి 2 భాగములు ఈరెంటికి 8 వ భాగము అవువెన్న వీనినొకటిగాచేర్చి చక్కగమర్దింప వలయును. పిదప దానిని నిమ్మపండ్లరసముతో నేతిసంబంధముపోవువరకు మర్దించి వల్లప్రమాణము గుటికలుచేసి దానిని పిప్పలిచూర్ణము తేనెవీనితోకలిపి నిప్పించిన విషమజ్వరము ధాతుగతజ్వరము అర్శస్సు ప్రదరము జీర్ణజ్వరము నేత్రరోగము పిత్తరోగము రక్తవికారము రక్తాతిసారము ఈరోగములుహరించును. దీనియందు అవుపాలతో అన్నమును పథ్యముగా భుజింపవలయును.

ద్వితీయాశ్వాసము ముగిసెను.

శ్రీరస్తు.

అనుపానతరంగిణి.

ఆంధ్రతాత్పర్యసహితము.

తృతీయాశ్వాసము.

రసోత్పత్తిక్రమము.

శ్లో॥ యదాదేవావిధింగత్వాతారకాసురపీడితాః ।
తదోవాచామరాన్బ్రహ్మశ్రుణుతాదితినందనాః ॥ 1
శివశుక్రోద్భవేనాయంమరిష్యతిరిపుర్హివామ్ ।
తదాదేవాస్సమాజగ్ముఃశంకరంలోకశంకరమ్ ॥ 2
వివాహంకారయామాసుఃపార్వత్యాసహసర్వజ్ఞేః ।
పశ్చాత్తయోర్గతఃకాలఃసురతంకుర్వతోర్మహాన్ ॥ 3
తదావహ్నింపురస్కృత్యదేవాజగ్ముస్త్రిలోచనమ్ ।
దృష్ట్వాతాన్వ్రీడితాదేవీహరంత్యక్త్వారతోత్సుకా ॥ 4
రేతోపతత్తదాభూమౌహస్తగృహీత్వాహుతాశనః ।
తేనతప్తఃపునఃక్షిప్త్వాబహుభూమ్యాంపృథక్పృథక్ ॥ 5
తత్రజాతోగసఃకాంతేకాంతాధరరసప్రియే ।
గౌరీశప్తఉదీచ్యాదిత్రిదిశాస్థానసంస్కృత్ ॥ 6
పశ్చిమాయాంతుయజ్జాతఃసరసస్సర్వసిద్ధిదః ।
ఏషోత్పత్తిస్సమాఖ్యాతారసస్యేశ్వరసస్యచ ॥ 7

తా॥ ఓప్రియురాలా! పూర్వకాలమునందు ఇంద్రాది దేవతలు తారకాసురునిచే పీడితులైబ్రహ్మసమీపమునకేగి తారకాసురునిచే చేయబడిన బాధలన్నియుచెప్పి తారకాసుర వధోపాయమును అడిగిరి. అప్పుడు బ్రహ్మదేవతలంజూచి పార్వతీపరమేశ్వరులయొక్క శుక్లమునకు జనించిన కుమారునిచే తారకాసురునికి మరణము కలుగునని చెప్పగా ఇంద్రాదిదేవతలు సర్వలోకమునకు సుఖమును కలుగజేయునట్టి పరమేశ్వరుని కడకుజేరి పార్వతీదేవిని పరమేశ్వరునికి వివాహముచేయించిరి. పిదప ఆపార్వతీపరమేశ్వరులు బహుకాలము సురతమునుచేయుచుండగా మరలనింద్రాదిదేవతలు అగ్ని

త్రునిముందిడుకొని సాక్షాత్పరమేశ్వర సమీపమునకేతెంచిరి. అప్పుడా దేవతలు పార్వతింజూచి లజ్జచేఈశ్వరునివదలి అవతలకిపోయెను. అపుడుపరమేశ్వరుని వీర్యము భూమియందుపడెను. దానినిఅగ్నిదేవుడు గ్రహించెను. ఆవీర్యముచేకాల్చబడిన శరీరముకలవాడై అగ్నిదేవుడు మరలనాలుకరీతిను నలుదిక్కులయందును భూమియందు విడిచెను. దానియందు రసముజనించినది. తూర్పు ఉత్తరము దక్షిణము ఈదిక్కులలోనుండు రసము పార్వతిచే శపింపబడినందువలన నది ప్రయోజనకారికాకపోయెను. పశ్చిమదిక్కునందుండురసము స్వాసిద్ధికరంబుగనుండును. ఇట్లు రసోత్పత్తిక్రమమును దెలుసుకొనవలయును.

పాదరస వర్ణభేదములు.

శ్లో॥ వర్ణభేదంప్రవక్ష్యామితంశృణుత్వంసమాహితా ।
శ్వేతోవిప్రోవిశాలాక్షిరక్తస్స్యాత్క్షత్రియఃప్రియే ॥ 8
పీతవర్ణోరసోవైశ్యశ్శ్యామశ్శూద్రోనిగంతతే ।
బ్రాహ్మణశ్శ్రేష్ఠస్తేషాంశోధితస్సర్వరోగహృత్ ॥ 9

తా॥ తుమ్మెదలవంటి ముంగురులుగల ఓప్రియురాలా! పాదరసము శ్వేతము రక్తము పీతము శ్యామము అని 4 విధములుగనుండును. వానిలో శ్వేతవర్ణముగలది బ్రాహ్మణజాతి రక్తవర్ణముగలది క్షత్రియజాతి పీతవర్ణముగలదివైశ్యజాతి శ్యామవర్ణముగలది శూద్రజాతి వీనిలో శ్వేతవర్ణముగల బ్రాహ్మణజాతి రసము మిగులశ్రేష్ఠంబు దీనిని శుద్ధజేసిన సకలసర్వరోగములను హరించును.

పాదరసదోషంబులు.

శ్లో॥ నాగోవంగోగ్నిచాంచల్యమసహ్యాగ్నిర్విషంమలమ్ ।
గిరిశ్చైతేమహాదోషాఃరసేశుద్ధేవదంతిహి ॥ 10

తా॥ నాగము వంగము అగ్నిపైవేసిన చలించుట అసహ్యాగ్ని విషము మలము గిరి ఈ మహాదోషములు శుద్ధిచేయకుండు పాదరసములో స్వభావముగాయుండును.

అశుద్ధరససేవనాదోషంబులు.

శ్లో॥ అశుద్ధోజడతాంకుష్ఠదాహంవీర్యప్రణాశనమ్ ।
మూర్ఛాంస్ఫోటంచమృత్యుంచక్రమాత్కుర్యాన్నమైరసః ॥

తా॥ శుద్ధిచేయకుండు పాదరసము నాగదోషముచే జడత్వమును; వంగదోషముచే కుష్ఠరోగమును అగ్నిచాంచల్యముచే విశేషతాపమును అసహ్యాగ్నిచే వీర్య

వాళమును విషముచేయూర్ఛను మలముచేస్ఫోటకమును పర్వతముచే మరణమును యథాక్రమముగ కలుగజేసును.

రసశుద్ధి.

శ్లో॥ దరదంనింబునీరేణదినమేకంవిమర్దయేత్ ।
ఊర్ధ్వపాతనకేయంత్రేవహ్నిందత్వాత్రియామకమ్॥ 12
స్వాంగశీతంసముద్ధృత్యలగ్నమూర్ధ్వంరసంనయేత్ ।
పునర్బింబస్యనింబోర్వారసైర్యామంవిమర్దితః ॥ 13
కంచుకైర్నాగవంగాద్యైర్ముక్తస్స్యాత్పారదోత్తమః॥ 13½

తా॥ ఇంగిలీకమును నింబరసముచే 1 దినముమర్దించి ఊర్ధ్వ పాతనయంత్రమునందునిచి 3 ఝాములువండి స్వాంగశీతలముగదించుకొని పైపాత్రలో అంటుకొనియుండు పాదరసమునుతీశి నిమ్మపండ్ల రసమునందుగాని దొండపండు రసమునందుగాని 1 ఝాముమర్దించిన పాదరసము నాగవంగాదదోష రహితమై శుద్ధంబగును.

మరియొకవిధమైన రసశుద్ధి.

శ్లో॥ రసోనరాజికేపిష్ట్వామూషాయుగ్మంప్రకల్పయేత్॥ 14
తత్రసూతంసుసంరుధ్యస్వేదయేత్కాంజికైస్త్ర్యహమ్ ।
తతఃకుమారికానీరైఃమర్దయేద్వాసరంరసమ్ ॥ 15
చిత్రకస్స్వరసైఃపశ్చాద్వాసరంమర్దయేత్తతః ।
కాకమాచీద్రవైర్ఘస్రంవరాక్వాథైస్తతోదినమ్ ॥ 16
తతస్తేభ్యస్సముద్ధృత్యరసంప్రక్షాళ్యకాంజికైః ।
తతఃఖల్వేవినిఃక్షిప్యతదర్ధంసైంధవాన్వితమ్ ॥ 17
దినైకంనింబునీరేణమర్దయేత్సయివల్లభే ।
తతస్సూతసమానేతాన్గృహీత్వాసవసాగరమ్ ॥ 18
రాజికాంచరసోనంచప్రియేచైత్రస్తుషాంబునా ।
సమ్మర్ద్యచక్రికాంకృత్వాశోషయిత్వాప్రలేపయేత్ ॥ 19
హింగునాశోషయేత్పశ్చాదూర్ధ్వపాతనకేన్యసేత్ ।
తాంచక్రికామధస్థాల్యాంపూరయేల్లవణేనహి ॥ 20
అధస్థాలీంతతోముద్రాందత్వాదృఢతరాంబుధః ।
విశోష్యస్థాపయేచ్చుల్ల్యామధోవహ్నింత్రియామకమ్॥ 21

దత్వాతీక్ష్ణముపర్యంబునిషించేత్సుప్రయత్నతః ।
స్వాంగశీతంసముద్ఘాట్యతిర్యక్కృత్వాప్రయత్నతః ॥ 22
అధోర్ధ్వభాండసంలగ్నంగృహ్ణీయాద్రసముత్తమమ్ ।
పశ్చాచ్చబలప్రకర్షాయస్వేదయేద్దోళయంత్రకే ॥ 23
సింధూత్థచూర్ణగర్భస్థంవస్త్రబద్ధోత్తమోరసః ॥ 23½

తా॥ వెల్లుల్లి నల్లఆవాలు వీనిని సమభాగములుగ గ్రహించిచక్కగనూరి 2 మూసలుచేసి ఒకదానియందు పాదరసమునైచి మరియొకదానిచేపైనమూసి కాంజికమునందు డోలాయంత్రములో స్వేదనకర్మచేయువలయును. పిదప దానినియొత్తికలుబందరసము చిత్రమూలరసము కాకమాచిరసము త్రిఫలకషాయము వీనిలో యథాక్రమముగా ఒక్కొకదానిలో నొక్కొకదినము చక్కగమర్దింపవలయును. పిదప దానిని యొత్తికాంజికములో చక్కగకడిగి ఖల్వములోనైచి దానికర్ధభాగము సైంధవలవణము చేర్చి నిమ్మపండ్లరసముచే 1 దినము మర్దింపవలయును. పిదపనారసము దానికి సమభాగము నవాసాగరము నల్లఆవాలు వెల్లుల్లివీనిని ఒక్కటిగచేర్చి ధాన్యపుకడుగుచే చక్కగమర్దించి బిళ్లచేసియెండించి ఇంగువనునూరి ఆబిళ్లలకులేపనముచేసి మరల యెండించి ఊర్ధ్వపాతనాయంత్రమునందిడిక్రింది పాత్రలోఆబిళ్లనువుంచి సైనలవణమును నిండించి పైనమరియొక పాత్రనుమూసి చక్కగబంధించి చీలమన్నుచేసియెండించి పొయిమీద పెట్టి తీక్ష్ణాగ్నిచే 3 ఝాములుపక్వముచేయువలయును. ఆసమయంబునపైనమూసియుండుపాత్రపై శీతోదకమును చల్లుచుండవలయును. పిదప స్వాంగశీతలముగదించి పాత్రనువంచి పైపాత్రలో అంటియుండు రసమును యెత్తుకొనవలయును. ఇదిమిగుల నుత్తమంబైనది. దీనికివిశేషబలము కలుగుటకై సైంధవలవణచూర్ణమధ్యములో పైశుద్ధిచేసిన రసమునునిచి వస్త్రములోమూటగట్టి డోలాయంత్రమునందు ఉదకములో స్వేదనకర్మనుచేయవలయును. ఇటులజేసిన రసము విశేషబలముగలదిగ శుద్ధంబుగ నగును.

షడ్గుణబలిజారణము.

శ్లో॥ ససూతమల్పకంభాండంవాలుకాయంత్రకేన్యసేత్ ॥ 24
షడ్గుణంగంధకంతత్రక్షిపేదల్పాల్పకంశనైః ।
ద్రవీభూతంబలింజ్ఞాత్వాశీఘ్రముత్తార్యయత్నతః॥ 25
స్వాంగశీతేద్రుఢేగంధేస్ఫోటయిత్వానయేద్రసమ్ ।
సర్వరోగహరస్స్యాత్సోహరఃపాపహరోయథా ॥ 26
పతిప్రాణప్రియోకాంతేయత్తేహరిహరార్చనే ॥ 26½

తా॥ విష్ణ్వీశ్వరుల పూజయందు ఆశక్తిగల ఓ ప్రియురాలా ! చిన్నమట్టిముంత లో పాదరసమునుపోసి వాలుకాయంత్రమునందునిచి పొయిమీదపెట్టి ఆరసముపైన శుద్ధిజేసినగంధకచూర్ణమును వేయవలయును. అదికరిగినతోడనే మరలగంధకచూర్ణమును వేయవలయును. ఇటుల నారసమున 6 భాగములు శుద్ధిచేసినగంధకచూర్ణమును కొంచెకొంచెముగా వేయుచుండవలయును. ఆగంధకము కరిగినతోడనే శీఘ్రముగాపొయిమీదనుండిదించి సాంగశీతలముగ గంధకము గట్టిదైన పిదపదానినియెత్తి పగలకొట్టి రసమునుయెత్తుకొని సర్వరోగములయం దుపయోగించిన « ఈశ్వరుడు సర్వపాపంబుల బోగొట్టుచందంబున ” నది సర్వరోగములను బోగొట్టును.

షడ్గుణగంధకజారణఫలము.

శ్లో॥ సమాంశేగంధకేజీర్ణేశుద్ధాచ్ఛతగుణోరసః ॥ 27
గంధకేద్విగుణేజీర్ణేసర్వకుష్ఠనిషూదనః ।
గంధకేత్రిగుణేజీర్ణేజాడ్యహారసఉత్తమః ॥ 28
జీర్ణేచతుర్గుణేగంధేవలీపలితజిద్రసః ।
గంధేబాణగుణేజీర్ణేక్షయక్షయకరశ్శివః ॥ 29
గంధేరసగుణేజీర్ణేసర్వాతంకప్రణాశనః ।
సత్యంసత్యంశివోదేవీమువాచస్వప్రియామయే ॥ 30
త్వాంవదామ్యరవిందాక్షిహితాయజగతామపి॥ 30½

తా॥ తామరపువ్వువంటి నేత్రములుగల ఓప్రియురాలా ! పాదరసమునకు సమముగ శుద్ధిజేసిన గంధకము రసమునందుజీర్ణంబైన ఆరసము శుద్ధిజేసిన రసముకంటె 100 భాగములధికమైన గుణముకలదిగనుండును. రసమునకంటె 2 భాగములధికముగ గంధకము జీర్ణంబైన నదిసర్వకుష్ఠరోగములను హరించును 3 భాగములధికముగ గంధకముజీర్ణంబైన నదిమిగుల శ్రేష్ఠంబుగనుండును. సమస్తరోగములను పోగొట్టును 4 భాగములధికముగ గంధకముజీర్ణంబైన వలీపలితరోగములను పోగొట్టును 5 భాగములధికముగ గంధకము జీర్ణంబైన నది సర్వక్షయరోగములను పోగొట్టును 6 భాగములధికముగ గంధకము జీర్ణంబైన సమస్తరోగములను పోగొట్టును. అని పరమేశ్వరుడు తనప్రాణప్రియురాలైన పార్వతీదేవికి సత్యపూర్వకముగావచించెను. దానిని సర్వలోకహితార్థమై నీకు నేనుచెప్పినాడను.

శ్లో॥ జారణస్యవిశాలాక్షిశృణుమాహాత్మ్యముత్తమమ్ ॥ 31
సర్వపాపప్రణష్టేహిప్రాప్యతేసూతజారణమ్ ।

తస్మిన్ ప్రాప్తేహివిజ్ఞానంప్రాప్యతేముక్తిలక్షణమ్ ॥ 32
యథాసూర్యోదయేప్రాప్తేప్రకాశంప్రాప్యతేజనైః ।
యావద్ఘస్రాణివహ్నిస్థంరక్షయేత్పారదంప్రియే ॥ 33
తావదబ్దసహస్రాణితంశంభులోకేమహీయతే ।
వహ్నిస్థంరక్షయేద్యస్తుఘస్రైకంపారదంప్రియే ॥ 34
తస్యపాపానినశ్యంతికుర్వన్నపినలిప్యతే ॥ 34½

తా॥ రసజారణముయొక్క మహాత్మ్యమును నీకు నేనువచించెద:—సర్వపాపములు నశించియుండు మనుజునకు రసజారణముకలుగును. "సూర్యోదయమువలన ప్రకాశముకలుగు చందంబున" రసజారణమువలన మనుజులకు ముక్తిజ్ఞానము కలుగును. జారణనిమిత్తము రసమును అగ్నియందు యెన్నిదినములు రక్షించుచున్నాడో అన్నిసహస్రసంవత్సరములు అతడు శివలోకమునందు పూజింపబడును ఏమనుజుడు జారణనిమిత్తము రసమును 1 దినము అగ్నియందు రక్షించుచున్నాడో అట్టిమనుజునికి సర్వపాపములు నశించుటయేగాక పిదప యేపాపమున్ను అంటదు.

రసబుభుక్షితకారణము.

శ్లో॥ శృంగకోవత్సనాభశ్చకాలకూటఃప్రదీపనః ॥ 35
సౌరాష్ట్రికోబ్రహ్మపుత్రోహారిద్రఃసక్తుకస్తథా ।
హాలహాలఇతిప్రోక్తాఃవిషభేదాఅమీనవా ॥ 36

తా॥ శృంగకము వసనాభి కాలకూటము ప్రదీపనము సౌరాష్ట్రికము బ్రహ్మపుత్రి హారిద్రము సక్తుకము హాలాహాలము అని విషము 9 విధంబులుగనుండును.

శ్లో॥ అర్కోవజ్రీతథోన్మత్తోలాంగలీహయమారకః ।
గుంజాహిఫేనమిత్యేతేభేదాశ్చోపవిషస్యహి॥ 37

తా॥ జిల్లేడు జముడు ఉమ్మెత్త లాంగలి గన్నేరు గురిగింజలు అహిఫేనము (అనగా అభిని) అని ఉపవిషములు 7 విధములు.

శ్లో॥ ఏతైస్సంమర్దితసూతశ్ఛిన్నపక్షోభవేద్ధ్రువమ్।
బుభుక్షాజాయతేచాస్యధాతూనన్యాంశ్చరత్యపి ॥ 38

తా॥ పైచెప్పిన విషోపవిషములతో రసమునుమర్దించిన నది కదలక నిలుచును. దానంజేసి రసమునకు అధిక అకలిగలిగి ఇతరధాతువులను విశేషముగా భక్షించును.

మఱియొకవిధమైన రసబుభుక్షితకారణము.

శ్లో॥ ద్వాక్షారౌత్రికటుశ్చాపిరాజికానవసాగరమ్ ।
హుతాశనశ్చశిగ్రుశ్చరసోనఃపటుపంచకమ్ ॥ 39
రసాత్సమాంశకైరేభిఃమర్దయేన్నింబుకద్రవైః ।
జంబీరస్వరసైర్వాపికాంజికైర్వాప్రయత్నతః ॥ 40
తుషవహ్నిస్థకేఖల్వేప్యహోరాత్రైస్త్రిభిర్భవేత్ ।
బుభుక్షితోరసోబాలేసర్వధాతుచరోభవేత్ ॥ 41

తా॥ సర్జక్షారము యవక్షారము శొంఠి పిప్పలి మిరియాలు రాజికా (అనగా నల్లఆవాలు) నవాసాగరము చిత్రమూలము మునగ వెల్లుల్లి పటుపంచకము (అనగా బిడాలవణము కాచలవణము సముద్రలవణము సైంధలవణము సౌవర్చలవణము) వీటినిరసమునకు సమముగ గ్రహించి నింబుకస్వరసముతోగాని నిమ్మపండ్లరసముతోగాని కాంజికముతోగాని మిగులప్రయత్నముతో చక్కగనూరి దానినితుషాగ్నియందునిచి దానియెత్తి ఖల్వములోవైచి 3 అహోరాత్రములు చక్కగమర్దించిన ఆరసము సర్వధాతువులను భక్షించును.

రసమారణము.

శ్లో॥ గంధకంనవసారంచసౌరాష్ట్రీంధూమసారకమ్ ।
రసంభాగైస్సమైస్సర్వాన్యామమ్లేనమర్దయేత్ ॥ 42
మృద్వస్త్రవేష్టితాయాంతత్కాచకుప్యాంవినిక్షిపేత్ ।
వక్త్రేకూప్యాదృఢాంముద్రాందత్వాసమ్యగ్విశోషయేత్ ॥ 43
అధశ్ఛిద్రాన్వితేభాండేపంచాస్యేమృణ్మయేన్యసేత్ ।
కూపికాంవాలుకాపూరైఃపూరయేదాగళంచతామ్ ।
చుల్ల్యాంసన్యస్యశనకైరగ్నిందత్వాబ్ధియామకమ్॥ 44
పశ్చాద్వివర్ధయేద్వహ్నిక్రమాత్సమ్యక్ప్రయత్నతః ।
ఏవంద్వాదశభిర్యామైఃపారదోభస్మతాంవ్రజేత్ ॥ 45
స్వాంగశీతాంహితాంకూపీంస్ఫోటయేన్మధురస్వరే ।
ఊర్ధ్వలగ్నంత్యజేద్గంధమధస్థంపారదంమృతమ్ ।
గృహీత్వాసర్వకార్యేషుయోజయేదామయాపహమ్॥ 46

తా॥ శుద్ధిజేసినపాదరసము శుద్ధిజేసినగంధకము నవాసాగరము సౌరాష్ట్రిము ధూమసారకము వీటిని సమభాగములుగ గ్రహించి చింతచండు రసములో 1 ఝామం మర్దించి కాచకుప్పెలోనునిచి దానిపై వస్త్రిముజుట్టి చీలమన్నుజేసి యెండనెండబెట్టి క్రిందిభాగమునందు ద్వారముకలదిగ విశాలమైన ముఖము కలదిగనుండు మట్టిపాత్రలో ఆమూసనువుంచి ఆపాత్రకు గొంతువరకు యిసుకబోసి పొయిమీదబెట్టి 4 ఝాముల వరకు మందాగ్నిచేపక్వముజేసి పిధప క్రమక్రమముగ తీక్ష్ణాగ్నిచే 12 ఝాములవరకు పాకముజేయవలయును. ఇటుల జేసినపాదరసము భస్మమగును. మధురమైనకంఠస్వరము గల ఓ ప్రియురాలా! పైకాచకుప్పెను సాంగశీతలమున గ్రహించి పగలగొట్టిపైభాగమున అంటుకొనియుండు గంధకమును విడచిపెట్టి క్రిందిభాగమునందుండు రసభస్మమును గ్రహించుకొనవలయును. ఇది సర్వరోగమ్ములను పోగొట్టును. సర్వకార్యముల యందు నుపయోగింపదగినది.

మఱియొకవిధమైన రసమారణము.

శ్లో॥ కాష్ఠోదుంబరికాదుగ్ధై ర్మర్దయేత్ప్రారదంతతః ॥ 47
అపామార్గస్యబీజానాంమూషాయుగ్మేవిముద్రయేత్ ।
ద్రోణపుష్పీప్రసూనానాంవిడంగమిరిమేదయోః ॥ 48
కల్కైర్మూషాంవిలిప్యైవసపరితోంగుళమాత్రకమ్ ।
తద్గోళంమృణ్మయేన్యస్యమూషాయుగ్మేవిముద్రయేత్ ॥ 49
మృద్వస్త్రైశ్శోషయిత్వాగాహ్వేపాచయేద్ధిపుటేరసమ్ ।
భస్మీభూతంరసంనేయంయోజయేత్సర్వకర్మసు ॥ 50

తా॥ శుద్ధిజేసిన పాదరసమును బ్రహ్మమేడిపాలులో చక్కగమర్దించి వుంటచేయవలయు. ఉత్తరేణువిత్తులను నూరి 2 మూసలుచేసి 1 మూసయందు ఆవుంటను వుంచి పైనమఱియొక మూసనుమూసి తుమ్మపూలు వాయువిడంగములు తెలితుమ్మచెక్క వీటినినూరి కల్కముచేసి ఆకల్కమును ఆమూసలకు 1 అంగుళప్రమాణము దళముగపూసి దానిని మట్టిమూసలోనునిచి పైనమూసనుమూసి చీలమన్నుచేసి యెండించి గజపుటంబిడిన రసముశుద్ధభస్మంబగును. ఇది సర్వకృత్యములయం దుపయోగింపతగినది.

ఇంకొకవిధమైన రసమారణము.

శ్లో॥ మలపూర్దుగ్ధసమ్మిశ్రంరసరాజంవిమర్దయేత్ ।
తద్దుగ్ధమిశ్రహింగోశ్చమూషాయుగ్మేవిముద్రయేత్ ॥ 51

తాంమూషాంమృణ్మయీరుధ్వా మూషాయుగ్మేతువేష్టయే-
త్ ।మృద్వస్త్రైస్సప్తభిఃశుష్కాంచోప్యేదాతపేఖరే ॥ 52
పుటేన్మృదుపుటేయత్నాద్రసోభస్మత్వమాప్నుయాత్ ।
నవయౌవనసౌందర్యభూషణేమదిరేక్షణే ॥ 53

తా॥ నవయౌవన సౌందర్యముతో ప్రకాశింపుచుండు ఓప్రియురాలా ! బ్రహ్మమేడిపాలలో పాదరసమును చక్కగమర్దించి యుంటచేయవలయును. బ్రహ్మమేడిపాలలో ఇంగువనునూరి 2 మూసలుచేసి 1 దానియందు పైవుంటనువుంచి మఱియొకమూసతోమూసి ఆమూసనుమట్టిమూసలోనునిచి 7 పర్యాయములు చీలమన్నుచేసి తీక్ష్ణమైనయెండలో చక్కగ యెండించి మృదుపుటంబిడిన రసము భస్మంబగును.

మఱియొకవిధమైనరసమారణము.

శ్లో॥ నాగవల్లీరసైఃపిష్టఃకర్కోటీకందగర్భగః ।
మృణ్మూషాసంపుటేపక్వోరసోయాత్యేవభస్మతామ్ ॥ 54

తా॥ శుద్ధిచేసిన పాదరసమును తమలపాకురసముతోనూరి దానిని కర్కోటీ (అనగా ఏరావడ) వేళ్లమనూరివుంటచేసి ఆవుంటమధ్యలోబెట్టి మట్టిమూసలోవుంచి పుటంబిడిన రసము భస్మంబగును.

రసగుణములు.

శ్లో॥ రసోరసగసైర్యుక్తఃశోధితోభస్మసాత్కృతః।
త్రిదోషశమనఃకామవర్ధనస్సర్వరోగహృత్ ॥ 55
కామినీదర్పదళనఃసుధాస్సిద్ధిసువర్ణకృత్ ।
చక్షుష్యస్స్మృతిదౌర్బల్యరూపదఃకృమికుష్ఠహా ॥ 56
జరామరణజాడ్యఘ్నోయోగవాహీవరాంగనే ।
దహాత్యగ్నిస్తృణానీవధాతుస్థానామయానసౌ ॥ 57

తా॥ పాదరసము షడ్రసములతో గూడియుండును. ఆరసమును శుద్ధిచేసి భస్మముచేసిన నది త్రిదోషములబోగొట్టును. కామమును వృద్ధిపరచును. సర్వరోగముల పోగొట్టును. సురతకాలమునందు వీర్యమునువృద్ధిజేసును. అమృత తుల్యంబుగనుండును. సువర్ణమును గలుగజేసును. నేత్రములకుబలమును గలుగజేసును. స్మృతి సౌందర్యమువీనిని వృద్ధిపరచును. క్రిమిరోగము కుష్ఠరోగము ముసలితనము అపమృత్యువు

జాడ్యము వీటినిపోగొట్టును. "అగ్నితృణములను దహించుచందంబున" ధాతుగతరోగములను దహించును.

రసదోషశాంతి.

శ్లో॥ గవాందుగ్ధయుతంపీత్వాగంధకందినసప్తకమ్ ।
పారదస్యవికారేణముక్తస్సుఖమవాప్నుయాత్ ॥ 58

తా॥ ఆవుపాలలో శుద్ధిచేసిన గంధకమునుచేర్చి 7 దినములు పానముచేసిన పాదరస దోషమువలన జనించినరోగములు శమించి సౌఖ్యముకలుగును.

రసానుపానములు.

శ్లో॥ గుంజైకమానమారభ్యచతుర్గుంజావధింనరః ।
రసరాజంప్రియే యుక్త్యాభక్షయేదనుపానతః ॥ 59
ఘృతవల్లిజచూర్ణేనమగధామధునాథవా ।
మధూచ్ఛిష్టఘృతాభ్యాంవాసర్వరోగేషుయోజయేత్ ॥ 60
పిత్తేక్షీరసితాయుక్తంపిప్పల్యాథసమీరణే ।
శ్లేష్మణ్యార్ద్రకజైర్నీరైర్జ్వరేజంబీరజైరసైః ॥ 61
మధునారక్తవికృతౌదధ్నాతీసారకేగదే ।
సమతోయశృతందుగ్ధంపీత్వాపశ్చాత్సితాయుతమ్ ॥ 62
రక్తాతీసారకేదేయంమేఘనాదభవైరసైః ।
ప్రతిశ్యాయేకఫేదుష్టేగుడసర్పిర్మరీచకైః ॥ 63
పథ్యేన్నంసదధిస్నిగ్ధంకవోష్ణంభోజనేహితమ్ ।
హితమాలింగనంతేస్యాద్వ్యథామేమదనజ్వరే॥ 64
వీర్యవృద్ధౌతథాస్తంభేమాషకూష్మాండయష్టిజైః ।
చూర్ణైర్దుగ్ధసితాయుక్తైర్మధుసర్పిర్యుతైస్తువా ॥ 65
తృతీయకేజ్వరేపిత్తేభ్రమేమధుసితాయుతమ్ ।
జగ్ధ్వామేఘామృతారక్తధాన్యాకిజలజంపిబేత్ ॥ 66
శ్వాథంకమలభూకాంతాతుల్యశీలేమనోహరే ।
సుఖీస్యాత్త్వేరతావాస్యచుంబనేనయథాత్వహమ్ ॥ 67.

రక్తపిత్తేకఫేశ్వాసేకాసేక్వాథేనసేవయేత్ ।
ద్రాక్షావాసాశివానాంభోపథ్యయుక్తోవరాంగనే ॥ 68
మేదోగదేశాలిమండైర్వాంబుమాక్షికసంయుతమ్ ।
భజేద్గజాస్యతుల్యోపిస్థూలఃకృశతరోభవేత్ ॥ 69
నష్టపుష్పేరక్తగుల్మేశివశస్త్రాభిధేగదే ।
క్వాథేకృష్ణతిలోత్థేతుభార్గీత్రికటుహింగుజైః ॥ 70
చూర్ణైస్తుసగుడైర్యుక్తేరసభూతిర్నిషేవితా ।
సుఖదాత్వంయథారాత్రౌప్రియేశృంగారసంయుతా ॥ 71

తా॥ రసరాజము ఆయారోగములకు దగిన అనుపానములతో 1 గురిగింజ యెత్తు మొదలు 4 గురిగింజల యెత్తువరకు యుక్తిచే సేవింపవలయును. మరియాలచూర్ణము నెయ్యి వీనితోగాని పిప్పలిచూర్ణము తేనె వీనితోగాని తేనె ఆవునెయ్యి వీనితోగాని రసరాజమును సర్వరోగములయందునిప్పించవలయును. రసరాజమును పిత్తరోగమునందు ఆవుపాలు పంచదార వీనితోడను వాతరోగమునందు పిప్పళ్లతోడను కఫరోగమునందు అల్లపురసముతోడను జ్వరమునందు నిమ్మపండు రసముతోడను రక్తవికారమునందు తేనెతోడను అతిసారరోగమునందు పెరుగుతోడను నిప్పించవలయును. మఱియు అతిసారరోగమునందు మాత్రము ఆవుపాలు మంచినీళ్లు వీనిని సమభాగములుగ కలిపి చక్కగకాచిపంచదారవేసి పథ్యముగా పానముచేయించవలయును. రక్తాతిసారమునందుచిత్రమూల రసముతోడను పీనసము దుష్టమైనకఫరోగము వీనియందు బెల్లము నెయ్యి మరియాలచూర్ణము వీనితోడనిప్పించి సుఖోష్ణముగా పెలుగు అన్నముపథ్యముగనిప్పించవలయును. వీర్యవృద్ధి వీర్యస్తంభము వీనికొరకు మినుములు కూశ్మాండము యష్టిమధుకము వీటిచూర్ణముతోడనిప్పించి ఆవుపాలలో శర్కరకలిపి పానముచేయించవలయును. లేక తేనె నెయ్యి వీనితోనిప్పించవలయును. సరస్వతితో సమానురాలైన ఓప్రియురాలా! తృతీయాజ్వరము పిత్తభ్రమము వీనియందు తేనె శర్కరవీనితోడరసభస్మమునిప్పించి తుంగముస్తలు తిప్పతీగె రక్తచందనము ధనియాలు వట్టివేరు వీనినిచేర్చి కషాయముకాచి పానముచేయించిన సుఖముకలుగును. రక్తపిత్తము కఫరోగము కాసము శ్వాసము వీనియందు ద్రాక్ష అడ్డసరము కరక్కాయ వీనినిచేర్చి కాచబడిన కషాయములో రసభస్మమునుచేర్చి యిప్పించవలయును. మేదరోగమునందు సంబాబియ్యపుకడుగుతోగాని ఉదకము తేనెవీనితోగాని రసభస్మము నిప్పించిన వినాయకుని ఉదరమువలె అతిస్థూలమైన శరీరముకూడా కృశించిపోవును. స్త్రీలకు రజోనాశము

రక్తగుల్మము శూలరోగము వీనియందు గంటుభారంగి త్రికటుకములు ఇంగువ బెల్లము వీనిచూర్ణముతో రసభస్మమునిప్పించి నల్లనువ్వుల కషాయమును పానముచేయించిన సుఖముకలుగును. "శృంగారరసయుక్తురాలైన నీయొక్క యాలింగనముచే సుఖముకలుగు చందంబున" రససేవనచే సుఖముకలుగును.

రసభస్మ సేవనయందుపథ్యము.

శ్లో॥ ముద్గయూషఘృతందుగ్ధంశాల్యన్నంసైంధవంతథా ।
నాగరంపద్మమూలంచముస్తకంగిరిమల్లికా ॥ 72
శాకంపౌనర్నవంశ్రేష్ఠంమేఘనాదంచవాస్తుకమ్ ।
అభ్యంగంసుఖదంస్నానంకోష్ణతోయేనసిత్యశః॥ 73
రూపయౌవనసంపన్నాంస్వానుకూలాంభజేత్ప్రియామ్ ।
తేనబుద్ధిర్బలంకాంతిఃవర్ధతేరససేవినః ॥ 74

తా॥ మినపకట్టు ఆవునెయ్యి ఆవుపాలు శాల్యన్నము సైంధవలవణము శొంఠి తామరదుంప తుంగముస్తలు కొడిసె గలిజేరు చిర్రికూర చక్రవర్తికూర సుఖోష్ణముగనుండు ఉదకమునందు నిత్యము అభ్యంగస్నానము ఇవిరసభస్మము సేవించువారికి హితకరంబుగనుండును. మఱియు రసము సేవించువారు రూపయౌవన సంపన్నురాలును తనకనుకూలురాలుగనుండు స్త్రీసంగమముచేసిన బుద్ధి బలము కాంతి ఇవి వృద్ధియగును.

రససేవనయందపథ్యము.

శ్లో॥ కళింగంకర్కటీంచైవకూశ్మాండంకారవేల్లకమ్ ।
కుసుంభశాకంకర్కోటీంకదళీంకాకమాచికామ్ ॥ 75
కకారాష్టకమిత్యేతద్వర్జయేద్రససేవకః ।
జరావ్యాధివినిర్ముక్తోజీవేద్వర్షశతంసుఖీ ॥ 76

తా॥ పుచ్చ దోస కూశ్మాండము కాకర కుసుంబశాకము కర్కోటీ అరటి కామంచి వీటిని రసభస్మము సేవించువాడు వర్జించినవ్యాధి ముసలితనము ఇవి లేనివాడై 100 సంవత్సరములు సుఖముగా జీవించును.

రసకర్పూరవిధి.

శ్లో॥ సంశుద్ధిరసంపూర్వంశోధయేచ్ఛుద్ధమానసే ।
పశ్చాచ్ఛుద్ధేనప్రత్యేకంతుల్యంకృత్వారసేనహి ॥ 77

గైరికంఖటికామిష్టింసౌరాష్ట్రీంసైంధవంతథా ।
టంకణంక్షారలవణంమృత్స్నాచూర్ణంసుసూక్ష్మకమ్ ॥ 78
ఏతచ్చూర్ణాన్వితంసూతంయామైకంమర్దయేత్తతః ।
ఊర్ధ్వపాతనకేయంత్రేవహ్నిందద్యాచ్ఛనైశ్శనైః ॥ 79
అహోరాత్రైశ్చతుర్భిశ్చతతోవైస్వాంగశీతలమ్ ।
ఉద్ఘాట్యోర్ధ్వవిలగ్నంవైరసంకర్పూరసంజ్ఞకమ్ ॥ 80
గృహీత్వాసర్వరోగఘ్నంబలబుద్ధివివర్ధనమ్ ।
వృంతాకశతకైశ్శుద్ధంభక్షితంగుణవత్తరమ్॥ 81

తా॥ శుద్ధమైన మనస్సుగల ఓ ప్రియురాలా? ముందుచెప్పియుండు ప్రకారము శుద్ధిచేసిన పాదరసము దీనికి సమభాగము జేగురురాయి ఖటికా ఇటికెరాయి సౌరాష్ట్రి సైంధవలవణము వెలిగారము క్షారలవణము శ్రేష్ఠమైనమట్టి వీటిని చక్కగచూర్ణముచేసి పైరసముతోకలిపి 1 ఝామునుమర్దించి ఊర్ధ్వపాతనయంత్రము నందునిచి 4 అహోరాత్రములు మందాగ్నిచే పక్వముచేసి స్వాంగశీతలముగ దించుకొని పైభాగమునందంటియుండు రసమును యెత్తుకొనిన నది రసకర్పూరమనబడును. ఇది సర్వరోగములపోగొట్టును. బలము బుద్ధివీటినివృద్ధిజేసును. ఈరసకర్పూరమును 100 వంకాయలతో శుద్ధిచేసిభక్షించిన మిక్కిలిగుణంబులను కలుగజేసును. అది యెట్లనగా—వంకాయమధ్యలో రసకర్పూరము నునిచి దానిని నిప్పుమీదబెట్టి ఆవంకాయపాకమైనతోడనేయెత్తి అందులోనందు రసకర్పూరమునుయెత్తుకొని మరియొక వంకాయలోపల నునిచి పాకముచేయవలయును. ఇటుల 100 వంకాయలలోపక్వము చేసిన అరసకర్పూరము మిగుల శ్రేష్ఠంబుగనుండును.

రసకర్పూరగుణము.

శ్లో॥ కస్తూరికాచందనదేవపుష్పైస్సకుంకుమైరబ్జవిలోచనేయః ।
కర్పూరకంపారదసంభవంనానిషేవయేత్సంజయదేఫిరంగమ్ ॥
సోపద్రవంవిందతిచాగ్నిదీప్తింవీర్యంబలంపుష్టిమదీర్ఘకాలాత్ ।
స్త్రీణాంసమూహంరసయేత్ప్రియేత్వం మయూరమస్వాదన్యని
షేవితంమే॥ 88

తా॥ మనుజుడు శుద్ధరసకర్పూరమును కస్తూరి చందనము లవంగము కుంకుమ పువ్వు వీనిని సమభాగములుగచేర్చి 1 రత్తిపరిమాణము సేవించిన ఫిరంగము రోగము

నివర్తించును. అగ్నిదీప్తి వీర్యము బలము పుష్టి అనేకస్త్రీలతో సంభోగించుటయందు శక్తి యివి అతిశీఘ్రకాలములో కలుగును.

అశుద్ధరసకర్పూరదోషములు.

శ్లో॥ సేవితోవిధినాశుద్ధంసంధివాతంకఫాధికమ్ ।
రసకర్పూరకఃకుర్యాత్తస్మాద్యత్నేనసేవయేత్ ॥ 84

తా॥ విధిప్రకారము శుద్ధిచేయకయుండు రసకర్పూరమును సేవించిన కుష్టువు సంధివాతము కఫాదిరోగములుఁ జనించును. కావున మిగుల ప్రయత్నముతో శుద్ధిచేసిన రసకర్పూరమును సేవించవలయును.

అశుద్ధరసకర్పూరదోషశాంతి.

శ్లో॥ మహిషీశకృతోనిరంధాన్యాకంవాసితాయుతమ్ ।
పిబేన్నీరేణముక్తస్స్యాద్రసకర్పూరజైర్గదైః ॥ 85

తా॥ ఎనుముపేడ రసమునుగాని ధనియాలు పంచదార వీనిచూర్ణముతోఁగూడిన ఉదకమునుగాని పానముచేసిన అశుద్ధరసకర్పూరసేవనచే జనించిన రోగములన్నియు నివర్తించును.

రస సిందూరవిధి.

శ్లో॥ శుద్ధంగంధంరసాచ్ఛుద్ధాందగ్ధభాగంవిమిశ్రయేత్ ।
తయోఃకజ్జలికాంకూప్యాకాచమయ్యాంవినిక్షిపేత్ ॥ 86
మృద్వస్త్రైఃకుట్టితైఃకూపీంలేపయేచ్ఛోషయేత్తతః ।
స్థాపయేద్వాలుకాయంత్రేవహ్నింఽద్యాచ్ఛనైశ్శనైః ॥ 87
చతుష్ప్రావధింపశ్చాత్స్వాంగశీతాంహికూపికామ్ ।
స్ఫోటయేదూర్ధ్వసంలగ్నంసిందూరాహ్వంరసంనయేత్ ॥ 88

తా॥ శుద్ధిజేసిన పాదరసము దాని కర్ధభాగము శుద్ధిజేసినగంధకము వీటిని యొకటిగజేర్చి చక్కగనూరి వుంటజేసి కాచకుప్పెలోనునిచి చీలమన్ను చేసి యుండించి వాలుకాయంత్రమునందునిచి మందాగ్నిచే 4 దినములు పక్వముచేసి ఆకాచకుప్పెని స్వాంగశీతలముగ గ్రహించి పగలకొట్టి దాని పైభాగమునందంటుకొనియుండు రసము నెత్తుకొనవలయును. ఇదియె రససిందూరమనబడును.

మరియొకవిధమైన ఉత్తమరస సింధూరవిధి.

శ్లో॥ పారదంగంధకంతుల్యంగంధార్ధంనవసాగరమ్ ।
కజ్జలీంచిత్రకక్వాథైస్తథోన్మత్తదళాంబునా ॥ 89
కుమారీస్వరసైర్ఘస్రింపృథక్కృత్వావిమర్దయేత్ ।
కాచకూప్యాంవినిఃక్షిప్యలేపయేత్కూపికాంప్రియే ॥ 90
తద్విధానంప్రవక్ష్యామితచ్ఛృణుత్వంసమాహితా ।
ఖటికాంలోహకిట్టంచచూర్ణయేద్వస్త్రగాలితమ్ ॥ 91
లోహకిట్టచతుర్థాంశంచూర్ణంగోధూమసంభవమ్ ।
దినైకంమర్దయేత్సర్వంసవస్త్రంలేపయేచ్ఛుతామ్ ॥ 92
కూపికాంశోషయేత్పశ్చాల్లేపయేచ్ఛోషయేత్తతః ।
సప్తవారంప్రలిప్యైవంశోషయేత్తాంనిధాపయేత్ ॥ 93
వాలుకాయంత్రకేదద్యాదగ్నింయామచతుష్టయమ్ ।
స్వాంగశీతాంసుసంస్ఫోట్యచోర్ధ్వలగ్నంరసంనయేత్ ॥ 94
సురక్తంరససిందూరంఖ్యాతంవైద్యవరైఃప్రియే ।
అనుపానయుతందత్తంరోగజాలంవినాశయేత్ ॥ 95

తా॥ శుద్ధిజేసినపాదరసము శుద్ధిజేసినగంధకము ఇవిసమభాగములుగ గంధకమున అర్ధభాగము శుద్ధిచేసిన నవాసాగరము వీటిని ఒకటిగాచేర్చి చక్కగనూరి వుంట చేసి ఆవుంటను చిత్రమూలకషాయము ఉమ్మెత్తాకురసము కలబందరసము వీనిలో ప్రత్యేకము ఒక్కొకదినము మర్దించి వుంటచేసి కాచకుప్పెలోనుంచవలయును. పిదప ఖటికము ఇనుపచిట్టెము వీటినిసన్నముగ చూర్ణముచేసి వస్త్రగాలితమొనర్చి దీనికి 4 వ భాగము గోధుమపిండినిచేర్చి 1 దినము చక్కగమర్దించి దానిని ఖండవస్త్రమునకు పట్టించి ఆవస్త్రమును పైకాచకుప్పెకుచుట్టి దానిపైనమరల లోహకిట్ట కజ్జలిని పూసి యెండనెండించవలయును. ఇటుల 7 పర్యాయములు చేయవలయును. తర్వాత కాచకుప్పిని వాలుకాయంత్రమునందునిచి 4 ఝాములు పాకముచేసి స్వాంశీతలముగ దించుకొని ఆకాచకుప్పిని పగలకొట్టి పైభాగమునందంటుకొనియుండు రసమును గ్రహించవలయును. అదిమిగుల నెరుపువర్ణము గలదిగనుండును. ఉత్కృష్టమైన రససిందూరమని వైద్యశ్రేష్ఠులచే చెప్పబడును. దానిని అనుపానసహితముగ సేవించిన సమస్తరోగములు హరించును.

రససిందూరగుణము.

శ్లో॥ పారతిచరససిందూరంకాసశ్వాసాగ్నిమాంద్యమేహగణాన్ ।
రక్తవికారంకృచ్ఛ్రింజ్వరాదిరోగాన్ యథానుపానయుతమ్॥

తా॥ రససిందూరమును యుక్తమైన అనుపాన సహితముగ సేవించిన కాసము శ్వాసము అగ్నిమాంద్యము అనేకవిధములగు ప్రమేహరోగములు రక్తవికారము మూత్రకృచ్ఛ్రము జ్వరాదిరోగములు ఇవి హరించును.

అపక్వరససిందూరదోషశాంతి.

శ్లో॥ రససిందూరమశుద్ధాద్రసాద్ధిజాతంపారదవద్రోగాన్ ।
కుర్యాచ్ఛేత్తచ్ఛాంత్యై ఘృతమరిచరజఃపిబేత్సప్తదినమ్॥ 97

తా॥ శుద్ధిచేయని పాదరసముచే రససిందూరముచేసినను లేక విధిప్రకారము పక్వముకాకుండినను ఆరససిందూరము అపక్వముగనుండు పాదరసమువలె అనేకవిధ రోగములను కలుగజేయును. మిరియాలచూర్ణమును ఆవునేతిలోకలిపి 7 దినములు సేవించిన అపక్వరససిందూర సేవవలన జనించిన రోగములన్నియు శమించును.

రససిందూరసేవనాప్రమాణము.

శ్లో॥ గుంజాదిమానమారభ్యచతుర్గుంజావధిప్రియే ।
దద్యాత్కాలవయోవహ్నిదేశాంధృష్ట్వామయంబలమ్ ॥ 98

తా॥ ఓప్రియురాలా! వైద్యశ్రేష్ఠుండు దేశము కాలము వయస్సు రోగము రోగి వీనిబలాబలములను చక్కగాపర్యాలోచించి రససిందూరమును 1 గురిగింజ మొదలు 4 గురిగింజలప్రమాణమువరకు తగిన అనుపానములతో నిప్పించవలయును.

రససిందూరానుపానము.

శ్లో॥ పిప్పలీమధుసంయుక్తంవాతమేహనివారణమ్ ।
సితోపలావరాయుక్తంపిత్తమేహంవరాంగనే॥ 99
శార్ఙ్గీకాత్ర్యూషణమాక్షికైఃకసనశ్వాసశూలనుత్ ।
సితారాత్రిసమాయుక్తంరక్తదోషంవినాశయేత్ ॥ 100
కామలాపాండుమందాగ్నీన్వరాత్ర్యూషణయుగ్జయేత్ ।
యథావిష్ణుశ్రియాయుక్తోహృదిస్థోభక్తపాతకాన్ ॥ 101

హృద్రోగంబద్ధకోష్ఠంచవహ్నిమాంద్యాదికాన్గదాన్ ।
జయేచ్చ్రికపాంచాలీశివాసౌవర్చలాన్వితమ్ ॥ 102
శిలాజతుసితైలాభిఃమూత్రకృచ్ఛ్రితనుద్భవేత్ ।
సౌవర్చలవరాయుక్తంరేచయేన్నవయౌవనే ॥ 103
జాతీపత్రీలవంగాపూభంగాపిప్పలికుంకుమైః ।
కర్పూరేణచసంయుక్తంధాతువృద్ధికరంపరమ్ ॥ 104
లవంగరుచ్యకశివాయుక్తంసర్వజ్వరాపహమ్ ।
ప్రియేభంగాజమోదాభ్యాంఛర్దిరోగప్రణాశనమ్ ॥ 105
లవంగకుంకుమయుతేనాగవల్లీదళోద్భవే ।
వీటకేవాపికూశ్మాండచూర్ణేస్యాద్ధాతువర్ధనమ్ ॥ 106
గుడపర్పటసంయుక్తంక్రిమికోష్ఠగతాన్జయేత్ ।
లవంగభంగాపూకైశ్చసర్వాతీసారనుత్ప్రియే ॥ 107
దీప్యసౌవర్చలోపేతంవహ్నిమాంద్యాపహంపరమ్ ।
పౌష్టికేప్యమృతాసత్వసంయుతంపుష్టికారకమ్ ॥ 108
వాతంమాక్షికపాంచాలీచూర్ణయుక్తంవినిర్జయేత్ ।
సితోపలాయుతంపిత్తంజయేదంబుజలోచనే ॥ 109
త్రికట్వగ్నియుతంహన్యాత్కఫరోగంసుదారుణమ్ ।
అన్యాన్రోగాన్జయేద్యుక్త్యాయథాయోగ్యానుపానకైః ॥
పథ్యంపారదవత్సర్వంసేవయేద్వైవ్యహారింస్మరన్ ।
నవకంజవిశాలాక్షిప్రియేపీనపయోధరే ॥ 111

తా॥ రససిందూరమును పిప్పలి తేనె వీనితో సేవించిన వాతమేహమును ఖండశర్కర త్రిఫలములచూర్ణము వీనితో సేవించిన పిత్తమేహమును గంటుభారంగి త్రికటుకచూర్ణము తేనె వీనితో సేవించిన కాసము శ్వాసము శూలరోగమును పసుపుచూర్ణము పంచదార వీనితో సేవించిన రక్తదోషము త్రిఫలములు త్రికటుకములు వీనిచూర్ణముతో సేవించిన కామిలా పాండువు అగ్నిమాంద్యము చిత్రమూలము పిప్పళ్లు కరక్కాయ సౌవర్చలవణము వీటిచూర్ణముతో సేవించిన హృద్రోగము బద్ధకోష్ఠము అగ్నిమాంద్యము మొదలగు రోగములును శిలాజిత్తు శర్కర ఏలకులువీని చూర్ణముతో సేవించిన మూత్రకృచ్ఛ్రములును శమించును. మఱియు సౌవర్చలవణము

తృతీయాశ్వాసము.

త్రిఫలచూర్ణము వీనితో సేవించిన విరేచనంబగును. హైరససిందూరమును జాపత్రి లవంగములు అభ్రకి గంజాయి పిప్పళ్లు కుంకుమపువ్వు పచ్చకర్పూరము వీనితో సేవించిన మిక్కుటముగ ధాతువృద్ధికలుగును. లవంగములు సౌవర్చలవణము కరక్కాయ వీనిచూర్ణముతో సేవించిన వాతాదిసర్వజ్వరములను గంజాయి అజామోదము వీనితో సేవించిన ఛర్దిరోగమును నివర్తించును. లవంగము కుంకుమపువ్వు వీనితోడ తమలపాకులో హైరససిందూరమునుచేర్చి సేవించినను కూశ్మాండచూర్ణములో కలిపి సేవించినను విశేషముగ ధాతుపుష్టికలుగును. పర్పాటకచూర్ణము బెల్లము వీనితో సేవించిన క్రిమిరోగమును లవంగములు గంజాయి అభ్రకి వీనితో సేవించిన సకల అతిసార రోగములను అజామోదము సౌవర్చలవణము వీనితో సేవించిన అగ్నిమాంద్యమును పోగొట్టును. తిప్పసత్తుతో సేవించిన పుష్టికలుగు. పిప్పళ్లచూర్ణము తేనెవీనితో సేవించిన వాతరోగమును కలకండతో సేవించిన పిత్తరోగమును త్రికటుకములు చిత్రమూలము వీనిచూర్ణముతో సేవించిన దారుణమైన కఫరోగమును హరించును. ఈరససిందూరమును తగిన అనుపానములతో యుక్తితో సేవించిన "శ్రీమహాలక్ష్మితోగూడియుండు విష్ణువు భక్తజనులయొక్క పాపములను పోగొట్టుభంగి" సమస్తరోగములను పోగొట్టును. వికసించిన తామరపువ్వువంటి నేత్రములు గొప్పస్తనములుగల ఓప్రియురాలా! రసభస్మసేవనయందు చెప్పియుండు ప్రకారము రససిందూరసేవనయందును పథ్యాదిక్రమంబుల నాచరింపవలయు.

తృతీయాశ్వాసము ముగిసెను.

శ్రీ ర స్తు.

అనుపానతరంగిణి.

ఆంధ్రతాత్పర్యసహితము.

చతుర్థాశ్వాసము.

గంధకభేద తదుపయోగములు.

శ్లో॥ శ్వేతోరక్తస్తథాపీతఃకృష్ణోగంధశ్చతుర్విధః ।
క్రమాద్విప్రాదికైర్వర్ణైః శ్వేతస్స్యాద్వ్రణలేపనే ॥ 1
రక్తస్స్వర్ణక్రియాసూక్తఃపీతవర్ణోరసాయనే ।
కృష్ణస్సర్వక్రియాసూక్తఃజన్మైరప్రాప్యఏవసః ॥ 2

తా॥ శ్వేతము రక్తము పీతము కృష్ణము అని గంధకము నాలుగువిధంబులు. ఇవియథాక్రమముగ బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రజాతులనబడును. వానిలో శ్వేతగంధకము వ్రణలేపనమునందును రక్తగంధకము స్వర్ణాదిధాతుమారణముల యందును పీతగంధకము రసాయనమునందును కృష్ణగంధకము సమస్తక్రియలయందును ఉపయోగింప దగినదని పెద్దలు వచింపుచున్నారు. ఈకృష్ణగంధకము దొరుకుట దుర్లభంబు.

గంధకశుద్ధి.

శ్లో॥ లోహపాత్రేవినిఃక్షిప్యగంధకంగోఘృతంసమమ్ ।
ద్రుతేగంధేతుగోక్షీరేక్షిప్తశ్శుధ్యతిగంధకః ॥ 3

తా॥ లోహపాత్రయందు గంధకమునునిచి దానికి సమముగ ఆవునెయ్యిపోసి నిప్పుమీద పెట్టవలయును. గంధకము కరిగినతోడనే దానిని ఆవుపాలలోపోసిన నది శుద్ధంబగును.

గంధకానుపానములు.

శ్లో॥ మాషకార్ధశమాంశంతంశుద్ధగంధంనిషేవయేత్ ।
శిరోవ్రణేశిరశ్శూలేలేపయేద్యవకాంజికైః ॥ 4
నేత్రరోగంవరాయుక్తోగోఘృతేనవ్రణంజయేత్ ।
మధునాజ్యేనవాహన్యాదంజితశ్శుక్రమాక్షికమ్ ॥ 5

సవల్లిజగవాజ్యేనపిప్పలీగోఘృతేనవా ।
జయేత్కాసంతథాశ్వాసంబృహతీఫలసర్పిషా ॥ 6
మగధామధునంయుక్తః స్వరభంగంజయేదయమ్ ।
పార్శ్వశూలంతథానాగవల్లీనీరేణగంధకః ॥ 7
విషూచీన్నింబునీరేణప్రమేహంసగుడోజయేత్ ।
ధాత్రీఫలరజోయుక్తోగంధకోయమజీర్ణహా ॥ 8
పామాదీన్ స్తిలతైలేన గ్రహణీంవిశ్వసర్పిషా ।
భక్షితోనింబవంచాంగైః కుష్ఠంకష్టతరంజయేత్ ॥ 9
వాతరోగాన్ జయేద్గంధః సాజ్యేనస్వరసాంబునా ।
పిత్తరోగాన్ గవాజ్యేనగుడవిశ్వయుతఃకఫమ్ ॥ 10
వాజ్యజానూత్రగోక్షీరఘృతశుంఠీయుతంబలిమ్ ।
టంకమారభ్యకర్షాంతమబ్దైకంభక్షయేద్ధియః ॥ 11
జరావ్యాధివినిర్ముక్తః సజీవేచ్ఛరదాంశతమ్ ।
వరామార్కవచూర్ణేనసేవేదబ్దంజరాంజయేత్ ॥ 12
కుష్ఠేవిషవికారేచనిర్గుండీస్వరసాన్వితామ్ ।
రసగంధభవాంసమ్యక్కజ్జలీంలేపయేత్సునీః ॥ 13
బలింపంచపలంశుద్ధంమార్కవస్వరసైస్సమైః ।
ఘృష్టశుష్కస్యతస్యార్ధంశివాచూర్ణంవిమిశ్రయేత్ ॥ 14
మాసయుగ్మంనిషేవేతమాక్షికాజ్యవిమిశ్రితమ్ ।
వార్ధక్యేనవినిర్ముక్తః శక్తిమాన్ వీర్యవాన్ భవేత్ ॥ 15
శుష్ఠంతైలయుతంభుక్త్వాగంధకంచానుసేవయేత్ ।
అంగేశీతతరంనీరంజయేదేవనచాన్యథా ॥ 16

తా॥ మావప్రమాణములో 10 వభాగము శుద్ధిచేసినగంధకమును సేవించవలయును. శిరమునందువ్రణము నొప్పి వీనియందు శుద్ధచేసినగంధకమును యవలగంజిలో కలిపి లేపనము చేయవలయును. శుద్ధగంధకమును త్రిఫలముల చూర్ణములో సేవించిన నేత్ర రోగము ఆవునేతిలో సేవించినవ్రణరోగము తేనె ఆవునెయ్యిలో కలిపి అంజనము చేసికొనిన శుక్రమను నేత్రరోగము మిరియాలచూర్ణము ఆవునెయ్యి వీనితోగాని పిప్పళ్ల చూర్ణము ఆవునెయ్యి వీనిలోగాని సేవించిన కాసరోగము ములకవిత్తులు నెయ్యివీనితో

సేవించిన శ్వాసరోగము పిప్పళ్లచూర్ణము తేనెవీనితో సేవించిన సర్వభంగము కమల. పాకురసముతో సేవించిన పార్శ్వశూల నిమ్మపండురసముతో సేవించిన విషూచికా రోగము బెల్లముతో సేవించిన ప్రమేహరోగము ఉసిరికెపరుగు చూర్ణముతో సేవించిన అజీర్ణరోగము నువ్వులనూనెతో సేవించిన దద్రురోగము శొంఠి తేనెవీనితో సేవించిన గ్రహణీరోగము నింబపంచాంగములతో సేవించినదారుణమైన కుష్ఠువు తులసీరసము నెయ్యివీనితో సేవించిన వాతరోగములు ఆవునేతితో సేవించిన పిత్తరోగములు శొంఠి బెల్లమువీనితో సేవించిన కఫరోగములు నివర్తించును. గుజ్జిము మేకవీనిమూత్రము ఆవుపాలు నెయ్యి శొంఠి వీనితోడ శుద్ధగంధకమును 1 సంవత్సరము టంకప్రమాణము మొదలు కర్షప్రమాణమువరకు భక్షించిన ఆమనుజుడు ముసలితనము రోగములు లేనివాడై 100 సంవత్సరములు జీవించియుండును. గుంటగలగరాకు చూర్ణము త్రిఫల చూర్ణము వీనితోడశుద్ధిచేసిన గంధకమును 1 సంవత్సరము సేవించిన ముసలితనమే లేకుండును. వావిలిరసములో శుద్ధగంధకము శుద్ధపాదరసము వీటిని చక్కగనూరి కల్కముచేసి లేపనముచేసుకొనిన కుష్ఠువు విషరోగము ఇవి నివర్తించును. శుద్ధిచేసిన గంధకమును 10 పలములు గ్రహించి 5 పలముల గుంటగలగరాకు రసములో చక్కగ నూరి యెండనెండించి దానికర్ధభాగము కరక్కాయ చూర్ణమునుకలిపి తేనె ఆవు నెయ్యి వీనితోడ 2 మాసములు సేవించిన ముసలితనము నివర్తించి విశేషశక్తి వీర్యవృద్ధి కలుగును. మఱియు కుష్ఠురోగి శుద్ధిచేసినగంధకమును నువ్వులనూనెతో సేవించి తోడనే శరీరమున మిగుల శీతలముగనుండు వుదకముచే తడుపుకొనిన నారోగము నివర్తించును.

అపక్వగంధకవికారశాంతి.

శ్లో॥ వికారోయదిజాయేతగంధకాచ్ఛేత్తదాపిబేత్ ।
గోఘృతేనాన్వితంక్షీరంసుఖీస్యాదపిమానుషః ॥ 17

తా॥ ఆవుపాలను నెయ్యినికలిపి పానముచేసిన అపక్వగంధక సేవనచేజనించిన వికారములన్నియు శమించి సౌఖ్యముకలుగును.

చతుర్థాశ్వాసము ముగిసెను.

శ్రీరస్తు.

అనుపానతరంగిణి.

ఆంధ్రతాత్పర్యసహితము.

పంచమాశ్వాసము.

లోకనాథరసము.

శ్లో॥ పారదంగంధకంశుద్ధంసమభాగంవిమర్దయేత్ ।
టంకణంపారదాదర్ధంవరాటాస్స్యుశ్చతుర్గుణాః ॥ 1
కజ్జలీంతాంవినిఃక్షిప్యవరాటేషుప్రయత్నతః ।
టంకణంవేషయేత్సమ్యక్ గోదుగ్ధేనవిముద్రయేత్ ॥ 2
వరాటానాంముఖంపశ్చాద్భోషయేదాతపంవినా ।
గంధాదష్టగుణేకంబోశ్చూర్ణేసర్వంవిముద్రయేత్ ॥ 3
శరావసంపుటేసమ్యక్ పాచగేత్స్వాంగశీతలమ్ ।
పేషయిత్వాప్రయత్నేనస్థాపయేత్కాచభాజనే ॥ 4

తా॥ శుద్ధిచేసినపాదరసము శుద్ధిజేసినగంధకము ఇవిసమభాగములు పాదరసమున శర్ధభాగము వెలిగారక్షారము పాదరసమునకు నాలుగింతలు గవ్వలు వీటిని చక్కగానూరి పుంటచేసి గవ్వలలోపుంచి శుద్ధచేసిన వెలిగారమును ఆవుపాలతోనూరి ఆగవ్వల మూతికిపూసిసీసనెండించవలయును. పిదప 1 శరావమునందు గంధకమునకు యెనిమిదింతలు శంఖచూర్ణమును వేసి దానిపైయెండించియుండు గవ్వనువైచి పైన 1 శరావమునుమూసి చీలమన్నుచేసి గజపుటంబిడి స్వాంగశీతలమైన దించుకొని లోపలయుండు గవ్వభస్మమునెత్తి చక్కగమర్దించి కాచపాత్రలోనుంచవలయును. ఇదియు లోకనాథరసమనంబడు.

లోకనాథరసప్రయోగానుపానము.

శ్లో॥ లోకనాథరసంబాలేగృహీత్వావల్లకద్వయమ్ ।
వింశన్మరిచచూర్ణేనయుక్తందద్యాద్వరాంగనే ॥ 5

ప్రతిరోగేనుపానానిపృథక్కృత్వావదామ్యహమ్ ।
సర్పిషావాతికంరోగంసనవనీతేనపైత్తికమ్ ॥ 6
కఫామయంనిహంత్యేవమాక్షికేణనితంబిని ।
యథాహిసురతంహన్యాత్కఫరోగానశేషతః ॥ 7
ధాన్యాకంనిస్తుషంకృత్వాభర్జయిత్వానుపేషయేత్ ।
తచ్చూర్ణేనసితాఢ్యేనలోకనాథోరుచింజయేత్ ॥ 8
ధాన్యచ్ఛిన్నాకషాయేణజ్వరంహన్యాదసంశయమ్ ।
మధుపిప్పలిసంయుక్తోలోకేశోవాజయేజ్జ్వరమ్ ॥ 9
రక్తపిత్తంకఫంకాసంశ్వాసంచస్వరవైకృతమ్ ।
వృషబాలకషాయేణసితామధుయుతాహరేత్ ॥ 10
అనిద్రతామతీసారంగ్రహిణీమగ్నిమందతామ్ ।
భర్జితేషజ్జయాచూర్ణమాక్షికాభ్యాంవినిర్జయేత్ ॥ 11
సచంచలాభయాకణారజోన్వితంనిషేవయేత్ ।
లోకనాథకంజలంపిబేత్కవోష్ణకంతతః ॥ 12
శూలమాశుపంచయేడజీర్ణమేవతత్క్షణమ్ ।
మంజుకోకిలస్వరేశరత్సరోజలోచనే ॥ 13
ప్లీహానంచార్ద్రమర్శాంశిరక్తపిత్తంవినిర్జయేత్ ।
దాడిమీఫలనీరేణలోకనాథంనిషేవయన్ ॥ 14
ఘృష్ట్వాదూర్వాంసైన్ధవంహరిణంశృంగకంజయేత్ ।
లోకనాథయుతంనస్యందత్వారక్తస్రుతింనసః ॥ 15
బర్హభస్మకణాకోలమజ్జచూర్ణసితామధు ।
లోకనాథయుతంలీఢ్వాఛర్దింహిక్కాంచసంజయేత్ ॥ 16
తేనతేనానుపానేనయుక్త్వాతంతంగదంజయేత్ ।
లోకనాథేనసద్వైద్యఃప్రాయశ్చిత్తైరఘానివ ॥ 17

తా॥ ఓబాలా! వైద్యశ్రేష్ఠుడు దేశకాలబలాదులను చక్కగ పర్యాలోచించి 20 మిరియములను చూర్ణముచేసి దానిలో 2 వల్లప్రమాణము లోకనాథరసమును కలిపిరోగికి యుక్తిచేసిప్పించవలయును. ప్రతిరోగములయందును లోకనాథరసమునకు

అనుపానమును విశదపరచెద:—లోకనాధరసమును వాతరోగమునందు అభ్రకభస్మ్యా తోడను పిత్తరోగమునందు ఆవువెన్నతోడను యిచ్చిన ఆరోగమునివర్తించును. మరియు “సురతము కఫరోగమునుపోగొట్టుచందంబున” తేనెతో లోకనాధరసమును సేవించిన నది కఫరోగములను పోగొట్టును. మఱియు ధనియాలను పొట్టుతీసివేయించి చూర్ణముచేసి ఆచూర్ణమునకు సమముగ శర్కరనుకలిపి అందులోలోకనాధరసమును చేర్చి సేవించిన అరుచిరోగము హరించును. ధనియాలతిప్పతీగె వీనికషాయముతో గాని పిప్పలిచూర్ణము తేనెవీనితోగాని లోకనాధరసమును సేవించిన జ్వరము నిస్సంశయముగహరించును. అడ్డసరము కురువేరు వీటికషాయములో తేనె ఖండశర్కరనుకలిపి లోకనాధరసమునుచేర్చి సేవించిన రక్తపిత్తము కఫము కాసము శ్వాసము స్వరదోషములు ఇవి హరించును. గంజాయిఆకును కొంచెము వేయించిచూర్ణముచేసి ఆచూర్ణము తేనె వీనితోడ లోకనాధరసమును సేవించిన నిద్రాభంగము అతిసారము గ్రహణి అగ్నిమాంద్యము ఇవిహరించును. కోకిలమువంటి మనోహర స్వరము తామరపుష్పమువంటి నేత్రములుగల ఓప్రియురాలా! సౌవర్చలవణము కరక్కాయ పిప్పళ్లు వీటిచూర్ణముతో లోకనాధరసమునుసేవించి కొంచెముష్ణముగనుండు ఉదకమును పానముచేసిన తృష్ణామేహముల అజీర్ణము ఇవి హరించును. దానిమ్మపండురసముతో లోకనాధరసమును సేవించిన ప్లీహరోగము వాంతి అగ్నిస్సు రక్తపిత్తము ఇవి హరించును. గరికెరసములో జింకకొమ్మునుచాది దానిలో లోకనాధరసమునుకలిపి నస్యముచేసిన ముక్కులోనెత్తురుకారుట నివర్తించును. నెమలిరెక్కభస్మము పిప్పళ్లు వీటిచూర్ణము ఖండశర్కర తేనెవీనితో లోకనాధరసమును సేవించిన వాంతి ఎక్కిళ్లుహరించును. “పాపములకుందగిన ప్రాయశ్చిత్తంబులచే బాపములనునశింపంజేయుమాడ్కి” వైద్యశ్రేష్ఠుండు ఆయారోగంబులకుందగిన అనుపానవిశేషములతో లోకనాధరసమును యుక్తిచేబ్రయోగించి రోగములను నివర్తింపజేయవలయును.

వాజివర్మరసము.

శ్లో॥ గంధకంపారదంత్ర్యూషణంటంకణందంతిబీజంవరాంవిష్ణుబీజం
విషమ్। మర్దయేద్భృంగరాజస్యనీరేద్దినంరక్తికాకౌనటీవాజి
వర్మారసః॥ 18

తా॥ శుద్ధిజేసినగంధకము శుద్ధిజేసినపాదరసము శొంఠి పిప్పళ్ళు మిరియాలు శుద్ధిజేసిన వెలిగారము నేలదంతివిత్తులు కరక్కాయ తానికాయ ఉసిరికవరుగు శుద్ధిజేసిన హరిదళము శుద్ధిజేసినవసనాభి వీటినిఎల్లసమభాగములుగ గ్రహించి చక్కగ

చూర్ణముజేసి గుంటగలగరాకురసములో 1 దినము బాగుగమర్దించి వొకరక్తిప్రమాణము వుంటలు చేయవలయును. ఇదియ వాజివర్మరస మనబడును.

వాజివర్మరసప్రయోగానుపానములు.

శ్లో॥ వటీమేకాంనరఃఖాదేద్వేవాకంజవిలోచనే ।
పథ్యయుక్తోగదంహన్యాద్యథారోగానుపానతః ॥ 19
వాతశూలంక్షయంకాసంశ్వాసంమూలకనీరతః ।
హంతివాశృంగబేరాంబుపిప్పలీమధుభిఃప్రియే ॥ 20
వలీపలితరోగఘ్నోవాజివర్మాసమాక్షికః ।
శిగ్రుమూలాంబుగోసర్పిర్యుతఃశూలంజ్వరంజయేత్ ॥ 21
మస్తునాజీర్ణకంశీతజ్వరమంబుజబీజకైః ।
పునర్నవాయుతఃపాండుంతండులాంబుయుతోవిషమ్ ॥ 22
తిలపర్ణీరసైరక్ష్ణోరంజితస్తద్గదాపహః ।
శర్కరాజాజిసంయుక్తోజ్వరంపిత్తభవంజయేత్ ॥ 23
క్వాథేనాస్థిగతంవాతందేవకాష్ఠవచారుజాం ।
జాతీఫలాన్వితోఽర్శాంసివాతశూలంకటుత్రికైః ॥ 24
గోమూత్రేణనరఃఖాదన్పురుషత్వమవాప్నుయాత్ ।
పుత్రజీవారసైర్బాలేవంధ్యాస్యాద్దేవగర్భిణీ ॥ 25
లిప్తస్సర్పవిషందంశేహంతినింబురసైస్తథా ।
శిరీషస్వరసైర్వాజ్యేనాబ్దనాదరసైస్తథా ॥ 26
వచాదీప్యయుతోహంతికటిపీడాంమరూద్భవామ్ ।
కసనంశ్వసనంహంతిమధువాసారసాన్వితః ॥ 27
జ్వరంహంతివిశాలాక్షిసురసాస్వరసాంజితః ।
తథానిత్యజ్వరంహంతిభక్షితఃకన్యకాంబునా ॥ 28
నారీదుగ్ధేననక్తాంధ్యమూర్ధ్వశ్వాసంవరాయుతః ।
హంతిశాహాయుతంపిత్తజ్వరమామలకాన్వితః ॥ 29
సేతికామృతసంయుక్తఃసర్వశూలానిసంజయేత్ ।
శిగ్రుమూలాంబుగోసర్పిఃమాక్షికైర్వావిచక్షణే ॥ 30
కర్ణరోగశిరోవ్యాధిపీనసార్ధావభేదకాన్ ।

జయేజ్జాతీఫలేనాయంవాజీవర్మారసోత్తమః ॥ 31
కన్యకాతులసీతోయమాక్షికైస్సూతికాగదమ్ ।
దధ్నావాతుగవాంమూత్రైరతీసారంజయత్యయం ॥ 32
తక్రతోయేనవాజాతీఫలేనాంబురుహేక్షణే ।
అథవామహిషీమూత్రైర్జయేత్సంగ్రహణీగదమ్ ॥ 33
కాసమర్దరసైర్వాపిటంకణేనాగ్నిమాంద్యజిత్ ।
తథాబ్రాహ్మీరసేనాయంబుద్ధిదోబుద్ధిమత్యయమ్ ॥ 34
తాంబూలవీటకేనాయంకాంతిసంస్కారకోమతః ।
సుధాక్షారయుతోగుల్మాన్నిర్గుండీస్వరసేనవా ॥ 35
యవానికాయుతోహంతిసన్నిపాతంసుదారుణమ్ ।
వాతామయమజాక్షీరైరథవాగోఘృతేనచ ॥ 36
సర్వవాతామయాన్వాయంమార్కవస్వరసైర్జయేత్ ।
వాజమోదాజయాయుక్తోవరాయుక్తోథవాప్రియే ॥ 37
వాశ్వగంధారజఃక్షౌద్రసంయుతస్సర్వవాతజిత్ ।
విష్ణుక్రాంతాజటాయుక్తోధనుర్వాతామయంజయేత్ ॥ 38
కూశ్మాండస్వరసైర్మేహంగోదధ్నావావినిర్జయేత్ ।
గోక్షురాకరజోయుక్తోధాతుదోషంనివారయేత్ ॥ 39
వర్ధయేత్సర్పిషాశుక్రంకృచ్ఛ్రంపూగరసైర్జయేత్ ॥
రేచాయైరండతైలేనవద్రధింగుడయుక్తయా ॥ 40
ఆర్ద్రికస్వరసైర్లిప్తోవృశ్చికస్యవిషంజయేత్ ।
స్వేదంభృంగరసైస్సాంధంచంపానీరైర్విగంధతామ్ ॥ 41
తక్రమేహమజాక్షీరైః పిత్తంశివసితాన్వితః ।
అంజితోనింబుతోయేనభూతావేశనివారణః ॥ 42
త్రిఫలోరుబుతైలేనసంజయేదుదరామయాన్ ।
కాకమాచీరసైర్వాపినాత్రకార్యావిచారణా ॥ 43
మార్కవస్వరసైశ్శోఫంవాపలాండురసైర్జయేత్ ।
కరంజత్వగ్రసైరేవంక్రిమిరోగంనసంశయః ॥ 44
శక్తికృన్నవకంజాక్షినాగవల్లీదళాంబునా ।

అజాజీక్షౌద్రసంయుక్త ఉష్ణవాతవిఘాతికః ॥ 45
వీటకేనయుతస్సర్వ్యఃస్వరజిత్స్వరకోకిలే ।
ఆమశూలంమురాయుక్తః పామాంగోమూత్రలేపితః ॥ 46
లేపితో భక్షితో లూతావిషంభృంగరసాన్వితః ।
పథాపల్లీవిషంహంతిభక్షితో లేపితోంబునా ॥ 47
ఉన్మత్తశ్వవిషంహంతిమేఘనాదరసైరయమ్ ।
గోమూత్రేణగూడూచ్యావా కుష్ఠంకష్టతరంతథా ॥ 48
సమేరోగోభవేదేవంయస్యేచ్ఛాస్తివరాంగనే ।
గుటీమేకాంతిధార్ధంవాప్రత్యహంసేవనస్థితః ॥ 49

తా॥ తామరపువ్వువంటి నేత్రములుగల ఓప్రియురాలా! ఆయారోగములకు చెప్పియుండు అనుపానములతోడ వాజీవర్మరసవటికలను 1 లేక 2 సేవించి పథ్యముగనుండిన ఆరోగములునివర్తించును. వాజీవర్మరసమును ముల్లంగి ఆకురసముతో గాని అల్లపురసము పిప్పళ్ళు తేనె వీనితోగాని సేవించిన వాతశూలలు క్షయము కాసము శ్వాసము మాక్షికమును తేనెతోసేవించిన వలీపలితరోగములు మునగవేళ్ల రసము ఆవునెయ్యి వీనితోసేవించిన శూల జ్వరము పెరుగుమీది మీగడతోసేవించిన అజీర్ణము తామరవిత్తులతో సేవించిన శీతజ్వరము గలిజేరాకుతో సేవించిన పాండురోగము బియ్యపుకడుగుతో సేవించిన విషోపద్రవము వాయింటరసముతోచాది అంజనము వేసిన నేత్రరోగము శర్కర జీలకఱ్ఱ వీటిసహితముగ నిప్పించిన పిత్తజ్వరము దేవదారు వస చెంగల్వకోష్టు వీటికషాయముతో నిప్పించిన అస్థిగతవాతము జాజికాయతోసేవించిన అర్శోరోగము త్రికటుకములతో సేవించిన వాతశూలనివర్తించును. ఆవుపంచితముతో పైవాజీవర్మరసమును సేవించిన నపుంసకునికి పురుషత్వముకలుగును. పైవాజీవర్మరసమును పుత్రజీవిరసముతో సేవించిన గొడ్రాలుగర్భమును ధరించును. పైవాజీవర్మరసమును నిమ్మపండురసముతోగాని దిరిశెనపుపట్టరసముతోగాని ఆవునేతిలోగాని చిల్లికూరరసములోగానిచాది సర్పముకరచినస్థలమునందు లేపనముచేసిన సర్పవిషముహరించును. మఱియు వాజీవర్మరసమును వస అజామోదము వీనితోసేవించిన వాతమువలనజనించిన నడుమునొప్పి తేనె అడ్డసరపాకురసము వీనితోసేవించిన కాసశ్వాసములు తులసిరసముతోచాది అంజనము వేసిన జ్వరము కలబందరసముతోభక్షించిన నిత్యజ్వరము చనుపాలతోచాది అంజనమువేసిన రేచీకటి త్రిఫలములతో సేవించిన ఊర్ధ్వశ్వాసము ఉసిరికవరుగుతోసేవించిన శోషముతోగూడిన పిత్తజ్వరము మునగవేళ్లరసము ఆవునెయ్యి తేనెవీనితో సేవించిన సమస్తశూలలు

జాజికాయతో సేవించిన కర్ణరోగము శిరోవ్యాధి పీనసము అర్ధావభేదకవాతము కన్యకా (అవగాకలుబంద) తులసి వీటిరసము తేనెవీనితో సేవించిన మూత్రకారోగము ఆవుపెరుగు ఆవుమూత్రము వీనితో సేవించిన అతిసారము మజ్జిగమీదినీళ్లతో గాని జాజికాయతో గాని బస్తిమూత్రముతో గాని సేవించిన గ్రహణీరోగము కసివెందరసముతో గాని శుద్ధిచేసిన వలిగారముతో గాని సేవించిన అగ్నిమాంద్యము నివర్తించును. మండూకబ్రహ్మిరసముతో సేవించిన బుద్ధివృద్ధికలుగును. తాంబూలముతో సేవించిన శరీరకాంతికలుగును. మఱియు నీవాజీవర్మరసమును సున్నముతో గాని వావిలాకురసముతో గాని సేవించిన గుల్మరోగము ఓమముతో సేవించిన దారుణమైనసన్నిపాతరోగము మేకపాలతో గాని ఆవునేతితో గాని సేవించిన వాతరోగము గుంటగలగరాకు రసముతో గాని అజామోదము గంజాయివీనితో గాని త్రిఫలముతో గాని పెన్నేరుగడ్డచూర్ణము తేనెవీనితో గాని సేవించిన సకలమైనవాతరోగములు విష్ణుక్రాంతపువేళ్లతో సేవించిన ధనుర్వాతము గుమ్మడురసముతో గాని ఆవుపెరుగుతో గాని సేవించినప్రమేహరోగములు పల్లేరుచూర్ణముతో సేవించిన ధాతుదోషమునివర్తించును. ఈవాజీవర్మరసమును ఆవునేతితో సేవించిన ధాతుపుష్టికలుగును. పోకరసముతో సేవించిన మూత్రకృచ్ఛ్రిను నివర్తించును. ఆముదముతో సేవించిన విరేచనంబగును. బెల్లముతో నిప్పించిన నిద్రరోగముహరించును. మఱియు పైవాజీవర్మరసమును అల్లపురసములోచాది తేలుకరచినస్థలమునందు లేపనముచేసిన విషమునశించును. గుంటగలగరాకు రసముతో సేవించిన స్వేదముహరించును. చంపా (అనగా నల్లఅరటిరసముతో సేవించిన శరీరదుర్గంధము హరించును. మేకపాలతో సేవించిన శుక్రమేహరోగము ఉసిరికవరుగు శర్కరవీనితో సేవించిన పిత్తరోగము నిమ్మపండురసములోచాది అంజనముచేసిన భూతగ్రహపీడ త్రిఫలచూర్ణము ఆముదము వీనితో గాని కాకమాచిరసముతో గాని సేవించిన ఉదరరోగములు గుంటగలగరాకురసముతో గాని నీరుల్లిరసముతో గాని సేవించిన శోఫరోగము క్రానుగపట్టరసముతో సేవించిన క్రిమిరోగము హరించును. వికసితతామరపువ్వులవంటి నేత్రములుగల ఓప్రియురాలా ! వాజీవర్మరసమును తమలపాకురసముతో సేవించిన విశేషశక్తికలుగును. జీలకఱ్ఱతేనెవీనితో సేవించిన ఉష్ణవాతమునివర్తించును. తాంబూలముతో సేవించిన కంఠస్వరము శుద్ధంబగును. మరువముతో సేవించిన ఆమశూలనివర్తించును. ఆవుపంచితములోచాది లేపనముచేసిన గజ్జి నివర్తించును. మఱియు వాజీవర్మరసమును గుంటగలగరాకురసములోచాది లేపనముచేసినను లేకభక్షించినను పాలెపురుగువిషము నివర్తించును. ఉదకములోచాది భక్షించినను లేపనముచేసినను బల్లివిషముహరించును. చిత్తికూరరసముతో సేవించిన పిచ్చికుక్కకాటువిషము హరించును. గోమూత్రముతో గాని తిప్ప

శీగరసముతోగాని సేవించిన దారుణమైన కుష్ఠురోగములు హరించును. వనితోత్తమా? శరీరమునందు రోగములేకుండవలయునని యిచ్ఛగలమనుజుడు ఈవాజీవర్మఘుటికను 1 గాని లేక సగముగాని ప్రతిదినము సేవింపవలయును.

అశ్వినీకుమార రసము.

శ్లో॥ త్ర్యూషణంఫలత్రికంచనాగఫేనకంవిషమ్ ।
మాగధీజటాలవంగదంతిబీజతాలకమ్ ॥ 50
టంకణంచగంధకంరసంపృథక్పిచుంప్రయే ।
క్షీరమర్ధప్రస్థకంగవాంవిశోషయేద్రయే ॥ 51
మూత్రకంగవాంవిశోష్యభృంగరాజనీరకమ్ ।
శోషయేద్వి్ఘుగ్ధయన్నిరంతరంవిబంధయేత్ ॥ 52
వాజిమంధసన్నిభాంవటీమతీవసుందరాం ।
అశ్వినీకుమారఇత్యయంరసోవరాంగనే ॥ 53

తా॥ వనితాతిలకమా? త్రికటుకములు త్రిఫలనులు నల్లమందు వసనాభి మోడి లవంగములు దంతిబీజను శుద్ధచేసినహరిదళము శుద్ధచేసినవెలిగారము శుద్ధిచేసినగంధకము శుద్ధిచేసినపాదరసము వీటిని ప్రత్యేకప్రత్యేకమువొకొక్కతులము చొప్పునగ్రహించి చూర్ణముచేసి $\frac{1}{2}$ ప్రస్థము ఆవుపాలతో చక్కగనూరియెండించి పిదప $\frac{1}{2}$ ప్రస్థము గోమూత్రముతోనూరి యెండించి తర్వాత $\frac{1}{2}$ ప్రస్థము గుంటగలగరాకు రసముతో చక్కగనూరి కొంచెముయెండించి శనగగింజలంత ప్రమాణము గుటికలుచేయవలయును. ఇది అశ్వినీకుమార రసమనబడును.

అశ్వినీకుమార రసానుపానములు.

శ్లో॥ పిత్తమేహనాశనోనిశాయుతోశ్వినీసుతఃకృచ్ఛ్రనాశనోయవా
నికాయుతోవరాంగనే। పుంస్త్వసిద్ధయేహిమాక్షికాన్వితంని
షేవయేద్విశ్వభేషజాన్వితంనిషేవయంజ్వరంజయేత్ ॥ 54
ప్రమేహంతులసీస్వరైఃతక్కోలేనాస్యగంధతామ్ ।
ఉష్ణవాతంజయేత్పుష్పవీటకేనకణాయుజా ॥ 55
కార్పాసస్వరసైఃఖాదన్నరశ్శీతజ్వరంజయేత్ ।
మరసాంబుసితాశుంఠీయుతఏకాంతరంజ్వరమ్ ॥ 56

మరిచాజాజితులసీరసైస్తార్తీయకంజ్వరమ్ ।
భృంగరాజరసైరేవంజయేచ్చాతుర్థికంజ్వరమ్ ॥ 57
పిప్పలీమూలసంయుక్తఃప్రతిశ్యాయంమహద్వ్యథామ్ ।
నింబునీరైశ్శిరోరోగేలేపయేచ్చాపిభక్షయేత్ ॥ 58
ప్లీహానముదరంహంతివిశాలాస్వరసాన్వితః ।
జీర్ణజ్వరంసితాయుక్తఃకాసంసైంధవసంయుతః ॥ 59
జయేద్దైవకక్షదుర్గంధంపీతకస్వరసాన్వితః ।
మండూకపర్ణికానీరైర్బుద్ధిసంవర్ధనోమతః ॥ 60
జయేజ్జాతీఫలక్వాథైలామరక్తాతిసారకౌ ।
వాతామమజ్జసంయుక్తపుష్టికృద్బలవర్ధనః ॥ 61
హారిద్రాఘృతసంయుక్తస్స్వాతికాగదనాశనః ।
భంగాయుక్తోవిశాలాక్షీపరపుష్టస్వరప్రదః ॥ 62
శర్కరాసంయుతోహన్యాజ్జ్వరమస్తిగతంప్రియే ।
కదళీకందనీరేణశూలంకోష్ఠగతంజయేత్ ॥ 63
అన్యరోగేషువైద్యేనదేయోయుక్త్యానుపానకైః ॥ 63½

తా॥ అశ్వినీకుమారరసమును పసుపుతో సేవించిన పిత్తప్రమేహము అజామోదముతో సేవించిన మూత్రకృచ్ఛ్రము సొంటితో సేవించిన జ్వరమునివర్తించును. మాక్షికమును తేనెతో నిప్పించిన నపుంసకత్వము నివర్తించును. మఱియు నీఅశ్వినీకుమారరసమును ప్రమేహరోగమునందు తులసి రసముతోడను నోటిదుర్గంధమునందు తక్కోలములతోడను ఉష్ణవాతమునందు తాంబూలము పిప్పళ్ళువీనితోడను శీతజ్వరమునందు ప్రత్తియాకురసముతోడను ఏకాహికజ్వరమునందు తులసిరసము శొంఠి శర్కరవీనితోడను త్ర్యాహికజ్వరమునందు మిరియాలు జీలకఱ్ఱ తులసిరసము వీనితోడను చాతుర్థికజ్వరమునందు గుంటగలగరాకు రసముతోడను పీనసము వాతరోగము వీనియందు మోడితోడను శిరోరోగమునందు నిమ్మపండ్ల రసముతోడను ప్లీహారోగము ఉదరరోగము వీనియందు పాపరరసముతోడను జీర్ణజ్వరమునందు శర్కరతోడను కాసరోగమునందు సైంధవలవణముతోడను చంకలలోకలుగు దుర్గంధమునందు పీతకస్వరసము (అనగా ఆవడరసముతోడను) ఇప్పించిన పైరోగములు హరించును. మండూకబ్రహ్మియాకు రసముతో నిప్పించిన బుద్ధివృద్ధి కలుగును. మఱియు నీ అశ్వినీకుమారరసమును జాజికాయకషాయముతో నిప్పించిన ధాతుపుష్టి బలము కలు

గును. పసుపుచూర్ణము అవుసెయ్యివీనితో నిప్పించిన నూతికారోగము హరించును. శుంఠాయితో నిప్పించిన కోకిలస్వరమువంటి కంఠస్వరము కలుగును. శర్కరతో నిప్పించిన అస్థిగతజ్వరము హరించును. అరటిగడ్డ రసముతో నిప్పించిన కోష్ఠశూలలు హరించును. మఱియు వైద్యశ్రేష్ఠుండితరరోగములయందును ఆయారోగములకు తగిన అనుపానములతో పై అశ్వినీకుమారరసమును యిప్పించవలయును.

పంచమాశ్వాసము ముగిసెను.

శ్రీరస్తు.

అనుపానతరంగిణి.

ఆంధ్రతాత్పర్యసహితము.

షష్ఠమాశ్వాసము.

రత్నాదివిధి.

వజ్రము.

శ్లో॥ వజ్రంశ్వేతంతథారక్తంపీతంకృష్ణంవిదుర్బుధాః ।
విప్రక్షత్రియవిట్ఛూద్రాఃక్రమాద్వర్ణైరినేమతాః ॥ 1

తా॥ శ్వేతము రక్తము పీతము కృష్ణము అనివజ్రములు 4 విధములుగనుండును. వానిలో శ్వేతవర్ణముకలది బ్రహ్మజాతి రక్తవర్ణముకలది క్షత్రియజాతి పీతవర్ణముకలది వైశ్యజాతి కృష్ణవర్ణముకలది శూద్రజాతి అనివైద్యశ్రేష్ఠులువచింపుచున్నారు.

వజ్రమునందు స్త్రీపురుషాదిభేదములు.

శ్లో॥ పుంస్త్రీనపుంసకంతత్రవిజ్ఞేయంలక్షణైరపి ।
వృంతాకసదృశౌరేఖాబిందుహీనానరాఃస్మృతాః ॥ 2
రేఖాబిందుసమాయుక్తాఃషట్కోణాఃప్రమాదామతాః ।
త్రికోణచిహ్నసంయుక్తాదీర్ఘాస్తేనపుంసకాః ॥ 3

తా॥ వజ్రములయొక్క స్త్రీపురుషనపుంసకజాతులను తెలియుటకు లక్షణం బులను వచించెద:—వంకాయతు పైభాగమునందుండు రేఖలవంటి రేఖలుగలిగి బిందువు లులేకుండునట్టి వజ్రములు పురుషజాతియనియు రేఖలు బిందువులు వీనితోగూడి ఆ కోణములుకలిగియుండు వజ్రములు స్త్రీజాతియనియు త్రికోణములు బిందువులు వీనితోగూడి నిడివిగనుండు వజ్రములు నపుంసకజాతియనియు పెద్దలువచింపుచున్నారు.

శ్రేష్ఠవజ్రము.

శ్లో॥ సర్వేషాంపురుషాఃశ్రేష్ఠాఃశ్రేష్ఠవంశవరాంగనే ।
దేహసిద్ధ్యైస్మృతానారీనైవకాంతేనపుంసకః ॥ 4

తా॥ ఉత్తమవంశ సంభూతురాలైన ప్రియురాలా! పైవజ్రములో పురుషజాతి వజ్రంబు కడుశ్రేష్ఠంబు. స్త్రీజాతివజ్రంబు శరీరసౌఖ్యమున కావశ్యకము నపుంసక జాతి వజ్రము ప్రయోజనములేనిది.

బ్రహ్మజాతివజ్రాద్యుపయోగము.

శ్లో॥ విప్రోరసాయనేరాజారోగనాశాయకీర్తితః ।
వైశ్యోవాదాదిసిద్ధ్యర్థంవయఃస్తంభాయశూద్రకః ॥ 5

తా॥ బ్రహ్మజాతివజ్రము రసాయనమునకును క్షత్రియజాతి వజ్రమును రోగ నాశము కొరకును వైశ్యజాతివజ్రమును రసవాదాదులయందును శూద్రజాతి వజ్ర మును ఆయుర్వృద్ధికొరకును ఉపయోగించవలెను.

శ్లో॥ నారీనార్యైప్రదాతవ్యాతథాషండాయషండకః।
పురుషోబలవానేవసర్వేషాంహితకారకః ॥ 6

తా॥ స్త్రీజాతివజ్రమును స్త్రీలకును నపుంసకజాతివజ్రమును నపుంసకునకును ఉపయోగించవలయును. పురుషజాతివజ్రమును బలిష్ఠముగనుండుటవలన నదియెల్లరకుప యోగించ దగినది.

వజ్రశోధనక్రమము.

శ్లో॥ కంటకారీజటాకల్కగర్భేవజ్రంవిపాచయేత్ ।
కుళుత్థకోద్రవక్వాథైర్దోలాయంత్రేదినత్రయమ్ ॥ 7
శుద్ధస్యాద్వజ్రకస్తైనంసర్వకార్యేషుయోజయేత్ ।
ఏవంవైక్రాంతకాదీనిరత్నాన్యేవవిశోధయేత్ ॥ 8

తా॥ వాకుడుచెట్లను కల్కముచేసి దానిలో వజ్రమును భావనచేసి ఉలవలు కొట్లలు వీనికషాయముతో 8 దినములు డోలాయంత్రమునందు వండిన వజ్రము శుద్ధం బగును. ఇటులనే వైక్రాంతము మొదలగు రత్నములను శుద్ధిచేయవలయును.

వజ్రమారణము.

శ్లో॥ రామాబ్ధమూఢకార్పాసజటాంపిష్ట్వాతదంబునా ।
నాగవల్లీజటాంనాపితస్నిగ్ధేనానిషేవయేత్ ॥ 9
తత్కల్కముద్రితంవజ్రంపాచయేద్గజయంత్రకే ।
ఏవంసప్తపుటైర్వజ్రంపంచత్వముపజాయతే ॥ 10

తా॥ శుద్ధిచేసినవజ్రమును 3 సంవత్సరముల వయస్సుగల ప్రత్తిచెట్టుయొక్క వ్రేళ్లనుదంచి ఆనములో గాని తమలపాకువ్రేళ్లనుదంచి రసముతీసి ఆరసములో గాని నానబెట్టిపిసికి ప్రత్తికల్కము తమ పాకుకల్కమువీని మధ్యమునందునిచి దీనిని సంపుటములో పెట్టి చీలమన్ను చేసి గజపుటము వేయవలయును. ఇటుల 7 పర్యాయములు పుటము వేసిన వజ్రము భస్మంబగును.

వజ్రభస్మగుణము.

శ్లో॥ ఆయుష్యంసుఖదంబల్యంరూపదంరోగనాశనమ్ ।
అపమృత్యుహరంప్రోక్తంరత్నంవజ్రాదికంప్రియే ॥ 11

తా॥ ఓప్రియురాలా! వజ్రాదిభస్మములు ఆయుర్వృద్ధి సుఖము బలము సౌందర్యము వీటినికలుగజేసును. రోగమును అపమృత్యువు వీటినిపోగొట్టును.

అశుద్ధవజ్రదోషములు.

శ్లో॥ దాహంపాండుగదంకుర్యాత్కిలాసంపార్శ్వశూలకమ్ ।
వజ్రాదికంరత్నగణంరోగజాలమశుద్ధకమ్ ॥ 12

తా॥ శుద్ధిచేయనివజ్రము మొదలగురత్నములు తాపము పాండువు కిలాసము పార్శ్వశూల మొదలగు అనేకరోగములను కలుగజేయును.

అశుద్ధవజ్రదోషశాంతి.

శ్లో॥ గోదుగ్ధేనసితాసర్పిర్మాక్షికందినసప్తకమ్ ।
పిబేద్వజ్రాదిరత్నోత్థరోగజాలప్రశాంతయే ॥ 13

తా॥ తేనె ఆవునెయ్యి శర్కర వీటిని ఆవుపాలలో కలిపి 7 దినములు సేవించిన అశుద్ధవజ్రభస్మ సేవనచేజనించిన రోగములన్నియు నివర్తించును.

వజ్రభస్మానుపానములు.

శ్లో॥ కుష్ఠనుత్ఖదిరక్వాథసంయుతావజ్రభూతికా ।
మాక్షికార్ద్రికనీరాఢ్యావాతవ్యాధిప్రణాశినీ ॥ 14
పిప్పలీమరిచాఢ్యేనవృషనీరేణసేవితా ।
కాసంశ్వాసంకఫంహన్యాత్వజ్రభూతిరసంశయమ్ ॥ 15
మాక్షికంఘృతసంయుక్తంపుష్టిదంబలనేమరేమ్ ।
సూతిరోగంగవాంమూత్రై స్స్వేదంశర్కరయాన్వితా॥ 16
ఏవమన్యానిరత్నానిదత్వారోగేషుబుద్ధిమాన్ ।
అనుపానానిసంయోజ్యజ్ఞాత్వారోగబలాబలమ్ ॥ 17

తా॥ వజ్రభస్మమును చంద్రకషాయముతో నిప్పించిన కుష్ఠరోగము తీరు అల్లపురసము వీనితో నిప్పించిన వాతరోగములు పిప్పళ్లు మిరియములు వీనిచూర్ణము అడ్డసరరసము వీనితో నిప్పించిన కాసము శ్వాసము కఫము ఈరోగములు నిస్సంశయ ముగహరించును. వజ్రభస్మమును మాక్షికమును తేనె ఆవునెయ్యి వీనితో నిప్పించిన శరీర పుష్టికలుగును. ఆవుమూత్రముతో నిప్పించిన సూతికారోగము శర్కరతో నిప్పించిన స్వేదముహరించును. ఇటులనే ఇతరరత్నభస్మములను ఆయారోగములకు చెప్పియుండు అనుపానములతో రోగబలాబలములను తెలుసుకొని యిప్పించవలయును.

ప్రవాళవిధి.

శ్లో॥ శోధయేద్వజ్రవచ్చైవనంమారగే చ్చాపివజ్రవత్ ।
అథవాశ్వర్కజేక్షీరేమారయేత్కుక్కుటేపుటే ॥ 18

తా॥ వజ్రమునకు చెప్పియుండు శుద్ధిప్రకారము పగడమును శుద్ధిచేసిన వజ్ర మారణమునకు చెప్పియుండినటుల పగడమును పుటము వేయవలయును. లేకశుద్ధిచేసిన పగడమును జిల్లేడుపాలలో కుక్కుటపుటము వేసిన భస్మంబగును.

ప్రవాళభస్మానుపానములు.

శ్లో॥ కణామాక్షికాభ్యాంలిహేద్యః ప్రవాళంజయేచ్ఛ్వాసకాసం
జ్వరంజీర్ణసంజ్ఞమ్।తథాకోష్ఠగంమారుతంసంజయేతిభిషగ్దుస్త
రాంచైవహిక్కాంనిహన్యాత్ ॥ 19
తిక్తాతిక్తశివాభిశ్చజ్వరంహంత్యేవదారుణమ్ ।
పక్వరంభాఫలేనైవధాతుక్షయహరంపరమ్ ॥ 20

సితాదుగ్ధయుతంపిత్తం ఫాణితేనఉరఃక్షతమ్ ।
నాగలతాదళవీటకయుక్తంకార్శ్యముగోజఘునేవివిహాన్యాత్ ॥
కృచ్ఛ్రహారంత్రిఫలామధుయుక్తం తండులజైశ్చహిమైరథ
వాన్యాత్ ।ధాతుపుష్టికరంకాం తేసితాఘృతసమన్వితమ్ ॥ 22
ధారోష్ణేనచదుగ్ధే ప్రవరందారయత్యపి । మధుశర్కరయా
సురసాస్వరసైర్ద్ధ్యతిమారుతమాశుకరోతిసుఖమ్ ॥ 23
అయిహాంతినిశాంధ్యమిదం సురసారసమూషకవిద్యుతమంజ
నకమ్।సితోపలాగ్రికరసైఃపిత్తకాసహారంపరమ్ ॥ 24
ఏవమన్యేషురోగేషుదాతవ్యంబుద్ధిమత్తరైః ॥

తా॥ పగడభస్మమును పిప్పళ్ళు తేనెవీనితో సేవించిన శ్వాసము కాసము జీర్ణజ్వరము కోష్ఠగతవాతము దారుణమైన ఎక్కిళ్ళు కటుకరోహిణి నేలవేము కరక్కాయవీనితో సేవించిన దారుణమైన జ్వరము పండినఅరటిపండ్లతో సేవించిన ధాతుక్షయము పంచదార అవునెయ్యి వీనితో సేవించిన పిత్తరోగము ఖండశర్కరతో సేవించిన ఉరఃక్షతము తాంబూలముతో సేవించిన దౌర్బల్యము త్రిఫలచూర్ణము తేనెవీనితోగాని బియ్యపుకడుగుతోగాని సేవించిన మూత్రకృచ్ఛ్రము ధారోష్ణమైన అవుపాలతో సేవించిన ప్రదరరోగము హరించును. తేనె పంచదారవీనితో పగడభస్మమును సేవించిన ధాతుపుష్టికలుగును. తేనె పంచదార తులసిరసమువీనితోడ పగడభస్మమునుసేవించిన వాతరోగము నివర్తించును. సౌఖ్యముకలుగును. ఎలుకవెంటికలను తులసిరసములోచాది పగడభస్మమునుచేర్చి అంజనమువేసికొనిన రేచీకటి నివర్తించును. ఖండశర్కర అల్లపురసమువీనితోడ పగడభస్మమును సేవించిన పిత్తకాసము నివర్తించును. ఇటులనే బుద్ధిమంతుడగు వైద్యుడు యితరరోగములయందును యుక్తమైన అనుపానములతో పగడభస్మము నిప్పించవలయును.

షష్ఠాశ్వాసము ముగిసెను.

శ్రీ ర స్తు.

అనుపానతరంగిణి.

ఆంధ్రతాత్పర్యసహితము.

సప్తమాశ్వాసము.

త్రిఫలములు.

శ్లో॥ ఆమలకాభయాక్షాస్స్యురబ్ధిభూపక్షభాగికాః ।
త్రిఫలైషాసమాఖ్యాతాసమభాగైస్తువాత్రిభిః॥ 1

తా॥ ఉసిరికె 4 భాగములు కరక్కాయ 1 భాగము తానికాయ 2 భాగములు ఇటులచేర్చిన నది త్రిఫలములనబడును. లేక పై 3 ద్రవ్యములను సమభాగములుగచేర్చిన నది త్రిఫలములనబడునని కొందరిమతము.

త్రిఫలానుపానములు.

శ్లో॥ భక్షితానిశినేత్రార్తింనిహన్యాన్మధుసర్పిషా।
శర్కరాసంయుతామేహంపిత్తరోగంఘృతాన్వితా॥ 2
వాతంతైలాన్వితాహంతికఫంమాక్షికసంయుతా ।
తద్రసఃక్షౌద్రసంయుక్తఃకామలాంజయతిధ్రువమ్ ॥ 3
వైడంగేణకషాయేణఖాదిరేణవిభావనేత్।
పృథక్పృథక్ విశాలాక్షిభృంగరాజాంబునాత్రిధా ॥ 4
విశోష్యమాసకంసేవేద్వలీపలితనాశనమ్ ।
సౌందర్యప్రాప్తనేత్రాబ్దమబ్దంఖాదేద్యువాభవేత్ ॥ 5

తా॥ త్రిఫలములను రాత్రియందు ఘృతము తేనె వీనితో సేవించిన నేత్రరోగము శర్కరతో సేవించిన ప్రమేహరోగము ఘృతముతో సేవించిన పిత్తరోగముహరించును. మఱియు త్రిఫలములను నువ్వులనూనెతో సేవించిన వాతరోగము మాక్షికమును తేనెతో సేవించిన కఫరోగము హరించును. త్రిఫలరసమును తేనెలోకలిపి సేవించిన కామిలారోగము హరించును. మఱియు త్రిఫలములను చూర్ణముచేసి ఆచూర్ణమును వాయువిడంగములకషాయము చండ్రకషాయము గుంటగలగరరసము వీనిలో ప్రత్యేకప్రత్యేకము

పర్యాయములు భావనచేసి నీడనెండించి 1 మాసము సేవించిన వలీపలితరోగములు హరించును. 6 మాసములు సేవించిన మంచి సౌందర్యముకలుగును. 1 సంవత్సరము సేవించినయెడల వృద్ధునికి కూడా యౌవనముకలుగును.

గుడూచ్యనుపానములు.

శ్లో॥ ఛిన్నాచూర్ణంతువాసత్త్వమనుపానైర్గదంజయేత్ ।
చూర్ణంటంకాత్రిందుకాతంసత్త్వంవల్లాచ్ఛమాషకమ్ ॥ 6
సంజయేత్సితయాపిత్తంమాక్షికేణకఫామయమ్ ।
ఘృతేనవాతజాన్రోగాన్విబంధంతుగుడేనవై ॥ 7
రుబుతైలేనవాతాస్రంశుంఠ్యాచైవామవాతికమ్ ।
గుల్మంచైవోదరంరోగంజయేచ్ఛంత్రైర్వ్యవసత్వరమ్ ॥ 8
తక్రేణమర్మజంరోగంమాహిషాజ్యేననేత్రరుక్ ।
శమంయాంతిసుధాసర్వేగదాశ్శీతాంబునాప్రియే ॥ 9

తా॥ ఓప్రియురాలా? తిప్పతీగచూర్ణముగాని తిప్పసత్తుగాని అనుపానములతో సేవించిన రోగములునివర్తించును. తిప్పతీగచూర్ణము టంకప్రమాణమును తిప్పసత్తు వల్లప్రమాణమును తొలుతనొకమాసమువరకు సేవింపవలయును. మఱియు తిప్పసత్తుగాని చూర్ణముగాని శర్కరతో సేవించిన పిత్తరోగము తేనెతో సేవించిన కఫరోగము నేతితో సేవించిన వాతరోగములు బెల్లముతో సేవించిన మలబంధరోగము ఆముదముతో సేవించిన వాతరక్తరోగము శొంఠితో సేవించిన ఆమవాతము గుల్మము ఉదరరోగము మజ్జిగతో సేవించిన మర్మస్థానములో జనించినరోగములు ఎనుపనేతితో సేవించిన నేత్రరోగము శమించును. పైతిప్పతీగ చూర్ణముగాని సత్తుగాని శీతోదకముతో సేవించిన సర్వరోగములు నివర్తించును.

సర్వరోగసామాన్యానుపానములు.

శ్లో॥ అనుపానమహంవక్ష్యే సర్వసాధారణంరుజామ్ ।
శాంత్యైధాతూపధాతూనామౌషధీనాంవిచక్షణే ॥ 10

తా॥ ఓప్రియురాలా? సర్వరోగములయందు ఆయారోగములకు తగిన యౌషధములు అనుపానములు ధాతువు ఉపధాతువు వీనియనుపానములు వీటిని వచించెద.

శ్లో॥ మాక్షికేణలిహేత్కృష్ణాంజ్వరేచవిషమజ్వరే ।
త్రిదోషేశృంగభేరస్యరసంమాక్షికసంయుతమ్ ॥ 11

తా॥ జ్వరము విషమజ్వరము వీనియందు పిప్పలిచూర్ణమును తేనెతోకలిపి సేవించవలయును. అల్లపురసమును తేనెతోడ సేవించిన త్రిదోషప్రకోపము శమించును.

శ్లో॥ కటుత్రికరజోయుక్తం సింహాస్యస్వరసం లిహేత్ ।
కాసశ్లేష్మవికారస్య శాంతిస్స్యాన్నవయౌవనే ॥ 12

తా॥ నూతనయౌవనముగల ఓప్రియురాలా? అడ్డసరరసములో త్రికటుక చూర్ణమునుకలిపి సేవించిన కాసము కఫరోగము హరించును.

శ్లో॥ జ్వరేచపర్పటాయాతేరేణుమేఘకిరాతకమ్ ।
జీర్ణజ్వరహరాశ్యామా మధునామధురాధరే ॥ 13

తా॥ మధురమైన అధరముగల ఓప్రియురాలా? పర్పాటకము తుంగముస్తెలు నేలవేము వీటిచూర్ణమును సేవించిన పలుమారునవచ్చుచుండు జ్వరము నివర్తించును. పిప్పలిచూర్ణమును తేనెతో సేవించిన జీర్ణజ్వరము నివర్తించును.

శ్లో॥ తక్రంసంగ్రహణీరోగే క్రిమిరోగే విడంగకమ్ ।
వహ్నిభల్లాతకౌతద్వదర్శస్సుప్రయోజయేత్ ॥ 14
పాండురోగేచమండూరంక్షయేచైవశిలాజతు ।
భార్గీవిశ్వౌషధేశ్వాసేశూలేహింగుఘృతాన్వితమ్ ॥ 15

తా॥ గ్రహణీరోగమునందు తక్రము (అనగా మజ్జిగను) క్రిమిరోగమునందు వాయువిడంగములను అర్శోరోగమునందు చిత్రమూలము జీడిగింజలను పాండురోగమునందు మండూరమును క్షయరోగమునందు శిలాజిత్తును శ్వాసరోగమునందు గంటుభారంగి శొంఠియును శూలరోగమునందు తేనెతోడ ఇంగువను సేవించిన పైరోగములు నివర్తించును.

శ్లో॥ సితాయుక్తాంవరామేహేవానిశావాసితామలమ్ ।
తృషాయామగ్నిసంతప్తహేమతాపితజీవనమ్ ॥ 16
లోహానిర్వాపితంనీరంజ్వరేతృష్ణాసమన్వితే ।
కరంజోరుబుతైలాఢ్యంగోమూత్రంచామవాతకే ॥ 17

తా॥ ప్రమేహరోగమునందు త్రిఫలములనుగాని పసుపునుగాని ఉసిరికనుగాని కలకండతోడ నిప్పించవలయును. స్వర్ణమునునిప్పులలోచక్కగకాచి ఉదకములోముంచి ఆఉదకమునిప్పించిన దప్పినివర్తించును. విశేషదప్పితోగూడియుండు జ్వరమునందు ఇనుమునుకాచి ఉదకములోముంచి ఆయుదకము నివ్వించవలయును. కానుగచెక్క ఆముదము గోమూత్రము వీటినియొకటిగచేర్చి సేవించిన ఆమవాతము హరించును.

శ్లో॥ వరాకృష్ణారజఃప్లీహ్ని విషే హేమశిరీషకమ్ ।
ప్రదేయంభిషజానిత్యంకాసేక్షౌద్రాకటుత్రికమ్ ॥ 18

తా॥ ప్లీహరోగమునందు త్రిఫలములు పిప్పళ్ళు వీటిచూర్ణమును విషరోగమునందు దిరిశెనపుష్పరసమును కాసరోగమునందు ప్రాకుడు త్రికటుకచూర్ణము వీటిని వైద్యుడు యిప్పించవలయును.

శ్లో॥ వాయురోగేనుపానంస్యాద్రసోనాజ్యకౌశికమ్ ।
ఆకల్లకవచాక్షౌద్రైరపస్మారంజయేత్ప్రియే ॥ 19

తా॥ ఓ ప్రియురాలా! వాతరోగమునందు వెల్లుల్లి తేనె గుగ్గిలము వీటిని అనుపానముగా నిప్పించవలయును. అపస్మారరోగమునందు ఆకల్లకము వస తేనె వీటిని యిప్పించవలయును.

శ్లో॥ ప్రదేయంప్రదరేరోధ్రం రేచనం చోదరామయే । వాతరక్తే
స్మృతాచ్ఛిన్నైరండతైలసమన్వితా ॥ 20 ॥ అర్దితేమాష
వటకాంనవనీతసమన్వితాః । మధునీరేవమేదోగదేశస్తేనసం
శయః ॥21॥ అరుచౌబీజపూరంవాదాడిమంవాప్రదీయతామ్।
కౌశికాగ్ర్యాంవ్రణేశోకేమద్యంద్రాక్షామ్లపిత్తకే। 22॥ శతావరీచ
కూశ్మాండస్వరసోమూత్రకృచ్ఛ్రకే ।సిరోపలావరాచూర్ణం
నేత్రాతంకేసుపూజితమ్॥ 23॥ అనిద్రేమాహిషందుగ్ధమున్మా
దేజీర్ణకంఘృతమ్।కుష్ఠేచఖదిరక్వాథోలాజాశ్ఛర్దిగదేహితాః॥

తా॥ ప్రదరరోగమునందు లొద్దుగను ఉదరరోగమునందు విరేచనౌషధమును వాతరక్తరోగమునందు తిప్పతీగెను ఆముదముతోడను యిప్పించవలయును. అర్దితవాతమునందు ఉద్దిపప్పువడలను వెన్నతోడను మేదోరోగమునందు సమభాగములుగా చేర్చబడిన తేనె ఉదకమును అరుచిరోగమునందు మాదీఫలమునుగాని దానిమ్మపండునుగాని యిప్పించవలయును. వ్రణరోగమునందు త్రిఫలములు గుగ్గిలము వీటిని చేర్చి యిప్పించవలయును. శోకమునందు మదిరాయనుమద్యమును అమ్లపిత్తమునందు ద్రాక్షపండును మూత్రకృచ్ఛ్రమునందు పిల్లిపీచర గుమ్మడు వీటిరసమును నేత్రరోగమునందు త్రిఫలచూర్ణమును కలకండతోడను నిద్రాభంగమునందు ఎనుముపాలను ఉన్మాదరోగమునందు ప్రాతనెయ్యిని కుష్ఠురోగమునందు చండ్రకషాయమును ఛర్దిరోగమునందు పరిపేలాలను యిప్పించిన హితముకలుగును.

శ్లో॥ బాలేజీర్ణగదే నిద్రావాశివాభోజనంజలమ్ ।
దేయంతీక్ష్ణకరంనస్యం గదే పత్రూర్ధ్వసంభవే ॥ 25
మూర్ఛాసుశీతలోపాయం పార్శ్వశూలేతుపౌష్కరమ్ ।
కార్శ్యేమాంసరసోదుగ్ధంవాశ్మర్యాంశిలాజతు ॥ 26

తా॥ ఓప్రియురాలా ? అజీర్ణరోగమునందు నిద్రించుట లేక కరక్కాయ లేక లంఘనము లేక ఉష్ణోదకపానము హితకరముగనుండును. మెడకొంకులకు పైభాగమున జనించురోగమునందు తీక్ష్ణవధనస్యములను ప్రయోగించవలయును. మూర్ఛారోగమునంగు శీతలోపచారమును చేయవలయును. పార్శ్వశూలయందు పుష్కరమూలమును కృశత్వరోగమునందు మాంసరసమును లేక ఆవుపాలను అశ్మరీరోగమునందు శిలాజిత్తును యిప్పించిన హితముకలుగును.

శ్లో॥ రసోమూలకపత్రాణాంసూర్యక్షారసమన్వితః ।
మూత్రరోధేతుహిక్కాయాంపిప్పల్యాసహమాగధీ ॥ 72
శీతేసర్పలతాపత్రస్వరసోమరిచాన్వితః ।
ఘృతతీక్ష్ణాన్వితోవా తేసురసాస్వరసః ప్రియే ॥ 73

తా॥ ఓప్రియురాలా ? మూత్రాఘాతరోగమునందు ముల్లంగియాకురసమును సౌరక్షారముతోడను హిక్కారోగమునందు పిప్పలిచూర్ణమును కలకండతోడను శీతరోగమునందు తమలపాకుల రసమును మిరియాలచూర్ణముతోడను వాతరోగమునందు తులసిరసమును మిరియాలచూర్ణము నెయ్యి వీనితోడనిప్పించిన హితముకలుగును.

శ్లో॥ రఘునాథప్రసాదోహంసత్కవీంద్రసుఖప్రదామ్ ।
అకరవంతవప్రీత్యాఅనుపానతరంగణీమ్ ॥
అనుపానజలైః పూర్ణాస్వచ్ఛనీరైర్యథానదీ ।
సుసమాప్తేయమబ్జాక్షి శ్రీపతేస్సుప్రసాదతః ॥

తా॥ "రఘునాథప్రసాదుం" డనునామంబుగలయేను పండితమండలంబునకు సుఖావహంబైన "అనుపానతరంగణి" అనునీగ్రంథమును నీప్రీతికొఱకు రచియించినాడను. తామరపుష్పములనంటి నేత్రములుగల ఓప్రియురాలా ? నది నిర్మలోదకంబుచే పూర్ణముగనుండుటవలె అనుపానజలముతో సంపూర్ణముగనుండు నీయనుపానతరంగణీ యనుగ్రంథము శ్రీమదిందిరాధవుని అనుగ్రహమువలన సంపూర్ణమైనది.

సప్తమాశ్వాస, అనుపానతరంగణి సంపూర్ణము.

వైద్యగ్రంథములు.

వైద్యచింతామణి 2 వాల్యూములు తె. తా. కలికో బైండు మేలుప్రతి	10	0
బసవరాజీయము తె. తా॥ మేలు ప్రతి కలికో బైండు గిల్టు పేరు వేయబడినది	7	0
అష్టాంగహృదయము, వాగ్భటము సూత్రస్థానము తె. తా॥	6	0
,, చికిత్సాస్థానం (ప్రత్యేకము)	5	0
అశ్వవైద్యశాస్త్రము	2	8
అనుపానరత్నాకరము సాదాప్రతి	0	12
,, మేలుప్రతి	1	0
అనుపానతరంగణి తె, తా.	0	12
,, మేలుప్రతి	1	0
చికిత్సారత్నము	1	4
చికిత్సాసారము	2	8
వైద్యామృతము	1	4
సర్వౌషధి గుణకల్పము	2	8
వాజీకరణకల్పద్రుమము	1	8
ధన్వంతరి నిఘంటువు	2	8
గుణపాఠము తె. తా. సాదాప్రతి	2	8
,, మేలుప్రతి	3	0
నాడీనక్షత్రమాల	0	4
అనుపానమంజరి (ప్రాచీనము)	0	8
సద్వైద్యజీవనము అను లోలంబరాజీయము (ప్రాచీనము)	0	8
సుశ్రుతము శారీరస్థానము (ప్రాచీనము)	2	8
శార్ఙ్గధర సంహిత (ప్రాచీనము)	3	0
కాలజ్ఞానము (ప్రాచీనము)	0	4
నాడీజ్ఞానము ,,	0	3
యవనజాతకము (జ్యోతిషము)	0	8
జాతకాలంకారము ,,	0	6
ఆరూఢరత్నసిద్ధాంజనము	0	8
,, మేలుప్రతి	0	10

పేడుగు - వెంకటకృష్ణారావుపంతులు,

2/40, పెద్దనాయని వీధి, మద్రాసు.

☞ జయశంకర్ అండ్ కో—విశాఖపట్టణము.

ఆర్యులారా,

జయశంకర్ అండు కంపెనీని నా మామగారైన ఉప్పల కీ॥ శే॥ వీరన్న శెట్టిగారు 1906వ సంవత్సరమునుండి 1940వ సంవత్సరం వరకు మదరాసులో నడిపించిరి. అటుపిమ్మట నా భర్తగారగు ఉప్పల కీ॥ శే॥ ఎతిరాజుగుప్తగారు బెజవాడలో యింతవరకు జరిపి యిటీవల కాలము చేసి నందున పరిస్థితుల ననుసరించి జయశంకర్ అండ్ కంపెనీని యీ క్రింది చిరునామాకు మార్చబడినది ఈకంపెనీలో సరసమైన వెలలకు దొరకు అమూల్యమైన ఎన్నో గ్రంథములను యీక్రింద చెప్పబడినవి యు యింకాయితరములైన ఉపయోగకరమైన పుస్తకములు అనేకములు గలవు దయచేసి కోరువారు యీక్రింది చిరునామావద్ద తెలుసు కొనవచ్చును.

పురాణములు :— ఆగ్నేయపురాణము, కల్కిపురాణము, బాలరామాయణములు, మత్స్యపురాణము, యింకా ఇతరములు.

వైదిక గ్రంధములు—: ఆబ్ధిక మంత్రములు, 360 వ్రతములు, ఋగ్వేద సంధ్యావందనములు, నిత్యకర్మాష్టకము, యాజూష ప్రయోగ చింతామణి, రుద్రనమకచమకము, సూర్యనమస్కారము యి॥.

ధర్మశాస్త్రములు:— నిర్ణయసింధు, త్రివర్గప్రదీపిక, శాంతికమలాకరము ఇంకా ఇతరములు.

స్తోత్రములు:— కృష్ణలీలాతరంగణి, కృష్ణకర్ణామృతము, దేవీస్తోత్రకదంబము, తిరువాయిమొళి, ధ్యానామృతము, నీతి శాస్త్రము, ముముక్షుపడి, రామ కర్ణామృతము ఇంకా యితరములు.

సహస్ర నామములు:— అష్టోత్తర శతసహస్ర నామ కదంబము, అన్నపూర్ణ, ఆంజనేయ, రామ, లక్ష్మీ, లలితా వగైరా.

దండకములు:- దండకత్రయము, రామ, కృష్ణ, శివ వ॥

నక్షత్రమాలికలు:— నైషధ నక్షత్రమాలిక, జ్ఞాన ప్రసూనాంబ వగైరా.

చిరునామా:— ఉప్పల లక్ష్మీకాంతమ్మ. బుక్ సెల్లర్ అండు పబ్లిషర్.
జయశంకర్ అండు కంపెని; 13/79. బొడ్డురామయ్యగారి సందు;

మంత్ర తంత్రములు:— మంత్ర రత్నాకరములు, మళయాళ మంత్రములు, సమ్మోహన శాస్త్రము, సకలమంత్రోపాసనక్రమము వగైరా.

వేదాంతములు:— సీతారామాంజనేయ సంవాదము, శుష్కవేదాంత తమోభాస్కరము, బ్రహ్మవిద్య, కైవల్యనవనీతము, భగవద్గీత ముముక్షుజనకల్పము, భంహాలుసేన్ దాసు తత్వములు, వేమనపద్యములు, శివగీత, సుజ్ఞానరత్నావళి వగైరా.

ఉపనిషత్తులు:— కొలది రకములు.

సంస్కృతకావ్యములు, నాటకములు:— నీతిశాస్త్రములు, భర్తృహరి సుభాషితము, రఘువంశము ఇంకా ఇతరములు.

వ్యాకరణము, అలంకారము:— శబ్దమంజరి వగైరా.

నిఘంటువులు, అమరము:- ఆంధ్రనామ సంగ్రహము, ఆంధ్రపదపారిజాతము, గురుబాలప్రబోధిక వగైరా.

ఆంధ్రగ్రంథములు:— అపూర్వ సంఘసంస్కరణము, భారతము, భాగవతము, రామాయణము, గుప్తభావప్రదీపిక, చాటుపద్య మణిమంజరి, శృంగారకంఠాభరణము, శృంగార రసాలవాలము, శృంగార సావిత్రి వ॥

శతకములు:— కవిచౌడప్ప శతకము, కన్యకాంబతారావళి, కాళగుణాదర్శనము అను శ్రీ తిరుపతి వెంకటేశ్వర శతకము, పెద్దచ్చు శతకములు టీకా తాత్పర్య శతకములు వగైరా.

కథలు, వచనములు:— నిజమైన కాశీమజలీ కథలు, కాశీరామేశ్వర యాత్రాదర్పణము, తెనాలిరామలింగని వింత కథలు, నలుగురు పకీర్ల కథలు, మదనకామరాజు కథలు మొదలగు చాలారకములు గలవు.

నవలలు:— అనురాగవిపాకము, సుశీలా మైనావతి, రాజమండ్రి, బెజవాడ, చెన్నపట్నము వగైరాలు ఎన్నోవందల నవలలు గలవు.

జీవిత చరిత్రములు: — ఆసియాఖండ విజ్ఞాన రహస్యములు, దేశనాయకుల చరిత్రలు వగైరా.

ఆనందమయములు:— పడకటింటి రహస్యాలు, సతీపతి కుతూహల రహస్యములు వగైరా.

చిరునామా:— ఉప్పల లక్ష్మీకాంతమ్మ, బుక్ సెల్లర్ అండు పబ్లిషర్.
జయశంకర్ అండు కంపెని; 13/79, బొడ్డు రామయ్యగారి సందు;
బుర్జుపేట, విశాఖపట్నము.

డ్రామాలు:- బలిజేపల్లి, పానుగంటి, రామనారాయణ, చక్రవిధానులు, కోలాచల, చిలకమర్తి, ద్రోణంరాజు, చెన్నపట్నం, కాకినాడ, బెజవాడ, రాజమండ్రి వగైరా ప్రాంతముల ఎన్నోవందల డ్రామాలుకలవు.

కీర్తనలు:- అధ్యాత్మరామాయణము, కబీరుదాసు, భగవన్నామ, రామదాసు, హరిభజన, హరినామ వగైరా కీర్తనలు.

హరికథలు:- అనసూయ, చంద్రహాస, సావిత్రి, పెద్దదాసు, రుక్మాంగద వగైరాలు.

నాటకములు:- రుక్మాంగద, మైరావణ, సంతవేలూరు, ప్రహ్లాదలు, వీరభద్ర రామ నాటకములు వగైరాలు.

పదములు:- కుశలాయకం, గంగావివాహము, వైకుంఠమహత్మ్యం, శారదరామాయణము మొదలగునవి.

జంగంకథలు:- కాంభోజ, కామమ్మ, బొబ్బిలి, బాలనాగమ్మ, కుమ్మరి గుండయ్య వగైరా.

యక్షగానములు:- కపటవేశ్యా నాటకము, రుక్మాంగద, గరుడాచలము వగైరా.

పాటలు:- ఊర్మిళాదేవి. తులసిగోవిందము. పడవపాట, మేలుకొలుపులు. విచిత్ర విడికథ సవాలు. లడ్డూ, పకోడి సంవాదం చెన్నపట్నం. బెజవాడ, రాజమండ్రి. మొదలగునవి.

ద్విపదలు:- బాలభాగవతము. నలచరిత్ర. వగైరాలు.

సంగీతములు:- గాయనగాయనీయ పారిజాతము. సంగీతసర్వార్థసారసంగ్రహము. గానవిద్యావినోదిని. గట్టుపల్లివారివి మొదలగునవి.

వైద్య గ్రంథములు:- బాహటము. చింతామణి. ప్రసిద్ధఆంగ్లేయఔషధయోగములు. వైద్యనిఘంటువులు. శుశ్రుతశారీరస్థానం చెన్నపట్నం. రాజమండ్రి. బెజవాడ తదితర ప్రాంతముల వైద్య గ్రంథములు చాలకలవు.

జ్యోతిషగ్రంథములు:- కాలచక్రం, బృహజ్జాతకం, చెన్నపట్నం, బెజవాడ. రాజమండ్రి. కాకినాడ తదితర ప్రాంతముల వగైరా ఎన్నోకలవు.

అష్టలు, పాకశాస్త్రములు, ఫారుసులు. వర్తక మర్మములు మొదలగునవి.

చిరునామా:— ఉప్పల లక్ష్మీకాంతమ్మ, బుక్ సెల్లర్ అండు పబ్లిషర్.
జయశంకర్ అండు కంపెని; 13/79. బొడ్డురామయ్యగారి సందు;
బుర్జుపేట. విశాఖపట్నము.

బృహజ్జాతకము 2-0-0 గ్లేజు 3-0-0
కాలచక్రము 1-0-0 గ్లేజు 1-8-0
జ్ఞానప్రదీపిక అను మళయాళ ప్రశ్నలు
వెల 5-0-0
తిలకఫల విజ్ఞానమును పుట్టుమచ్చల
ఫలము 0-3-0
కేరళపంచపక్షిప్రశ్న శాస్త్రము 0-8-0
రసయోగ రత్నాకరము 2-0-0
సుశ్రుత శారీరస్థానము 2-8-0
సర్పశాస్త్రము 0-8-0
షర్బత్ పాక రత్నావళి 0-6-0
సహదేవ పశుచికిత్స 0-6-0
వైద్య శతశ్లోకి 0-4-0, 0-6-0
అనుపాన మంజరి 0-8-0
నాడీనిదానము తాత్పర్యం 0-4-0
నాడీజ్ఞానము 0-4-0
బ్రహ్మవిద్య 0-2-0
శుష్క వేదాంత తమోభాస్కరము 3-0-0
సీతారామాంజనేయ సంవాదము
సంగ శేషాచలశాస్త్రిగారి ఆంధ్రటీకా
తాత్పర్య విశేషార్థ సమన్వితము
వెల 3-8-0 గ్లేజు 6-0-0
కైవల్యనవనీతము 5-8-0
ధ్యానామృతం 0-6-0
సమ్మోహనశాస్త్రము అందు అదృష్ట
రాజము 1-8-0
అభ్యాసన చక్రము 0-4-0

వేదాంత భక్తికీర్తనలు 0-1-0
యాజుషప్రయోగ చింతామణి 2-0-0
ప్రతచూడామణి 2-0-0
సకల మంత్రోపాసనక్రమము 0-6-0
దేవీస్తోత్రకదంబము 0-8-0
శివస్తోత్రామృతం 0-4-0
కవిచౌడప్ప శతకం 0-2-0
కల్కిపురాణము 0-12-0, 1-4-0
తెనాలిరామలింగని కథలు 0-4-0
రంగదాసు భజన కీర్తనలు 0-4-0
సుశీల మైనావతి 0-8-0
మరకతవల్లి 0-10-0
శమంతసేన 0-4-0
దొరికితివిరా దొంగ 0-6-0
నేనే దొంగను 0-8-0
విషాద వాసంతిక 0-6-0
వలపుల మడుగు 0-4-0
శకుంతల జనన నాటకం 0-8-0
వైకుంఠ మహాత్మ్యం 0-8-0
ఉషాకళ్యాణం బాణాసురయుద్ధం 0-12-0
కపటవేశ్యా నాటకం 0-10-0
మైరావణ నాటకం 0-8-0
ధర్మాంగద నాటకం (పాలుట్ల) 0-6-0
ఉషా నాటకం (తిరునగరు) 0-4-0
వీరభద్ర నాటకం త్వరకవి 0-10-0
పడకటింటి రహస్యాలు 1-0-0
ఇంకా అనేక రకములు గలవు.

కాలమానపరిస్థితుల ననుసరించి ధరలు మారుచుండును.

చిరునామా:— ఉప్పల లక్ష్మీకాంతమ్మ, బుక్ సెల్లర్ అండు పబ్లిషర్.
జయశంకర్ అండు కంపెని; 13/79, బొడ్డు రామయ్యగారి సందు;
బుర్జుపేట, విశాఖపట్నము.